సూర్య
18 వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

సంపుటి 18 | సంచిక 284

సోమవారం | 4 ఆగస్టు 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ నవమి ఉ.7.52 వరకు, విశాఖ ఉ.6.00 వరకు వర్జ్యం ఉ.10.26 నుంచి 12.12 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.46 నుంచి 5.37 వరకు

## రష్యాలో మళ్లీ భూకంపం

● కమ్చట్కాలో కంపించిన భూమి ● బద్దలైన అగ్ని పర్వతం ● సునామీ వచ్చే అవకాశం ఉందని హెచ్చరిక



వివరాలు-6లో

## నీట్-యూజీ 2025 ప్రశ్న పత్రంలో తప్పిదాలు

● పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు!

దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్ యూజీ 2025 పరీక్ష ప్రశ్నాపత్రంలో తీవ్రమైన తప్పిదాలు దొర్లాయంటూ సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలైన సంగతి తెలిసిందే.



6 లో

## మాలేగావ్ పేలుళ్లు కాంగ్రెస్ కుట్ర



● మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ సంచలన ఆరోపణలు ● ఇటీవలే కేసులో నిర్దోషిగా విడుదలైన ప్రజ్ఞా

వివరాలు-6లో

## పంపు స్టోరేజియే మా లక్ష్యం



3 లో

● రాబోయే 20 ఏళ్లకు సరిపడా విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు ● ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైడల్ పవర్‌తోబాటు పంపడ్ స్టోరేజ్‌తో పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేసి వినియోగం లోకి తీసుకుని రావాలి.. అందుకోసం రాష్ట్రంలో ఇరవై మూడు పాయింట్స్ ను గుర్తించి వాటి మీద సమగ్రమైన రిపోర్ట్ ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విద్యుత్ అధికారులను ఆదేశించారు.

## 7న ఇండియా కూటమి కీలక భేటీ

● రాహుల్ నివాసంలో నేతలకు డిన్నర్ ఏర్పాట్లు
● సమావేశ అజెండాపై సర్వత్రా ఉత్కంఠ

గత ఎన్నికల్లో 70 నుంచి 80 లోక్సభ స్థానాల్లో రిగ్గింగ్ జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఆరోపణలు చేసిన మరుసటి రోజే (ఆదివారం) మరో విషయం వెలుగులోకి వచ్చింది. లోక్సభ విపక్ష నేత రాహుల్గాంధీ తన నివాసంలో ఆగస్టు 7న (గురువారం) రాత్రి విపక్ష ఇండియా కూటమి నేతలకు డిన్నర్ను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పలు ముఖ్య అంశాలపై విపక్ష నేతలు చర్చిస్తారని సమాచారం.బిహార్లో ప్రస్తుతం ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ, మహారాష్ట్ర ఓటరు జాబితాలపై ఆరోపణలు, ఆపరేషన్ సిందూర్, భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందం, భారత్పై ట్రంప్ విధించిన సుంకాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తాను తప్పకుండా ఆగస్టు 7న జరిగే ఇండియా కూటమి సమావేశానికి హాజరవుతానని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత ఫరూఖ్ అబ్దుల్లా శనివారం రోజే వెల్లడించారు.



6 లో

## పహల్గాం ఉగ్రవాదుల కుపికెలో అంత్యక్రియలు



6 లో

● "జనాజాఏ గైబ్" విధానంలో ఖననం ● పాక్ హస్తం మరోసారి బహిర్గతం!

హల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ హస్తం ఉందనే విషయం మరోసారి బహిర్గతమైంది. భారత్ చేపట్టిన ఆపరేషన్ మహాదేవ్లో హతమైన ముగ్గురు ఉగ్రవాదుల్లో ఒకడైన తాహిర్ హబీబ్ అలియాస్ అఫ్గానీకి పీవోకేలో "జనాజా ఏ గైబ్" విధానంలో అంత్యక్రియలు నిర్వహించడంతో ఇది తేటతెల్లం అయ్యింది.

## పహల్గామ్ దాడి తర్వాత 21 మంది ఉగ్రవాదులు హతం



6 లో

## నాగార్జునసాగర్ క్రెస్ట్ గేట్ల నీటి విడుదల నిలిపివేత



3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బనకచర్ల ప్రాజెక్టును అన్ని దశలలో అడ్డుకుంటాం

● రాష్ట్ర నీటి వాటా వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం ● తుమ్మిడి హెట్టి, ఇచ్చం పల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం ● 3 కోట్ల 17 లక్షల జనాభాకు నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ సరఫరా ● పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల మంజూరు ● రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



3 లో

గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటా సంపూర్ణంగా వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని రాష్ట నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

## వారికి రేషన్ కార్డులు రద్దు!



7 లో

● రేషన్ కార్డుల జాబితా నుంచి అనర్హుల ఏరివేతకు కేంద్రం ఆదేశాలు ● ఆదాయపు పన్ను చెల్లిస్తూ రేషన్ పొందుతున్న వారి రేషన్ కార్డు తొలగింపు

ంషన్ కార్డుల జాబితా నుంచి అనర్హుల ఏరివేతకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పాత, కొత్త రేషన్ కార్డులకు ఇది ఇబ్బందిగా మారింది. ఆదాయపు పన్ను చెల్లిస్తూ రేషన్ పొందుతుంటే రేషన్ కార్డు తొలగించడం ఖాయమని తెలుస్తుంది.

## ప్రజలను మభ్యపెట్టడం సరికాదు

● ముందు నికర, మిగులు, వరద జలాల గురించి తెలుసుకోండి ● తెలంగాణ హక్కులను కాపాడుకుంటాం : మంత్రి పొన్నం ప్రభాకర్

ఏపీ మంత్రి లోకేష్..ముందు నికర జలాలు, మిగులు జలాలు, వరద జలాల గురించి తెలుసుకోవాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ మేరకు ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ బనకచర్ల కోసం వరద నీరు తీసుకుపోతే ప్రాంతీయతత్వం రెచ్చగొడుతున్నారని అంటున్నారు. నికర జలాలు,మిగులు జలాలు ,వరద జలాలు గురించి ముందుతెలుసుకోండి.



2 లో

## అంతా ఇంతే!




మీరు బయటకు వస్తలేరని నీటిని నిలిపివేశారేమో సార్

## మునీర్ తప్పుదారి పట్టించాడు



చమురు నిల్వలు పాకిస్తాన్‌కు చెందినవి కావు

పాకిస్తాన్‌లోని సహజ వనరులపై జరుగుతున్న వాదనలను బలూచ్ నాయకుడు మీర్ యార్ బలూచ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ప్రాంతంలో ఉన్న విస్తారమైన చమురు, ఖనిజ నిల్వలు వాస్తవానికి పాకిస్తాన్కు కాదని, 'రిపబ్లిక్ ఆఫ్ బలూచిస్తాన్'కు చెందినవని ఆయన తెలిపారు.

వివరాలు-6లో

## ప్రభుత్వ భూములు అమ్మితే ఖబర్దార్

● ఆ స్థలంలో ప్రభుత్వ హాస్టళ్ళకు, గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలి ● కాంట్రాక్టర్ల బిల్లులు సరే..అద్దె బకాయిలు చెల్లించాలని బీసీ విద్యార్థుల డిమాండ్ ● 6 వేల మందితో ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా ● మద్దతు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం ప్రభుత్వంపై విమర్శలు జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



2 లో

విలువైన ప్రభుత్వ భూములను అమ్మడం సరియైన చర్య కాదని, ఆ స్థలంలో ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల పాఠశాలలు, కళాశాలలు నిర్మించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజలు బీజేపీ నిజస్వరూపాన్ని గమనించాలి

● ఓట్ల కోసమే ఆ పార్టీ మత రాజకీయాలు ● బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఆ పార్టీకి ఇష్టం లేదు ● బీసీ వ్యతిరేక పార్టీలను ప్రజలు గమనిస్తున్నారు : మంత్రి సీతక్క



2 లో

## భారత్-అమెరికా మధ్య పెరిగిన క్రూడ్ ఆయిల్




6 లో

● యూఎస్ నుంచి చమురు దిగుమతులు 51 శాతం పెరిగినట్లు సమాచారం ● భవిష్యత్తులో అమెరికా నుంచి ముడి చమురు దిగుమతి మరింత పెరిగే ఛాన్స్

2025లో భారత్-అమెరికా ముడి చమురు వాణిజ్యం భారీగా పెరిగింది. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత, యూఎస్ తో భారత్ ముడి చమురు ఒప్పందాలు పెరిగినట్లు సర్కార్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

సూర్య
హైదరాబాద్
సోమవారం
4 ఆగస్టు 2025




# నేడు తెలంగాణ కాంగ్రెస్ నేతల ఛలో ఢిల్లీ

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఉద్యమం

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః నేడు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లనున్నారు. ఉదయం 9 గంటలకు చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఢిల్లీ కి ప్రత్యేక రైల్ లో బయలుదేరనున్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో కాంగ్రెస్ ఉద్యమం చేయపట్టనున్నది. ప్రతి జిల్లా డీసీసీ ల నుంచి 25 మంది వెళ్లనున్నారు. ఆగస్టు 5 న పార్లమెంట్ లో తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్ల అంశాలపై చర్చించేలా పార్లమెంటు లో వాయిదా తీర్మానం కోసం పోరాటం చేయనున్నది. ఆగస్టు 6న ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద బిసి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ధర్నా నిర్వహించనున్నది. ఆగస్టు 7న బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలని రాష్ట్రపతికి వినతపత్రాలు అందజేయనున్నారు. ధర్నా లో సీఎం రేవంత్.. పిసిసి చీఫ్ మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి..మంత్రులు పాల్గొననున్నారు. ఎల్లుండి ఉదయం ఢిల్లీకి సీఎం రేవంత్.. పిసిసి చీఫ్ మహేష్ గౌడ్.. మంత్రులు.. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వెళ్లనున్నారు.

# ప్రజలను మభ్యపెట్టడం సరికాదు

● ముందు నికర, మిగులు, వరద జలాల గురించి తెలుసుకోండి
● తెలంగాణ హక్కులను కాపాడుకుంటాం : మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఏపీ మంత్రి లోకేష్..ముందు నికర జలాలు, మిగులు జలాలు, వరద జలాల గురించి తెలుసుకోవాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ మేరకు ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ బనకచర్ల కోసం వరద నీరు తీసుకుపోతే ప్రాంతీయతత్వం రెచ్చగొడుతున్నారని అంటున్నారు. నికర జలాలు,మిగులు జలాలు ,వరద జలాలు గురించి ముందుతెలుసుకోండి. తెలంగాణకు ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నీటి లభ్యత దృశ్య 968 టిఎంసి లు తెలంగాణ కు ,531 టీఎంసీ లు ఆంధ్రప్రదేశ్ కి ఇచ్చిన తరువాత ఆ నికర జలాల మీద మిగులు జలాలు తీసుకున్న తర్వాత వరద జలాల గురించి ఆలోచించాలి. వరద జలాల లభ్యత పైన ప్రాజెక్టులు నీటి వినియోగం పూర్తి అయిన తరువాత వరద జలాలు లెక్కలోకి వస్తాయి. ఆది తెలవకుండా ప్రజలను మభ్యపెట్టి ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేసే విధంగా ప్రయత్నం జరుగుతున్న పరిస్థితి. తెలంగాణ ప్రజలకు సంబంధించిన హక్కులు ఆనాడు ట్రిబ్యునల్ లు కేంద్ర ప్రభుత్వాలు నిర్ణయించిన విధంగా మా నీటిని ఒక చుక్క కూడా వదులుకోము. నీటికి సంబంధించిన అంశాల పై ఇరు రాష్ట్రాలు గడిచిన వాతావరణం తెచ్చుకునే పరిస్థితి మంచిది కాదు. మా కోటా మా వాట మా నీటి వినియోగం పూర్తికాకముందే మీరు



వరద జలాల పేరు మీద ప్రాంతీయ అసమానతలు రెచ్చగొడుతున్నారని మాట తేవడానికి మా రాష్ట్ర ప్రయోజనాలు మా రైతుల హక్కుల కోసం బాజప్త మాట్లాడతాం. మా రాష్ట్ర హక్కులు మేము కాపాడుకుంటాం.. మీ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోండి కానీ ప్రజలను మోసం చేసే విధంగా తప్పుడు సమాచారం ఇవ్వద్దు అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ చురకలు అంటించారు.

## ప్రజలు బీజేపీ నిజస్వరూపాన్ని గమనించాలి

● ఓట్ల కోసమే ఆ పార్టీ మత రాజకీయాలు ● బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఆ పార్టీకి ఇష్టం లేదు ● బీసీ వ్యతిరేక పార్టీలను ప్రజలు గమనిస్తున్నారు : మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీసీ రిజర్వేషన్ల వ్యవహారం రాజకీయ పార్టీల మధ్య హీట్ పెంచుతోంది. అధికార ప్రతిపక్ష లీడర్లు విమర్శలు, ప్రతి విమర్శలతో విరుచుకుపడుతున్నారు. మీడియాతో రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడారు. ఓట్ల కోసం బీజేపీ మత రాజకీయాలు చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఆ పార్టీకి ఇష్టం లేక, కాంగ్రెస్ పై విమర్శలు చేస్తుంది. బీజేపీ నిజ స్వరూపాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. అధికారం కోసమే కవిత దీక్ష డ్రామా మొదలుపెట్టిందని విమర్శించారు. బీఆర్ఎస్ 10 ఏళ్లు అధికారంలో ఉండగా.. బీసీ రిజర్వేషన్లు ఎందుకు తగ్గించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు కులగణన లో పాల్గొనలేదు. వాళ్లకు బీసీ రిజర్వేషన్ల పై మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. గత ప్రభుత్వం 33శాతం బీసీ రిజర్వేషన్లు 23 శాతానికి తగ్గించిందన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్తే తప్పేముంది? బీఆర్ఎస్ అధికారంలో ఉండగా జార?ండ్, ఢిల్లీ, మహారాష్ట్ర కు ఏ సంబంధం ఉందని వెళ్లారు..? అని ప్రశ్నించారు. సీఎం ఢిల్లీ వెళ్లి ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నారు. కేసీఆర్ లా ఫాం హౌస్ లో పడుకోలేదని ఎద్దేవ చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీలో ఆందోళనలు చేస్తామన్నారు. ఢిల్లీలో ఆందోళన అనంతరం కేంద్రం స్పందన ను బట్టి స్థానిక సంస్థల ఎన్నికల పై నిర్ణయం ఉంటుందని రాష్ట్ర మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# ప్రభుత్వ భూములు అమ్మితే ఖబర్దార్

● ఆ స్థలంలో ప్రభుత్వ హాస్టళ్ళకు, గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలి ● కాంట్రాక్టర్ల బిల్లులు సరే..అద్దె బకాయిలు చెల్లించాలని బీసీ విద్యార్థుల డిమాండ్ ● 6వేల మందితో ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా ● మద్దతు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం ప్రభుత్వంపై విమర్శలు జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః విలువైన ప్రభుత్వ భూములను అమ్మడం సరియైన చర్య కాదని, ఆ స్థలంలో ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల పాఠశాలలు, కళాశాలలు నిర్మించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు వేలం వేసి అమ్మాలని చూస్తుంది. దీనిని గట్టిగా వ్యతిరేకిస్తున్నాం. ఇట్టి స్థలాలు – హాస్టళ్ళు గురుకులాలు స్వంత భవనాలు కట్టడానికి వినియోగించాలని, హాస్టళ్ళ అద్దె బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆదివారం జాతీయ బి.సి యువజన సంఘం అధ్యక్షులు జి. అంజి, బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, శివ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద వేలామందితో భారీ ధర్నా జరిపారు. ఈ భారీ ధర్నాలో బీసీ నాయకులు అనంతయ్య, రాజేందర్, జి. మల్లేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ హాస్టళ్ళ నిర్వహణలో ప్రభుత్వం నిర్లక్ష్యం మార్చుకోవాలని హెచ్చరించాడు. ప్రభుత్వ స్థలాలు – ప్రజల ఆస్తులు వీటిని ప్రజా అవసరాలకు, పేదల ఇండ్లు కట్టడానికి ప్రభుత్వ ఆఫీసులకు హాస్టళ్ళకు, స్కూల్ కు నిర్మాణానికి ఉపయోగించాలి. అంతే గాని అమ్మడానికి కాదు.. ఇప్పుడు అమ్మితే భావితరాలకు ఏమి ఉంటుందని ప్రశించారు. గతంలో కూడా ప్రభుత్వాలు అమ్మడానికి ప్రయత్నం చేశారు. అప్పుడు మేము గట్టిగా వ్యతిరేకించడంతో అమ్మడాన్ని ఆపేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వ భూమి అమ్మడం ఆపివేయాలి. ప్రభుత్వ స్థలాలను వేలం వేయరాదు. ఇది బీసీ కాలేజీ హాస్టళ్ళు, బీసీ గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాలు – ప్రజల ఆస్తులు వీటిని ప్రజా అవసరాలకు, పేదల ఇండ్లు కట్టడానికి ప్రభుత్వ ఆఫీసులకు హాస్టళ్ళకు, స్కూల్ కు నిర్మాణానికి ఉపయోగించాలి. అంతే గాని అమ్మడానికి కాదు. ఇప్పుడు అమ్మితే భావితరాలకు ఏమి ఉంటుందని ప్రశించారు. గతంలో కూడా ప్రభుత్వాలు అమ్మడానికి ప్రయత్నం చేశారు. అప్పుడు మేము గట్టిగా వ్యతిరేకించడంతో అమ్మడాని ఆపేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వ భూమి అమ్మడం ఆపేయాలి. ప్రభుత్వ స్థలాలను వేలం వేయరాదు. ఇది బీసీ/ఎస్సీ/ఎస్టి కాలేజీ హాస్టళ్ళు, బీసీ గురుకుల పాఠశాలకు సొంత భవనాలు, పేదలకు ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. పేదలకు పంచాలని కోరారు. ముఖ్యమంత్రి ఇప్పుడు గచ్చిబౌలి స్థలాలు అమ్ముతారు. విద్యార్థులు ఇలాగే నిశ్శబ్దం ఉంటే భవిష్యత్తులో ఉస్మానియా యూనివర్సిటీలో 800 ఎకరాలు ఇతర భూములు అమ్ముతారు. అందుకే విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ప్రధానమంత్రి నరేంద్ర మోడికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అలాగే పార్లమెంటులో చర్చ లేపుతామని హెచ్చరించారు.మన రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 295 స్టోళ్ళు నిర్వహిస్తున్నారు. కానీ ఒక హాస్టల్ కి కూడా స్వంత భవనం లేదు. హాస్టళ్ళు ప్రారంభించి 27 సంవత్సరాలు అవుతున్న ఒక దానికి కూడా స్వంత భవనాలు లేకపోవడం అన్యాయం. అలాగే 320 బి.సి గురుకులాలకు స్వంత భవనాలు లేవు. అన్నీ ప్రభుత్వ ఆఫీసులకు స్వంత భవనాలు యున్నవి. అన్నీ పాఠశాలలకు స్వంత భవనాలు యున్నవి. కానీ కేవలం బి.సి హాస్టళ్ళకు, గురుకులాలకు ఒక్క స్వంచి భవనాలు నిర్మించకపోవడంతో న్యాయం ఏమైనయుందా! చివరకు వందల కోట్ల రూ. పెట్టి ఫ్లై ఓవర్స్, సైడ్ ఓవర్స్ అండర్ వేవర్స్ నిర్మిస్తున్నాడు. ఉన్నత చదువులు చదువుకొన, డిసి విద్యార్థులకు స్వంత భవనాలు నిర్మించాలనే ఆలోచన ఎందుకు రావడం లేదు. దీని మూలంగా మానవ వనరులను తీర్చిదిద్దవలసిన హాస్టళ్ళు, గురుకురాలు – సౌకర్యాలు లేక జ్ఞాన వికాసం పొందలేక పోతున్నారు.

ఇది ఎదుగుతున్న సమాజనికి నష్టం. ఇది బిసి విద్యార్థులకు నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. అంటే కాదు మానవ వనరులను తీర్చి దిద్దా లేకపోతున్నాం. ఇది దేశానికి తీరని నష్టం. స్వంత భవనాలు లేకపోవడం వలన అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాలలో చాలీచాలని వసతులతో విద్యార్థులు కిక్కిరిసి యున్నారు. దీని వలన విద్యార్థులు ఆరోగ్యం దెబ్బతింటుంది. చదువు దిబ్బతింటుంది.



పైగా ఏటా అద్దె కింద కోట్ల రూపాయలు ఖర్చువుతుంది. కావున అన్ని వసతులతో స్వంత భవనాలు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాలు బకాయిలు కూడా మూడు సంవత్సరాలను చెల్లించడం లేదు. ఖాళీ చేయమని యాజమాన్యాలు వత్తిడి తెస్తున్నారు. వెంటనే బకాయిలు చెల్లించాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు నెలకు 1000 పాకెట్ మని ఇవ్వాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

**డిమాండ్లు:**

కాలేజీ హాస్టల్ విద్యార్థులకు బస్ పాసి, ఇతర చిల్లర ఖర్చులకు ప్రతి ఒక్కరికి నెలకు బాలికలకు 1000 బాలురకు రూ. 800 పాకెట్ మని మంజును చేయాలి.హాస్టల్ కు ముగ్గురు వర్కర్లు సరిపోవడంలేదు. కావున ప్రతి హాస్టలు అదనంగా ఇద్దరు వర్కర్లను మంజూరు చేయాలి. వంద కంటే ఎక్కువ యుంటే ప్రతి 25 మంది విద్యార్థులకు ఒక వర్కర్ చొప్పున పెంచాలి..హాస్టళ్ళకు స్వంత భవనాలు అన్ని సౌకర్యాలతో నిర్మించాలి. ప్రధానంగా పెద్దరూములు కట్టి, ప్రతి రూములో నలుగురికి నాలుగు మంచాలు యుండాలి. అలాగే హాస్టల్ కు డైనింగ్ హాల్, లైబ్రరిహాల్, టీ.వి. హాస్టళ్ళు, నిర్మించాలి.ఇంజనీరింగ్/యంబి.ఎ./ఎం.సి.ఎ. / ఫార్మసీ/ సి.జి/డిగ్రీ/ ఇంటర్ కోర్సులు చదివే బి.సి. విద్యార్థుల మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలి. ఈ కోర్సుల ఫీజుల గరిష్ఠ పరిమితి ఎత్తివేసి, గతంలో మాదిరిగా పూర్తి ఫీజులు ఇవ్వాలి.అదనంగా ఇంకా 150 బి.సి కాలేజి హాస్టళ్ళు మంజూరు చేయాలి.బి.సి.లకు 240 రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయాలి.ప్రతి హాస్టల్లో ఇంజనీరింగ్/యం.బి.ఏ. / యం.సి.ఎ. విద్యార్థులు యున్నచోట సంఖ్యను బట్టి 4 నుంచి 10 కంప్యూటర్లు మంజూరు చేయాలి.

## కాంట్రాక్టర్ల కోసమే కాళేశ్వరం నిర్మించారు..

కేసీఆర్‌పై మంత్రి వివేక్ వెంకటస్వామి ధ్వజం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:కేవలం కాంట్రాక్టర్లను ధనికులను చేయడానికి మాత్రమే కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నిర్మించిందని మంత్రి వివేక్ వెంకట స్వామి ఆరోపించారు. మల్లన్నసాగర్కు ఎల్లంపల్లి నుంచి నీరు వస్తున్నాయని వివరించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ హయాంలో నిర్మించామని మంత్రి వివేక్ వెంకట స్వామి గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్ వచ్చిన తర్వాత అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి హెచ్చరించారు. జస్టిస్ పీసీ గోష్ కాళేశ్వరం ప్రాజెక్టుపై రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో తెలంగాణలో సాగునీటి కోసమని రూ.36 వేల కోట్లతో ప్రాణహిత చేవెళ్ల నిర్మించామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కమీషన్ల కోసమే ఈ ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారని ఆరోపించారు మంత్రి వివేక్ వెంకట స్వామి. లక్ష కోట్లు ఖర్చు చేశారు కానీ ఇప్పటివరకు కాళేశ్వరం నుంచి 70 టీఎంసీల నీళ్లు పంపు చేసిన నీళ్లు కూడా వృథా అయ్యాయని విమర్శించారు. ఇవాళ (ఆదివారం) గజ్వేల్లో రేషన్ కార్డుల పంపిణీ అనంతరం మీడియాతో మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడారు. కేవలం కాంట్రాక్టర్లను ధనికులు చేయడానికి మాత్రమే బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం నిర్మించిందని మంత్రి వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు. మల్లన్నసాగర్కు ఎల్లంపల్లి నుంచి నీరు వస్తున్నాయని వివరించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ హయాంలో నిర్మించామని గుర్తుచేశారు. తెలంగాణలో 15 లక్షల ఎకరాలకు ఎల్లంపల్లి నుంచి సాగు నీరు వచ్చేదని.. అలాంటి ఎల్లంపల్లి ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పంపింగ్ ఫెయిల్ అయిందని మండిపడ్డారు.వంద మీటర్లు పంపింగ్ చేయాలంటే రూ.4 వేల కోట్లు అవసరని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకట స్వామి. ఒక్క రేషన్ కార్డు ద్వారా ఎంతమంది ఏ ఏ స్కీములు తీసుకున్నారో తెలుస్తుంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించాం. కాంగ్రెస్ను ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. 10 వేల ఇళ్లు సిద్దిపేట జిల్లాకు అమలు అయ్యాయి. గజ్వేల్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. సిద్దిపేట జిల్లాలో 2 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీగా ఇస్తున్నాం, రూ. 12 వేల కోట్లతో సన్న బియ్యం ఇస్తున్నాం. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద 10 లక్షల వరకు పెంచాం. సుమారు రూ.9 వేల కోట్లతో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తాం.సిద్దిపేట జిల్లాలో రూ.36 కోట్లతో స్కూళ్ల మరమ్మతు చేశాం. సిద్దిపేట జిల్లాలో 3967నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నాం. 88 వేల మంది రైతులకు సుమారు రూ.100 కోట్లు రైతు భరోసా, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. సుమారు 41 వేల మందికి గ్యాస్ స్కీమ్ అమలు చేశాం' అని మంత్రి వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు.

# బిఆర్ఎస్‌లో కారు మబ్బులు

## నాపై అనుచిత వ్యాఖ్యలు

● వీటి వెనుక బీఆర్ఎస్ నల్గొండ లిల్లీ పుట్ ● నా వద్ద ఆధారాలున్నాయి ● బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ● శత్రువు మాట కవిత నోట ● నల్గొండ లిల్లీ పుట్ అంటూ విమర్శ



బీఆర్ఎస్ లో ఎవరికి విలువ లేదు. ప్రజలకు మనల్ని పరిచయం చేసిన నేత కేసీఆర్. అసలు మీకు తెలంగాణ ఉద్యమంతో ఏం సంబంధం ఉంది. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మా పార్టీ కండువా కప్పుకుని పదవులు అనుభవించారు. – ఎమ్మెల్సీ కవిత

లిల్లీపుట్ నాయకుడు మాటలు మాట్లాడగానే నిన్నగాక మొన్న మా పార్టీలో చేరిన చిన్న పిల్లగాడు నా మీద వ్యాఖ్యలు చేస్తున్నాడు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పార్టీలో చేరి పదవులు పొంది ఉల్టా నా మీదనే మాట్లాడతావా నువ్వు. చిన్న పిల్లగాడివి చిన్నవాడిలాగే ఉండు. పెద్దవాళ్ల విషయంలో తలదూర్చకు. తెలిస్తే మాట్లాడు.

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తన మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఒక ఇంటి ఆడబిడ్డగా భావించి రాష్ట్రవ్యాప్తంగా వాటి మీద రియాక్ట్ అయ్యారు. కానీ బీఆర్ఎస్ అన్నదమ్ముళ్లు మాత్రం ఆ వ్యాఖ్యల మీద ఎందుకు రియాక్ట్ కాలేదో ప్రజలు ఆలోచించాలని' తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. పక్కా సమాచారం ఉంటేనే తాను మాట్లాడతానని, తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై స్పందించకపోవడం, ఆ వ్యాఖ్యల వెనుక పెద్ద బీఆర్ఎస్ నేత ఉన్నారని కవిత ఆరోపించారు. అందుకే బీఆర్ఎస్ నేతలు స్పందించలేదని తాను నమ్ముతానన్నారు.

**ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా..**

తన వద్ద కొందర్ని పెట్టి ఇక్కడి సమాచారం లాగుతున్నాం అని చావు తెలివితేటలు చూపిస్తున్నారు. అక్కడ ఏం జరుగుతుందన్న సమాచారం తనకు కూడా వస్తుందని ఆ నేత తెలుసుకోవాలని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ బీఆర్ఎస్ నేత ఎవర్ని వెళ్లి కలుస్తున్నారు, ఏం ప్లాన్ చేస్తున్నారు, ఎంత దిగజారుడుగా వ్యవహరిస్తున్నారో తనకు మొత్తం విషయాలు తెలుసునన్నారు. ఆ నేతను ప్రోత్సహిస్తున్నది ఎవరో ప్రజలు ఆలోచించాలని కవిత అన్నారు. బీజేపీ ఎంపీ సీఎం రమేష్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రశ్నించగా.. అందుకు ఇది సరైన సమయం కాదని బీసీల కోసం పోరాడే టైమ్ అన్నారు.

కర్మ సిద్ధాంతాన్ని బలంగా నమ్ముతాను. నన్ను ఒంటరిని చేసి అనుచిత వ్యాఖ్యలు చేసి ఇబ్బంది పెట్టి శునకానందం పొందవచ్చు. కానీ దేవుడున్నాడు. నా మీద చేసిన దానికి తిరిగి కొట్టే సమయం వస్తుందని నమ్ముతాను. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నల్గొండకు చెందిన ఒక లిల్లీపుట్ నాయకుడు నా మీద మాట్లాడుతున్నాడు. ఆయన వల్ల జిల్లాలో బీఆర్ఎస్ కు ఒక్క సీటు కూడా రాలేదు. ఆయన సీటు చావు తప్పి కన్నులొట్టపోయిన పరిస్థితి నెలకొంది.

ఏ రోజు ప్రజా ఉద్యమాలు కూడా చేసిన రికార్డు ఆయనకు లేదు. కేసీఆర్ లేకపోతే నువ్వు ఎవరు. కేసీఆర్ లేకపోతే లేకపోతే సైలెంట్ గా కూర్చో. నీ వెనుక చాలా మంది ఉన్నారనుకుంటున్నావు. వాళ్ల సంగతి కూడా త్వరలోనే తేల్చుతాం. అన్ని బయటపడతాయి. రాజకీయం చేయవచ్చు. కానీ ఇంత దిగజారుడు పాలిటిక్స్ అవసరమా. ఆ లిల్లిపుట్ నాయకుడి ఇంతసేపు మాట్లాడటమే ఎక్కువ.

కానీ ప్రజలకు నిజాలు తెలియాలని ప్రయత్నించాం. ఇంటి ఆడబిడ్డ మీద అనుచిత వ్యాఖ్యలు చేపించారు. తరువాత బీఆర్ఎస్ నేతలు కనీసం ఆ వ్యాఖ్యలను కూడా ఖండించలేదు. ఎమ్మెల్సీ కవిత పార్టీ విషయాలు బయటపెట్టింది ఎవరు కేసీఆర్ నాకు తండ్రి, రాజకీయ గురువు. మా పార్టీ అధినేత. అలాంటి ఆయనకు నా సమస్యలు, పార్టీలో ప్రస్తుత పరిస్థితిపై అంతర్గతంగా లేఖ రాశాను. ఆ లేఖను బహిర్గతం చేసి, ఎన్నో విషయాలు నేను మాట్లాడే పరిస్థితి తీసుకొచ్చింది ఎవరు. పార్టీ విషయాలు బహిర్గతం చేసింది ఎవరు. నా చుట్టూ డ్రామాలు ఆడుతున్నది ఎవరో ప్రజలకు త్వరలోనే తెలుస్తుంది. బీఆర్ఎస్ పార్టీ నేతలు ఊతమిచ్చి వేరే పార్టీ నేతలతో నా మీద అనుచిత వ్యాఖ్యలు చేయించారనడానికి నా వద్ద వందలకొద్ది ఆధారాలున్నాయి.

**బీసీ రిజర్వేషన్ల కోసం కవిత 72 గంటలు దీక్ష**

బీసీ రిజర్వేషన్ల ఉద్యమం కోసం 72 గంటలపాటు ఉద్యమం చేస్తామనని కవిత స్పష్టం చేశారు. మా బాధ చెప్పుకునే అవకాశం తెలంగాణ ప్రభుత్వం ఇవ్వాలి. అంతేకానీ బీఆర్ఎస్ అంటే బీజేపీ అని మాటలు మాట్లాడుతూ కాలయాపన చేస్తే బీసీల భవిష్యత్ తరాలకు అన్యాయం జరుగుతుందన్నారు. 72 గంటలపాటు మాట్లాడే అవకాశం ఇస్తే ఒకచోట కూర్చుని సత్యాగ్రహం చేసి మా బాధలు చెప్పుకుంటామన్నారు.

దాని వల్ల కేంద్ర ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కదలిక వస్తే శాశ్వతంగా బీసీలకు ప్రయోజనం ఉంటుందన్నారు. నాయీ బ్రాహ్మణులు సైతం పెద్ద ఎత్తున దీక్షలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. శాంతియుతంగా తాను చేపట్టే దీక్షకు అనుమతి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని, రాష్ట్ర డీజీపీని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మరోసారి కోరారు.

## కెసిఆర్‌కు శత్రువులాగా మాట్లాడుతుంది

● కవిత గురించి మాట్లాడటం వృథా.. జగదీశ్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ ● 25 ఏళ్లుగా నల్గొండలో గెలుపు నా బాధ్యతే ● మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిది: బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు సోషల్ మీడియా వేదికగా కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా హీట్ ఎక్కాయి. తెలంగాణ ఉద్యమ ప్రస్థానానికి కవితమ్మకు ఉన్న అవగాహనకు తన జోహార్లంటూ జగదీశ్వర్ రెడ్డి సెటైర్ లు వేశారు. నీకున్న ఉద్యమ జ్ఞానానికి నా జోహార్లు... కవితకు ఖతర్నాక్ పంచ్ లు వేసిన జగదీశ్వర్ రెడ్డి.. హీటెక్కిన రాజకీయాలు. ప్రస్తుతం బీఆర్ఎస్ లో ఇంటిపోరు రాజకీయాలు ముదిరి పాకాన పడిందని తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ పార్టీపై అనేక వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. కేసీఆర్ కు రాసిన లేఖబైటకు వచ్చినప్పటి నుంచి తెలంగాణలో తరచుగా కవిత బీఆర్ఎస్ పై హాట్ కామెంట్లు చేస్తు అగ్గి రాజేస్తున్నారు. కేసీఆర్ చుట్టు దెయ్యాలున్నాయన్నారు. ఆ తర్వాత కూడా పలు మార్లు పబ్లిక్ గానే బీఆర్ఎస్ విధానాల్ని ఎండగట్టారు.ఈ క్రమంలో తాజాగా.. ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని లిల్లిపుట్ అన్నారు. అంతే కాకుండా.. కేసీఆర్ ఆయన్ను ఉద్యమంలోకి తీసుకొచ్చారన్నారు. అలాంటి వ్యక్తి ఒక ఇంటి ఆడబిడ్డను ఇష్టమున్నట్లు మాట్లాడితే.. బీఆర్ఎస్ సోదరులు స్పందించక పోవడం బాధకరమన్నారు.

నల్గొండలో పార్టీ ఓటమికి కారణమైన వ్యక్తి, చావు తప్పి ఏదో లక్ లో గెల్చిన వ్యక్తి తనపై మాట్లాడటంపై కవిత సీరియస్ గా మాట్లాడారు. బీఆర్ఎస్ లోని ఒక బడా నేత ఇదంతా వెనుకుండీ నడ్పిస్తున్నాడని అన్నారు. ఈ క్రమంలో కవిత మాటలకు సోషల్ మీడియాలో వేదికగా ఎమ్మెల్యే జగదీశ్వర్ గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. తన ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితమ్మకు ఉన్న జ్ఞానానికి నా జోహార్లంటూ సెటైర్ లు వేశారు. అంతే కాకుండా.. కేసీఆర్ బద్ధ శత్రువులైన రేవంత్, రాధాకృష్ణ లు నా గురించి మాట్లాడిన మాటల్ని.. మరొక్కసారి కవిత వల్లే వేసేందుకు చేసిన ప్రయత్నానికి నా సానుభూతిని తెలియజేస్తున్నానంటూ ఎక్స్ వేదికగా పంచ్ లు వేశారు. దీంతో తెలంగాణ రాజకీయాల్లో ఈ ట్విట్ వార్ ప్రస్తుతం వార్తలలో నిలిచింది.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తన ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితకు ఉన్న జ్ఞానానికి జోహార్లు అని ఎద్దేవా చేశారు. కేసీఆర్కు బద్ధ శత్రువులుగా ఉన్న వాళ్లు, బీఆర్ఎస్ను ఖతం చేయాలని చూస్తున్న వారు ఏం మాట్లాడుతున్నారో కవిత అదే మాట్లాడుతున్నారని జగదీశ్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ శత్రువులు ఉపయోగించిన పదాలను కవిత వల్లె వేస్తున్నారని ఆక్షేపించారు. ఆదివారం సూర్యాపేటలోని తన కార్యాలయంలో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. నల్గొండ జిల్లాలో జరిగిన 25 ఏళ్లల్లో జరిగిన ఉద్యమాలకు, గెలుపునకు తాను బాధ్యత అయితే ఓటమికి తాను బాధ్యుడనని పార్టీ అంతిమంగా ఫైనల్ అని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. వ్యక్తులుగా ఏదో చేస్తామని అంటే వారి భ్రమ అని ఎద్దేవా చేశారు. కొంతమంది ఏదో చేస్తామని ఊహించుకుంటున్నారని విమర్శించారు. తాను పార్టీకి సైనికుడునని ఉద్ఘాటించారు. తాను కేసీఆర్ను ఈ మధ్య కాలంలో 50సార్లు కలిశానని గుర్తుచేశారు. కవిత గురించి మాట్లాడటం వృథా అని విమర్శించారు. కేసీఆర్తో బనకచర్ల, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపైనే చర్చించామని క్లారిటీ ఇచ్చారు. కేసీఆర్ లేకపోతే ఎవరూ లేమని, అందులో ఎలాంటి సందేహం లేదని తేల్చిచెప్పారు. తాను చావు తప్పి కన్నులొట్ట బోయినట్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. కానీ కొంతమంది గెలవలేదు కదా అని ప్రశ్నించారు. కవితపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి రాలేదని చెప్పుకొచ్చారు. తాను చూడలేదని, తాను చూసి ఉంటే స్పందించేవాడనని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి వారికి ఉన్న జ్ఞానానికి నా జోహార్లు అని సంబోధించారు. ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు బద్ధ శత్రువులుగా ఉన్న వాళ్ళు,బిఆర్ఎస్ ను ఖతం చేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి,రాధాకృష్ణ ఏం మాట్లాడుతున్నారో వారు అదే మాట్లాడుతున్నారన్నారు.కవిత ఉపయోగించిన పదాలను రేవంత్ రెడ్డి,రాధాకృష్ణ ఉపయోగించారు.వాళ్ళు ఉపయోగించిన పదాలను కవిత వల్లెవేస్తున్నారు. పార్టీ అంతిమంగా ఫైనల్ వ్యక్తులుగా ఏదో చేస్తామని అంటే వారి భ్రమ అని అన్నారు. కొంతమంది ఏదో చేస్తామని ఊహించుకుంటున్నారు.నేను పార్టీకి సైనికుడిని, కేసీఆర్ ను ఈ మధ్య కాలంలో 50సార్లు కలిశాను వారి గురించి చర్చ రాలేదని నేను చెప్పాను.వారి గురించి మాట్లాడటం వృథా అని చెప్పాను అంతే అన్నారు.కేసీఆర్ తో బనకచర్ల,వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశంపైనే చర్చించాము, కేసీఆర్ లేకపోతే ఎవరూ లేము అందులో ఎలాంటి సందేహం లేదన్నారు చావుతప్పి కన్నులొట్టబోయినట్లు గెలిచిన...కానీ కొంతమంది గెలవలేదు కదా కవితపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు నా దృష్టికి రాలేదు నేను చూడలేదు నేను చూసిఉంటే స్పందించేవాడిని.

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై కీలక భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అధ్యక్షతన ముగ్గురు ఉన్నతాధికారుల కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్ట్పై జస్టిస్ పీసీ ఘోష్ అందించిన నివేదికపై చర్చ జరిగింది.కాళేశ్వరం ప్రాజెక్టో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ అందించిన నివేదికపై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన ఆదివారం నాడు సచివాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముగ్గురు ఉన్నతాధికారుల కమిటీ హాజరైంది. తెలంగాణ కేబినెట్కు అందించాల్సిన కాళేశ్వరం నివేదికపై ఈ కమిటీ చర్చించారు. ఈ సమావేశంలో కాళేశ్వరంపై కమిటీ అందించే నివేదికపై చర్చించనున్నారు. దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. అందులో భాగంగా ఈ కమిటీ ఈరోజు సమావేశమైంది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా సోమవారం కేబినెట్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తోంది.



# నిజామాబాదులో కొనసాగుతున్న జనహిత యాత్ర

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతిష్టాత్మక జనహిత పాదయాత్ర నిజామాబాద్ జిల్లాలో కొనసాగుతోంది.

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ల నేతృత్వంలో కొనసాగుతున్న జనహిత పాదయాత్రలో భాగంగా ఆర్మూర్ మండలం ఆలూరు గ్రామంలో ఉదయం 6 గంటలకు నిర్వహించిన ప్రభాత్ ఫేరీ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. అనంతరం ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రం చేసి,మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించారు.అనంతరం నిజామాబాదు జిల్లా ఆర్గుల్ లోని పీవీఆర్ నరసింహారావు ఫంక్షన్ హాలులో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కార్యకర్తల సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క,, ఎమ్మెల్యే లు సుదర్శన్ రెడ్డి, భూపాతి రెడ్డి, తోట లక్ష్మీకాంత్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఈ ఎమ్మెల్సీ వెంకట్, కార్పొరేషన్ ఛైర్మన్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పంపు స్టోరేజ్‌యే లక్ష్యం

- రాబోయే 20 ఏళ్లకు సరిపడా విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు
- పెద్ద ఎత్తున నీటిని వినియోగంలోకి తీసుకురావాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:హైడల్ పవర్ తోబాటు పంపడ్ స్టోరేజ్ తో పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేసి వినియోగం లోకి తీసుకుని రావాలి.. అందుకోసం రాష్ట్రంలో ఇరవై మూడు పాయింట్స్ ను గుర్తించి వాటి మీద సమగ్రమైన రిపోర్ట్ ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం ఆయన జెన్ కో, ట్రాన్స్ కో అధికారులతో కొల్లాపూర్ నియోజకవర్గం లోని సోమశిల వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు.జూరాల నుంచి పులిచింతల వరకు కృష్ణా మీద ఉన్న హైడల్ పవర్ ప్రాజెక్ట్ లను సమీక్ష చేసి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అవసరం అయితే ప్రపంచ పేరుగాంచిన కన్సల్టెంట్ ల సేవలను ఉపయోగించు కోవాలని ఆదేశించారు. సోలార్ ద్వారా పగలు జరిగే ఉత్పత్తినీ స్టోరేజ్ చేసి రాత్రవేళ ఉపయోగానికి అవసరమైన సాంకేతిక ను దానికి. అవసరమైన స్టోరేజ్ వ్యవస్థను రూపొందించి కోవాలి అని అన్నారు. ముందుచూపుతో అత్యాధునికమైన సాంకేతికత ను పరిచయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం 1978 లోనే ఆనాటి పాలకులు, ఇంజనీర్లు లోతుగా అధ్యయనం చేసి రివర్స్ పంపింగ్ కోసం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జపాన్ కు చెందిన తొషిభా, మిస్టుబుషి లాంటి దిగ్గజ సంస్థల సాంకేతికతను ఉపయోగించిన ఆ నాటి పాలకుల ముందు చూపును వారి సేవలను డిప్యూటీ సీఎం కొనియాడారు.రాబోయే తరాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పర్యావరణ హితమైన పవర్ ను ఉత్పత్తి చేసి అందించాలి అని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఏటేటా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఇరవై ఏళ్లకు సరిపడా విద్యుత్తు డిమాండ్ కు అవసరమైన ఉత్పత్తి నీ అందుకోవడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలి, అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిందిగా జెన్ కో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జెన్ కో అధికారులు, డైరెక్టర్స్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో రాష్ట్రంలో పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని రాబోయే పది, ఇరవై ఏళ్ల అవసరాలకు సరిపడ విద్యుత్తు ఉత్పత్తిని అందించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సింది గా అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఈ సంవత్సరం నిరంతరాయంగా డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్తు ను అందించిన సిబ్బందిని అభినందించారు.

## పర్యావరణ హిత నగర నిర్మాణమే హైడ్రా లక్ష్యం

### హైడ్రా కమిషనర్ రంగనాథ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పర్యావరణ హితమైన, అందరికీ నివాస యోగ్యమైన నగర నిర్మాణమే హైడ్రా లక్ష్యమని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. టోలీచౌక్లో ఏర్పాటు చేసిన 'హైడ్రా బస్తీతో దోస్తీ' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. హైడ్రా అంటే భయం కాదు.. నగర ప్రజలందరికీ ఓ అభయం. చెరువులు, నాలాలు, ప్రజా స్థలాలను కబ్జా చేసిన వారు హైడ్రాను బూచిగా చూపించి వారి కబ్జాలను కాపాడుకోడానికి చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి' అని పిలుపునిచ్చారు.

# బనకచర్ల ప్రాజెక్టును అన్ని దశలలో అడ్డుకుంటాం

- రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
- తుమ్మిడి హెట్టి , ఇచ్చం పల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం
- 3 కోట్ల 17 లక్షల జనాభాకు నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ సరఫరా
- పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల మంజూరు
- 3 బ్యారేజీలు లేకుండా రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి
- రామగుండంలో ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటుకు కృషి
- రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటా సంపూర్ణంగా వినియోగించు కునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం అంతర్గాం మండలంలోని గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహా హర కర వేణుగోపాల్ ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణా రావు లతో కలిసి ప్రారంభించారు. అనంతరం అక్కడ అంబేద్కర్ చౌరస్తా లోని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక శాసన సభ్యుల కృషి మేరకు రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ పది లక్షల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా 75 కోట్లు ఖర్చు చేసి అంతర్గాం, ముర్మురు, బ్రాహ్మణ పల్లి ,ఎల్లంపల్లి సోమనపల్లి, మద్దిరాల , తొట్యాల వురం మొదలగు గ్రామాలకు, 17 ఎల్ ద్వారా కుక్కల గూడూరు, నిట్టూరు గ్రామాలకు మొత్తం 13 వేల పైగా ఎకరాలకు నీరు చేరుతుందని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మన ప్రభాకర్ కృషి చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమంత్రి సైతం శ్రీధర్ బాబు గారి సలహాలు సూచనలు తీసుకుంటారని చెప్పారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని, గోదావరి పేపర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ఏపీ పునర్విభజన చట్టం, నీటి హక్కులకు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మంథని నియోజకవర్గం, పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరాకు నీరు అందించలేదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో గత ప్రభుత్వం లక్ష కోట్లు వృథా చేసిందని అన్నారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు 38 వేల కోట్లతో నిర్మించి ఉంటే నేడు గోదావరి పరివాహక ప్రాంతంలో కరువు ఉండేది కాదని అన్నారు. గత ప్రభుత్వం దోపిడి చేయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని తెలిపారు. 3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు , భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు. 3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ, నీటి పారుదల ప్రాజెక్టు సమన్వయంతో 3 బ్యారేజీలు నిరుపయోగంగా ఉండగా గత సంవత్సరం రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని అన్నారు. గోదావరి నది పై తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన 968 టిఎంసీల నీరు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని అన్నారు.గోదావరి నది పరివాహక ప్రాంతంలో మంథని రామగుండం, పెద్దపల్లి ఉన్నాయని, ఇక్కడ సాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజి నిర్మాణం పునః ప్రారంభం చేసి పూర్తి చేస్తామని అన్నారు. ఇచ్చంపల్లి వద్ద కూడా మరో ప్రాజెక్టు నిర్మిస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దొడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 60 వేల నూతన రేషన్ కార్డుల జారీ చేశామని , రామగుండం ప్రాంతంలో అదనంగా 6500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా 85% జనాభా కు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ప్రజలకు నాయకులు ఇచ్చిన హామీల అమలు మేరకు ఉమ్మడి జిల్లా మంత్రి వర్యులుగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. రేషన్ కార్డులు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు , ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ పంపిణీ చేస్తామని అన్నారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి కోసం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లక్షాధికారుల చేయాలని లక్ష్యంతో పని చేశామని, నేడు మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. బండ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో అనేక ధర్నాలు చేశామని అన్నారు. ప్రస్తుతం గత ప్రభుత్వాల తప్పిదాలను సరి చేస్తున్నామని అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు లో లక్ష కోట్ల రూపాయల ఖర్చు చేస్తే మన ప్రాంతంలో ఒక ఎకరా కు సాగు నీరు ఇవ్వలేదని విమర్శించారు. టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగు నీరు స్థిరీకరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ ఎన్ని కోట్ల ఖర్చు చేసినా నిర్మిస్తామని, కోటిన్నర రూపాయల నిధులు మంజూరు చేసే సర్వే కు ఆదేశాలు జారీ చేశామని అన్నారు.



పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వల్ల 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల నూతన ఆయకట్టు సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం రైతులు అధిక ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ఆయిల్ పామ్ విస్తరణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. రైతు ఆదాయ వనరులు పెంచే కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని రావాలని అన్నారు. రామగుండం ప్రాంతంలో ఎన్టిపిసి, సింగరేణి, ఆర్.ఎఫ్.సి.ఎల్ , కేశొరాం సిమెంట్ వంటి పరిశ్రమలు ఉన్నాయని , ఇక్కడ ప్రైవేట్ పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రస్తుతం స్థానికంగా అందుబాటులో ఉన్న సింగరేణి ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తామని అన్నారు. లారీ యాజమాన్యులకు ఉన్న సమస్యల పరిష్కారానికి రిపోర్ట్ అందించాలని మంత్రి కలెక్టరుకు సూచించారు. రామగుండం ప్రాంతంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,★ గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, ప్రతి నీటి చుక్కను ఉత్తర తెలంగాణ ప్రాంతాలు వాడుకునేలా ప్రణాళికలు చేయాలని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే కోరిక మేరకు స్థానిక బస్ స్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం 17ఎల్, 27 ఎల్ ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించే ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేశామని, ఈ ప్రాజెక్టు ద్వారా దాదావు 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యం అవుతుందని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,★ ప్రజల చిరకాల వాంఛ రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రామగుండం ప్రాంతంలో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మించాలని కోరారు. స్థానికంగా ధాన్యం నిల్వ చేసేందుకు అదనపు గోడౌన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు.

## అదనపు కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పలువురు అదనపు కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ, డిప్యూటీ కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. వెయిటింగ్లో ఉన్న కొందరికి పోస్టింగులు ఇచ్చింది. బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు ఓఎస్డీ కె.చంద్రారెడ్డిని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్గా, వెయిటింగ్లో ఉన్న ఎన్.ఖీమానాయక్ను వనపర్తి అదనపు కలెక్టర్గా నియమించింది. భద్రాచలం దేవస్థానం కార్యనిర్వాహక అధికారి ఎల్.రమాదేవిని ఆర్అండ్బీ(హౌసింగ్) శాఖకు బదిలీ చేసింది. వెయిటింగ్లో ఉన్న వారిలో బి.రాజాగౌడ్– హనుమకొండ డీఆర్వో, ఎల్.సుధ– నల్గొండ స్పెషల్ కలెక్టర్ కార్యాలయం, ఎస్.అశోక్చక్రవర్తి– ఆర్అండ్బీ(హౌసింగ్), ఎల్.రాజేందర్గౌడ్– నారాయణపేట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, సీహెచ్.కోమల్రెడ్డి– మహబూబ్నగర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కె.దామోదర్రావు– దేవాదాయశాఖకు డిప్యుటేషన్, పి.హరికృష్ణ– ఆర్అండ్బీ(హౌసింగ్), మైనారిటీ సంక్షేమశాఖలో ఉన్న ఎం.పి.జనార్దన్రెడ్డి– కల్వకుర్తి ఆర్డీవో, కాలుష్య నియంత్రణ మండలిలో ఉన్న ఎం.జయమ్మ– యాదాద్రి భువనగిరి డీఆర్వోగా నియమితులయ్యారు. ఈ మేరకు రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్కుమార్ ఉత్తర్వులు జారీచేశారు.

## రైట్కేర్ క్లినిక్ బహుళ ప్రత్యేకతల వైద్య కేంద్రం ప్రారంభం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వైద్య సేవలతో ముందంజ వేసిన రైట్కేర్ క్లినిక్, అత్యాధునిక వైద్య సదుపాయాలతో కూడిన బహుళ స్పెషాలిటీ క్లినిక్ను ఆదివారం పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ మాదాపూర్ ముఖ్య అతిథులుగా ప్రారంభించారు. రైట్ కేర్ క్లినిక్ ప్రారంభోత్సవ వేడుక కు ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి ఏం ఎల్ ఏ, అరెకపూడి గాంధీ మాట్లాడుతూ ప్రస్తుత బిజీ జీవితంలో ఆరోగ్యం గా ఉండటం చాలా అవసరం అని, అందుకు ప్రజలు అందరూ తగు జాగర్తలు తీసుకోవాలని, అదే విధంగా ఆరోగ్యాభివృద్ధి కోసం రైట్ కేర్ క్లినిక్ లాంటి ఆరోగ్య కేంద్రాల అవసరం ఎంతో ఉంది. అమెరికా లో ఉన్నా, ఇక్కడి వారి ఆరోగ్యం కోసం ఈ క్లినిక్ ప్రారంభించిన మనోహర్ గారిని అభినందిస్తున్నాను. ఈ క్లినిక్ అభివృద్ధి చెందాలని, ఈ కాలనీ వారికి ఉపయోగ పడాలని, మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నాను అని అన్నారు. డా. హేమ లత మాట్లాడుతూ ప్రజలకు మంచి వైద్య సేవలు అందించే ఆశయం తో మొదలయిన రైట్ కేర్ క్లినిక్ లో నేను కూడా పని చేయబోతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. నాతో పాటు అనుభవం ఉన్న డాక్టర్ ల సేవలతో ఈ క్లినిక్ పనిచేస్తుంది. అన్నారు. డా. సంకీర్త్ మాట్లాడుతూ రైట్ కేర్ క్లినిక్ లో అందుబాటు లో ఉండే సదుపాయాలు వివరించారు. కార్పొరేటర్ జగదీష్ గౌడ్ కూడా ప్రారంభోత్సవ వేడుక లో పాల్గొని, ఆరోగ్య పరీక్షలు స్వయంగా పరిశీలించి క్లినిక్ యాజమాన్యానికి, డాక్టర్లకు అభినందనలు తెలిపారు. సుబ్బా రావు చెన్నూరు, ఎడిటర్ జి తెలుగు టైమ్స్ పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ క్రెస్ట్ గేట్ల నీటి విడుదల నిలిపివేత

- పర్యాటకుల నిరాశ
- తగ్గిన శ్రీశైలం జలాశయం ఇన్ ఫ్లో

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : తెలుగు రాష్ట్రాల జీవనాడి, కృష్ణమ్మ ఒడిలో అద్భుత దృశ్యాలను చూసేందుకు ఆదివారం ఉదయం నాగార్జునసాగర్ జలాశయానికి గంపెడు ఆశలతో తరలివచ్చిన పర్యాటకులు నిరాశతో వెనుదిరిగారు. శ్రీశైలం జలాశయం నుంచి వరద ప్రవాహం (ఇన్ఫ్లో) తగ్గడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ అధికారులు క్రెస్ట్ గేట్ల నుంచి నీటి విడుదలను నిలిపివేశారు. ఈ నేపథ్యంలో కృష్ణానది పరవళ్ళు, స్పిల్వే గేట్ల నుంచి నీటి ఉధృతిని చూసేందుకు వచ్చిన సందర్శకులు ఒక్కసారిగా నిరుత్సాహానికి గురయ్యారు.జులై నెలలో ఎగువ ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాల కారణంగా శ్రీశైలం జలాశయానికి 2,89,670 క్యూసెక్కుల వరద నీరు చేరింది. దీంతో శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్కు 3,02,478 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జులై 31 నాటికి శ్రీశైలం జలాశయం 8 గేట్ల ద్వారా 2,16,520 క్యూసెక్కుల నీటిని సాగర్కు పంపింది. అయితే ఎగువ ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో శ్రీశైలం జలాశయానికి ఇన్ఫ్లో గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం శ్రీశైలంలో నీటి మట్టం 885 అడుగుల సామర్థ్యానికి గాను 882.80 అడుగుల వద్ద ఉండగా, నీటి నిల్వ 215.80 టీఎంసీలకు గాను 203.42 టీఎంసీలుగా నమోదైంది.ఈ పరిస్థితుల్లో నాగార్జునసాగర్ జలాశయం నీటి మట్టం 590 అడుగుల పూర్తి సామర్థ్యానికి గాను 586.60 అడుగుల వద్ద ఉంది, నీటి నిల్వ 312 టీఎంసీలకు గాను 302 టీఎంసీలుగా ఉంది. వరద ఉధృతి తగ్గడంతో అధికారులు ఆగస్ట్ 3 తర్వాత క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను నిలిపివేశారు. గతంలో జులై 29న 26 క్రస్ట్ గేట్ల ద్వారా 2,68,004 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు, కానీ ప్రస్తుతం ఇన్ఫ్లో 55,387 క్యూసెక్కులకు పడిపోవడంతో గేట్లు పూర్తిగా మూసివేయబడ్డాయి.

### పర్యాటకుల నిరాశ

ఆదివారం కావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి వేలాది మంది పర్యాటకులు నాగార్జునసాగర్కు చేరుకున్నారు. కృష్ణానది పరవళ్ళు, స్పిల్వే గేట్ల నుంచి నీటి ఉధృతిని చూసేందుకు ఉత్సాహంతో వచ్చిన వారు, గేట్లు మూసివేయబడి నీటి విడుదల ఆగిపోవడంతో నిరాశ చెందారు. మేము గేట్ల నుంచి నీరు విడుదలయ్యే అద్భుత దృశ్యం చూసేందుకు దూరం నుంచి వచ్చాం. కానీ గేట్లు మూసివేయడంతో ఖాళీ చేతులతో వెనుదిరగాల్సి వచ్చింది, అని నరసరావుపేట నుంచి వచ్చిన ఒక పర్యాటకుడు తెలిపారు.ప్రాజెక్ట్ అధికారులు మాత్రం ఈ నిర్ణయం వరద ప్రవాహం తగ్గడంతో అనివార్యమని తెలిపారు. శ్రీశైలం నుంచి ఇన్ఫ్లో తగ్గడంతో నీటి విడుదలను నిలిపివేయాల్సి వచ్చింది. జలాశయం నీటి నిల్వను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ చర్య తప్పనిసరి, అని ఒక సీనియర్ అధికారి వివరించారు. గతంలో నీటి విడుదల సమయంలో పర్యాటకుల భారీ రద్దీతో శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాంతాలు కళకళలాడాయి. అయితే అధికారులు పర్యాటకులను జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. సెల్ఫీలు, రీల్స్ కోసం నీటి దగ్గరకు వెళ్లడం ప్రమాదకరం. నీటి తడి వల్ల జారే ప్రమాదం ఉంది, అని శ్రీశైలం అధికారులు గతంలో సూచించారు. నాగార్జునసాగర్ వద్ద కూడా ఇలాంటి జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయం వద్ద క్రస్ట్ గేట్ల నుంచి నీటి విడుదల



నిలిపివేయడం పర్యాటకులకు నిరాశ కలిగించినప్పటికీ, జలాశయ నిర్వహణలో ఇది అనివార్య నిర్ణయంగా అధికారులు చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు మళ్లీ ఊపందుకుంటే తిరిగి నీటి విడుదల జరిగే అవకాశం ఉందని, అప్పుడు పర్యాటకులు మరోసారి కృష్ణమ్మ అందాలను ఆస్వాదించవచ్చని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి, తెలుగు రాష్ట్రాల పర్యాటకులు మరో అవకాశం కోసం ఎదురుచూడాల్సిందే.

## బీఆర్ఎస్కు ఎన్నికల కమిషన్ ఆహ్వానం

- ఆగస్టు 5న వారి సమావేశానికి హాజరు కావాలని లేఖ
- కేటీఆర్ సారథ్యంలో ఢిల్లీకి వెళ్లనున్న బీఆర్ఎస్ నేతల బృందం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఢిల్లీ నిర్వచన్ సాధన ప్రధాన కార్యక్రమం ఆగస్టు 5 మధ్యాహ్నం 3:00 గంటలకు దేశంలోని రాజకీయ పార్టీలతో ఎన్నికల కమిషన్ సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశానికి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రతినిధి బృందాన్ని భారత ఎన్నికల సంఘం అధికారికంగా ఆహ్వానించింది. ఈ ప్రతినిధి బృందానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె. తారకరామారావు నేతృత్వం వహించనున్నారు. కేటీఆర్తో పాటు పార్టీ కీలక, మాజీ ఎంపీలు బీఆర్ఎస్ ప్రతినిధి బృందంలో ఉండనున్నారు. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి పార్టీ కి, ఈసీఐ కార్యదర్శి అశ్విని కుమార్ మొహల్ ఒక అధికారిక లేఖలో పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని తెలంగాణ (తెలంగాణ) ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ కు కూడా పంపారు.– కె.ఆర్. సురేశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్– వద్దిరాజు రవిచంద్ర, రాజ్యసభ సభ్యుడు– బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎంపీ– బెల్క సుమన్, మాజీ ఎంపీ, పార్టీ సీనియర్ నేత– ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఢిల్లీలో జరగనున్న ఈ కీలక సమావేశంలో ఎన్నికల సంస్కరణలు, ఇప్పటికే ఈసీఐకి సమర్పించిన వివిధ అభ్యర్థనలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి సంబంధిత చర్చలు జరిగే అవకాశమున్న మీడియా వారికి ఉంది. తాజాగా పలు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాలు తరుణంలో కేంద్ర ఎన్నికల కమీషన్ ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది.

# సింగరేణిలో రాజకీయ కక్ష పూరిత బదిలీలను రద్దు చేయాలి

- మాజీ మంత్రి కొప్పుల
- ఎస్డిల్ యాక్టింగ్ ఆపరేటర్ రాచపల్లి శ్రావణ్ కుమార్ మరణించడం దురదృష్టకరం
- యాజమాన్యం సింగరేణి కార్మికుల రక్షణ పట్ల అశ్రద్ధ వల్లే ప్రమాదాలు
- సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోయింది
- మంత్రులు ఎమ్మెల్యేలు ఆధిపత్యం నడుస్తుంది
- కార్మికులకు ఇచ్చిన హామీల అమలు చేయకుంటే సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తాం : మాజీ మంత్రి, టీబీజీకేస్ ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గోదావరిఖని లోని టిబిజికెస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి లో 9 నెలల తర్వాత జూలై 30 31న జరిగిన మెడికల్ బోర్డు లో పిలిచిన ఉద్యోగుల్లో యాభై ఐదు మందిలో కేవలం ఐదుగురిని మాత్రమే అన్ఫిట్ చేయడం దారుణమని, మైనింగ్ స్టాఫ్ సోదరులను సూటబుల్ జాబ్ అని చెప్పి జనరల్ అసిస్టెంట్ గా మార్చడం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఫల్యం అని పేర్కొన్నారు.గతంలో కేసీఆర్ గారు వందకు వంద శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కోరారని, మెడికల్ బోర్డుకి ఇబ్బంది జరుగుతుందని 80 నుండి 90% ఇన్వాల్యుయేషన్ చేశారని గుర్తు చేశారు..! కేసీఆర్ సింగరేణి లో 19 వేల మందికి ఉద్యోగాలు కల్పించారని, కానీ ఇప్పటి పరిస్థితిని చూస్తే రాబోయే రోజుల్లో కారుణ్య నియామకాలను కనుమరుగు చేసే పరిస్థితి కనబడుతుందని పేర్కొన్నారు..! సింగరేణి లో రాజకీయ జోక్యం పెరిగిపోయి మంత్రులు ఎమ్మెల్యేలు ఆధిపత్యం నడుస్తుందని టీబీజీకేస్లో పనిచేసే నాయకులను ఇబ్బంది పెట్టే కుట్రలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు..! రాజకీయ జోక్యంతో బదిలీ అయినా టీబీజీకేస్ నాయకులు మాదాసు రామ్మూర్తి, జావిద్ పాషా, కొమురయ్య ల కక్ష పూరితమైన బదిలీలను వెంటనే రద్దు చేయాలని యాజమాన్యాన్ని కోరామని తెలిపారు.!సింగరేణిలో రక్షణ వైఫల్యాలు జరుగుతున్నాయని మందమర్రి లో జరిగిన ప్రమాదంలో ఎస్డిల్ యాక్టింగ్ ఆపరేటర్ రాచపల్లి శ్రావణ్ కుమార్ మరణించడం దురదృష్టకరమని అన్నారు, రక్షణ కమిటీ సమావేశాలు జరగడం లేదని, యాజమాన్యం సింగరేణి కార్మికుల రక్షణ పై ఎలాంటి శ్రద్ధ లేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు..! మెడికల్ బోర్డులు అప్లై చేసుకున్న వారందరిని వందశాతం అన్ఫిట్ చేస్తామని ఎలక్షన్ల ముందు వాగ్దానాలు చేసి , నాయకులు కార్మికుల నోట్లో మట్టి కొట్టారని, 30 31 తారీఖున జరిగిన మెడికల్ బోర్డు ను పునః సమీక్షించి కార్మికులకు న్యాయం చేయాలి డిమాండ్ చేశారు..!ప్రెస్ మీట్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, వుట్ల మధు, టిబిజికేస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, మాదాసు రామ్మూర్తి, నూనె కొమరయ్య, వద్దేపల్లి శంకర్, నాగెల్లి సాంబయ్య, మేడిపల్లి సంపత్, చెల్పూరి సతీష్, మాకు రమేష్, అన్వేష్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, ముదంనపల్లి రాజేశం, చిలకలపల్లి శ్రీనివాస్, చల్లా రవీందర్ రెడ్డి, దూట శేషగిరి, కొండ్ర అంజయ్య, వాసార్ల జోసెఫ్, బొడ్డు రమేష్, రొడ్డ సంపత్, పులిపాక శంకర్, మీసరాజు, మురళి, అధిక సంఖ్యలో టీబీజీకేస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

అక్షరం

4 సోమవారం 4 ఆగస్టు 2025

suryaeditpage@gmail.com

## సమానత్వం ఎక్కడ !



గాలి అందరికీ..
సమానంగా అందుతుంది
మట్టి అందరికీ..
సమాన అవకాశాల్ని ఇస్తుంది
చెట్టులో అందరికీ%ా
%సమానంగా నీడను పరుస్తుంది !
సూర్యుడు అందరికీ..
వెలుగును సమానంగా ఇస్తాడు
చందమామ అందరికీ..
ఒకే రీతిలో వెన్నెలను పంచుతుంది
ధరణి అందరినీ..
ఒకే ప్రేమతో మోస్తుంది !
అగ్ని అందరికీ..
ఒకే రకమైన వేడిని పంచుతుంది
జలం అందరికీ..
సమానంగా అవసరమవుతుంది
పర్యావరణం అందరినీ..
సమానంగా సాదుతుంది !
లవాతావరణం అందరికీ..
ఒకే విధంగా పంచుతుంది
పుస్తకం అందరికీ..
ఒకే విధమైన జ్ఞానాన్ని పంచుతుంది
పెన్నులోని సిరా అందరికీ..
సమానంగా పారుతుంది !
పేపరు అందరికీ..
రాయడానికి సమాన అవకాశాలిస్తుంది
గురువు అందరికీ..
ఒకే విధంగా విజ్ఞానం బోధిస్తాడు
తరగతి గది అందరికీ..
ఒకే రకమైన జ్ఞానాన్ని అందిస్తుంది !
జంతువులు అందరినీ%ా
%సమానంగా చూస్తాయి
దేవుడు అందరికీ..
ఒకే విధంగా దర్శనం ఇస్తాడు
ప్రకృతి అందరికీ..
అందాల్ని సమానంగా పంచుతుంది !
అన్నింటిలోని సమానత్వ భావనలు..
మనుషుల్లో మాత్రం లేవు ఎందుకో
అందుకే కాబోలు మనిషి అంటేనే..
నేను, నాది, మాదికి పర్యాయపదం
నేటి నడవంత్రపు నరుడికి సదా..
అసమానతలంటేనే అవ్యాజమైన ప్రేమ !

**మధుపాళీ**
**9949700037**

## నువ్వుంటే చాలే..!



నేను నీతో ఉన్నప్పుడు –
ప్రపంచం నన్ను గాయపరచే శబ్దాలన్నీ,
వింతగా దూరమైపోతాయి.
నువ్వు పక్కన ఉంటే %
గాలి కూడా మృదువు స్పృశిస్తుంది.
నక్షత్రాలు కాస్త మెరుగ్గా మెరుస్తాయి,
సమయం తన వేగాన్ని మర్చిపోతుంది.
నీ చూపు పడితే,
నా లోపలి తుఫాన్లు సైతం చల్లబడతాయి ,
నా హృదయం మళ్లీ
ఇంకో కొత్త పాట పాడుతుంది.
నువ్వు నాతో ఉన్నప్పుడు,
బాధలు కూడా కాస్త భారం తగ్గిస్తాయి.
ఆ క్షణకాలమైనా,
నువ్వుంటే చాలనిపిస్తుంది.
నీ తోడే నా బతుకనిపిస్తుంది.

**–బాలాజీ పోతుల**
**8179283830**

## విశ్వంబరుడై



ఆయన విశ్వంబరుడై
జ్ఞాన పీఠాన్ని ముద్దాడి
తన కలం తో కావ్యాన్ని
ఖండికలను కదం వైపు
నడిపించిన బహుబాష
పండితుడు
పద్యం గద్యం నాటిక
గేయకావ్యాలు గేయసూక్తులు
ఆజారామమై సామాజిక
కోణాన్ని స్పృశించి
మనవతను చాటాయి
నవ్వని పూవ్వు నుండి
నా రణం మరణం పైనే
వంటి 86 పుస్తకాల తో
తన మస్తిష్కాన్ని మధించిన
సాహితి స్రష్ట
నన్ను దోచుకుందువటే
వెన్నెల దొరసానీ
ఇంకెన్నాళ్లు అనే సినిమా లో
ఏమి వెలుతురు తో
సినివినిలకాశ%శీ% లో తార వయ్యావు
గజల్ లో అందెవేసిన హస్త వాసివి
తన సాహిత్యం తో అగ్ని చల్లగలరు
అమృతం కురిపించగలరు
మనిషిలోని మమతను బాధను కన్నీటిని
రసం ఏదైనా మనవతను కీర్తించడమే
రెడ్డి గారి మతం

**ఉమాశేషారావు వైద్య**
**9440408080**

## స్వేచ్ఛ కొరకు



అగ్ని జ్వాలలా విప్లవం రగిలెను,
అన్యాయ కోటలు శిథిలమై కూలెను.
సమత కొరకు గుండెలు గర్జించెను,
స్వాతంత్ర్య గీతం ఆకాశంలా ఉరిమెను.
పీడిత జనం సముద్ర తీరంలా నడిచెను,
విప్లవ నినాదం సూర్యకాంతిలా విజయమైెను.
గర్జనలా విప్లవ నినాదం ఉరమెను,
అణచివేత బంధాలను తామరై తెంచెను.
స్వేచ్ఛ కొరకు రక్తం లావాలా రగిలెను,
న్యాయ జెండా గిరిశిఖరంలా ఎగసెను.
హక్కుల కొరకు పోరాటం సమరంలా సాగెను,
విప్లవ గీతం జాతిని సముద్రంలా నడిపెను.

**రాము కోలా.**
**9849001201.**

## శ్రీరామ చరిత్ర



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం ॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, దమృతరుఖరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

దశరథ మహారాజు భార్యల్లో ఒకరైన కౌసల్య గర్భాన శ్రీమన్నారాయణుడి అంశతో శ్రీరామచంద్రుడు జన్మించాడు. విశ్వామిత్రుడి యాగ సంరక్షణార్థం, ఆయన కోరిక మీద, తండ్రి పంపగా వెళ్ళి, అక్కడ తాటకి అనే రాక్షసిని సంహరించాడు. ఆమెను వధించి విశ్వామిత్రుడి యాగం నిర్విఘ్నంగా పరిసమాప్తి పొందేట్లు కాపాడాడు. సుబాహుడనే రాక్షసుడిని ఘోర యుద్ధంలో సంహరించాడు. తన మోసపూరితమైన దేహకాంతులతో మోసపుచ్చిన మారీచుడిని వధించాడు. శివధనస్సును, విదేహ ప్రభువు జనకుడి సభామందిరంలో, సునాయాసంగా, విలాసంగా విరిచేశాడు శ్రీరామచంద్రుడు. ఆ తరువాత సీతాదేవిని సంతోషంగా పెళ్లిచేసుకున్నాడు. అయోధ్య తిరిగి వెళ్లిపోతుంటే దారిలో అడ్డగించిన, ఇలాతలంలోని రాజులందరినీ హతమార్చిన, పరశురాముడిని అవలీలగా జయించాడు. దశరథుడు తన భార్య కైకకు ఇచ్చిన మాట ప్రకారం శ్రీరామచంద్రుడిని అరణ్యవాసం చేయమని అడవులకు పంపాడు.

అడవులకు ఆయన వెంట భార్య జానకీదేవి, తమ్ముడు లక్ష్మణుడు కూడా వెళ్లారు. తన మరో తమ్ముడైన భరతుడికి రాజ్యం అప్పచెప్పాడు. అడవికి పోయిన శ్రీరాముడు సీతాలక్ష్మణ సమేతంగా దండకారణ్యం చేరుకున్నాడు. అక్కడ ఒక పర్ణశాల నిర్మించుకుని అందులో నివసించారు. అప్పుడు రావణాసురుడి చెల్లెలు శూర్పణఖ రాముడిని మోహించి దగ్గరికి రాగా, లక్ష్మణుడు దాని ముక్కు–చెవులు కోసి అక్కడి నుండి వెళ్లగొట్టాడు. అది విన్న ఖరదూషణాది రాక్షసులు పద్నాలుగు వేలమందితో యుద్ధానికి రాగా శ్రీరామచంద్రుడు వారందరినీ సంహరించాడు. రావణుడు సీతాదేవి చక్కదనాన్ని విని, మోహితుడై, మాయోపాయంతో అపహరించడానికి మారీచుడి సహాయం కోరాడు. వాడప్పుడు బంగారు లేడి రూపంలో వచ్చి సీత కంటబడ్డాడు. అదికావాలని సీత కోరడంతో దాని వెంటబడి ఆ నీచుడిని సంహరించాడు. ఇంతలో రావణుడు సీతను అపహరించి తీసుకుపోయాడు. వెళ్తున్నప్పుడు అడ్డుపడ్డ జటాయువును కూల్చివేశాడు రావణాసురుడు.



శ్రీరామచంద్రుడు తమ్ముడు లక్ష్మణుడితో కలిసి సీతాదేవిని వెతుక్కుంటూ బయల్దేరి, దారిలో తమకొరకు ప్రాణాలర్పించిన జటాయువుకు దహన సంస్కారాలు చేశాడు. అక్కడి నుండి ఋశ్యమూక పర్వతం చేరుకున్నాడు. సుగ్రీవుడితో స్నేహం చేసి, అతడి అన్న వాలిని సంహరిస్తానని, సుగ్రీవుడిని రాజుగా చేస్తానని అభయమిచ్చాడు. పరాక్రమవంతుడైన వాలిని ఒకే ఒక్క బాణంతో సంహరించాడు. ఆ తరువాత హనుమంతుడిని సీతాన్వేషణ నిమిత్తం నియమించాడు. హనుమంతుడు సముద్రాన్ని లంఘించి, లంకకు చేరుకుని, సీతను కనుగొని, రావణుడి కుమారుడైన అక్షుడనే వాడిని, పలువురు రాక్షస నాయకులను చంపాడు. రాక్షసులు అతడి తోకకు నిప్పంటించగా, దానితో లంకను దగ్ధం చేశాడు. ఆ తరువాత తిరిగి వచ్చి, రాముడికి సీత జాడ చెప్పడంతో, ఆయన సుగ్రీవుడి వానర సైన్యాన్ని వెంటబెట్టుకుని యుద్ధానికి బయల్దేరాడు.

లంకకు వెళ్లే దారిలో వున్న సముద్రాన్ని చేరుకున్నాడు రాముడు. తనకు పోవడానికి దారి ఇమ్మన్నాడు. ఇవ్వకపోవడంతో సముద్రుడి మీద కోపం తెచ్చుకున్నాడు. అప్పుడు నీరంతా ఇంకిపోయి సముద్రం బీడుభూమిగా మారిపోయింది. సముద్రుడప్పుడు బయటకు వచ్చి శరణు కోరాడు శ్రీరామచంద్రుడిని. ఆయన్ను స్తుతించాడు. అప్పుడు శ్రీరాముడు ఆయన్ను యథాపూర్వ స్థితిలో వుండుగాక అన్నాడు. సముద్రుడిచ్చిన ఉపాయం ప్రకారం వానరులు సముద్రం మీద వారధి కట్టారు. శ్రీరామచంద్రుడు సైన్యంతో సముద్రాన్ని దాటాడు. ఆవలి ఒడ్డుకు చేరిన శ్రీరాముడి శరణు జొచ్చాడు రావణుడి తమ్ముడు విభీషణుడు. అతడికి అభయమిచ్చాడు రాముడు. వానర సేన లంకలోకి ప్రవేశించింది. అక్కడ నానా భీభత్సాన్ని సృష్టించింది. అప్పుడు రావణుడు పంపగా ఆయన సేనానాయకులు పలువురు వచ్చి యుద్ధం చేసారు. వారిని ధీటుగా ఎదుర్కొన్నారు వానర నాయకులు. అందరినీ చంపారు. లక్ష్మణుడు అతికాయుడిని, శ్రీరామచంద్రుడు కుంభకర్ణుడిని, లక్ష్మణుడు ఇంద్రజిత్తును వరుసవెంట చంపారు.

తన వారంతా యుద్ధంలో చనిపోగా రావణాసురుడు వచ్చి, రాముడితో బాణ యుద్ధం చేశాడు. ఇంద్రుడు పంపగా అతడి సారథి మాతలి తెచ్చిన దివ్యరథాన్ని ఎక్కి శ్రీరామచంద్రుడు యుద్ధం చేశాడు రావణుడితో. రావణాసురుడిని గురిచూసి మహాబాణాన్ని సంధించి వేశాడు రాముడు. ఆ బాణానికి

## శ్రీ మహాభాగవత కథ-47

దశకంఠుడు నేలకూలాడు. ఇది విన్న అసురకాంతలు యుద్ధభూమికి వచ్చి రావణ కళేబరాన్ని చూసి రోదించారు. మందోదరి విలపించింది. రాముడి ఆజ్ఞానుసారం, రావణుడికి అంతిమ సంస్కారం చేశాడు విభీషణుడు. తరువాత రాముడు సీత వున్న అశోకవనం లోని శింశుపా వృక్షం సమీపానికి వెళ్లాడు. సీతాదేవిని చూశాడు. ఆ స్థితిలో ఆమెను చూసిన శ్రీరామచంద్రుడు కూడా దుఃఖించాడు. సీతలో ఏ దోషం లేకపోయినా, అ పుణ్యచరితను అగ్నిముఖంగా ప్రకటింపచేసి, దేవతల మాట చొప్పున ఆమెను పరిగ్రహించాడు. తదనంతరం రావణ రాజ్యం విభీషణుడికి పట్టం కట్టాడు. సీతాలక్ష్మణ సమేతుడై శ్రీరామచంద్రుడు, హనుమంతుడితో సహా, పుష్పక విమానంలో నందిగ్రామానికి చేరుకున్నాడు. ఆయనకు శ్రీరాముడి పాదుకలు నెత్తిన పెట్టుకుని వచ్చిన భరతుడు స్వాగతం పలికాడు.

అక్కడి నుండి శ్రీరామచంద్రుడు పుష్పక విమానంలో బయల్దేరాడు. అయోధ్యా నగరానికి చేరుకున్నాడు. ఆ నగరం అంతా అలంకరించబడి వుంది. నగరమంతా ఒకటే సందడిగా వుంది. రామచంద్రుడు అయోధ్య రాజమార్గంలో ప్రయాణించాడు. రాజగృహానికి చేరుకున్నాడు. తల్లులైన కౌసల్య, సుమిత్ర, కైకేయిలకు మొక్కాడు. తమ్ముళ్లను కౌగలించుకున్నాడు. తల్లులు సీతాదేవికి స్వాగతం చెప్పారు. కౌగలించుకున్నారు. అప్పుడు కులగురువు వశిష్టుడు వచ్చి శ్రీరాముడి జడలు తీయించాడు. శ్రీరాముడికి అభిషేకం చేశారు. భరతుడు సమర్పించిన సింహాసనాన్ని అధిష్టించి, రాజ్యపాలన చేస్తూ వచ్చాడు రాముడు. ప్రజలంతా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సుఖ సంతోషాలతో వర్ధిల్లారు ఆయన పాలనలో.

ఆయన పాలన చేస్తుండగా ఒకనాడు....ఆ పట్టణంలోని ప్రజల్లో ఒకడు భార్యను ఎందుకు ఏలుకోవని అడిగినవారికి సమాధానంగా, 'ఆ చపల చిత్తురాలైన దాన్ని విడిచిపెట్టక ఏలుకోవడానికి నేనేమైనా రామచంద్ర ప్రభువునా' అన్నాడు. ఈ మాట శ్రీరామచంద్రుడి చెవుల్లో పడ్డది. రాత్రికిరాత్రే, ఆమెను వాల్మీకి ఆశ్రమంలో విడిచి రమ్మని ఆజ్ఞాపించాడు. ఆ సమయంలో ఆమె గర్భవతి. ఆశ్రమంలోనే ఆమె కుశలవులనే ఇద్దరు కవలలను కన్నది. కొంతకాలం గడిచాక, రామచంద్రుడి కుమారులు లవకుశులు వాల్మీకి శిక్షణలో రామ కథను నేర్చుకుని గానం చేయడానికి శ్రీరాముడి యజ్ఞశాలకు వచ్చారు. ఆ బాలకుల మీద రాముడికి మక్కువ కలిగింది. తల్లి–తండ్రులెవరని అడిగాడు వారిని. జవాబుగా వాల్మీకి మహాముని మనుమలం అన్నారు. మర్నాడు వాల్మీకి మహాముని సీతాసమేతంగా వచ్చాడు. సీత కల్లాకపటం ఎరుగదని చెప్పాడు. శ్రీరాముడు అది పట్టించుకోకుండా కుశలవుల వివరాలు అడగడంతో, ఆయన పాదపద్మాలను మనస్సులో నిలుపుకుని ఆమె భూమిలోకి వెళ్లిపోయింది. రాముడు అమితంగా దుఃఖించాడు. ఆ తరువాత బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ శ్రీరాముడు పదమూడు వేల సంవత్సరాల పాటు జీవించి తన యథా పూ–ర్వస్థానమైన వైకుంఠాన్ని చేరుకున్నాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## "వరాల బేరం" పిల్లల కథల సంపుటి

బాలసాహిత్యం అనగానే పిల్లల ఎద లో ప్రవేశించి వారి ఊహాల్ని ,కలల్ని లక్షల అక్షరాల మూటగా మార్చడమే. అంతేకాకుండా కమ్మటి మకరందాన్ని పిల్లలకి అందించడమేయని చెప్పవచ్చు. బాల సాహిత్య వేత్తలకు భాష పట్ల ఎంతో మమకారం ఉంటుందనేది వాస్తవం. అంతేకాకుండా సామాజిక బాధ్యత కూడా బాల సాహిత్య కారుల్లో ఉంటుంది .వారు రాసే వివిధ రకాల సాహిత్య ప్రక్రియలు పద్యమైనా, గేయమైన, కథ ఏదైనా సరే కడుపు నింపేటటువంటి కమ్మటి ముద్దలాగా ఉంటాయి.

టెక్నాలజీ పెరిగిపోయినటువంటి నేటి కాలంలో పిల్లలందరూ టీవీలు సెల్ఫోన్లతోనే కాలక్షేపం చేస్తూ వివిధ రకాలైన ఆన్లైన్ గేమ్ లు ఆడుతూ మానసిక వ్యాధులను కొనితెచ్చుకుంటున్నారు. ఇలాంటి సమయంలో చక్కటి భాషతో కూడుకున్నటువంటి మాధుర్యాన్ని పంచేటటువంటి, మాటలతో చక్కటి కథలను అందించే ప్రయత్నం చేశారు రచయిత కళ్ళేపల్లి తిరుమల రావు గారు. ఈయన రాసిన తొలి కథల సంపుటి వరాల బేరం. ఇందులో మొత్తం కథలు 31. ప్రతి కథలో చక్కటి సందేశాన్ని తెలియజేసే ప్రయత్నం చేశారు. ఈ కథలన్ని వివిధ రకాల పత్రికల్లో ప్రచురించ బడ్డాయి. వృత్తిరీత్యా తెలుగు పండితులుగా పనిచేస్తున్న రచయిత తిరుమల రావు గారు 1991 లోనే సాహిత్యంలోకి అడుగుపెట్టారు. తన తొలి పిల్లల కథల సంపుటిగా "వరాల బేరం" తీసుకురావడం అభినందనీయం.

"యుద్ధము ఎందుకు"? అనే కథలో ఇద్దరు రాజులు యుద్ధం చేసుకోవడం ద్వారా నష్టాలే సంభవిస్తాయి. అందుకే ఒకరు ఒకరు సహాయం చేసుకుంటూ ఎదగాలనే చక్కటి సందేశాన్ని చెబుతూ, యుద్ధాన్ని మాన్పించే కథ చాలా బాగుంది.. ఈ కథ ద్వారా పిల్లల్లో శాంతిని నెలకొల్పాలి అనే భావన నాటే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా రచయిత అభినందనీయులు.



మరో కథ" వరాల బేరం". ఈ కథలో బసవ–య్య సోమరితనంగా బతకాలని నిర్ణయించు కున్నాడు. దేవుడిని చూడాలనుకుని స్వామి దగ్గరికి వెళ్లడం దేవుడిని బంగారు నాణెములు అడుగుతానని చెప్పడం ,ఆ స్వామీజీ అతని కళ్ళు తెరిపించాలని దేవుడు నాకు కలలో కనిపించి నీకు బంగారు నాణెములు ఇస్తాడట కానీ నీ చేయి ,కాలు,నాలుక ,కండ్లు తనకు కావాలని అడిగాడు. మరి స్తావా ? అనీ స్వామీజీ చెప్పాడు.

అప్పుడు బసవయ్య శరీరంలోని అన్ని అవయవాలను ఇచ్చిన తర్వాత బతకడమే వృధా అందుకే వాటిని ఉపయోగించుకుని బతకడమే తన విధి అని తెలుసుకొని సోమరితనాన్ని విడిచిపెట్టి పని చేసుకుంటూ బతికాడు. ఈ కథలో "సోమరితనం వద్దుబి కష్టం చేసుకోవడమే ముద్దు "అనే సందేశాన్ని తెలియజేసే ప్రయత్నం చేశారు రచయిత.

కథల సంపుటికి ఈ కథ పేరే శీర్షిక గా పెట్టడం జరిగింది. "పని గుట్టు "కథలో ప్రపంచంలో చాలామంది వివిధ రకాల పనులను చూసి, అనుకరించడం ద్వారానే నేర్చుకుంటారు. ఎవరో నేర్పుతారని ఎదురు చూడ కూడదు. మనకు కావలసిన దాన్ని మనమే నేర్చుకోవాలి. ఏ పనికిపోయినా ఇదే పనిలోని లోగుట్టు అనే మంచి విషయాన్ని రచయిత అందించారు. నేటి విద్యార్థులకు చక్కటి సరిపోయినటువంటి కథ " తగినంత సమయం". పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నాయి మరి రోజు చదువుతున్నావని తండ్రి అడిగినప్పుడల్లా ఇప్పటినుండి చదవడం ఎందుకు? పరీక్షలకు నెల రోజుల ముందే చదువుతానని చెప్పడం, దానికి తండ్రి అన్ని పాఠ్యాంశాలు ఒకేసారి చదవలేం గుర్తు పెట్టుకోలేము. పరీక్షలు వచ్చినప్పుడు చదవడానికి సమయం కావాలి. ఈ సంవత్సరం ప్రారంభం నుండే చదవాలి . అప్పుడే ఎక్కువ మార్కులు సాధిస్తాం అని చెప్పాడు. చెప్పిన మాటలు విన్న సంతోష్ బద్ధకాన్ని వదిలిపెట్టి ఏరోజు పాటల 60 చదివి పరీక్షల్లో మంచి మార్కులు సంపాదించారు ఈ కథలో ఎప్పటి పని అప్పటి పూర్తి చేసుకోవాలని చక్కటి నీతిని అందించడం గొప్ప విషయం ఇలా ప్రతి కథలో రచయిత మంచి సందేశాన్ని అందించే ప్రయత్నం చేశారు. దేని ప్రత్యేకత దానికకే ఉంది. "వరాల బేరం" కథల సంపుటి ప్రతి విద్యార్థి చేతిలో తప్పనిసరిగా ఉండాల్సింది ఆబాల గోపాలన్ని అలరించేటటువంటి చక్కటి కథల సంపుటి. తొలి ప్రయత్నం లోనే రచయిత కళ్లేపల్లి తిరుమల రావు గారు అందించడం గొప్ప విషయం.ఆద్యంతం ఆసక్తిగా ఉన్నాయి. ఇలాంటి కథలు మరెన్నో రచయిత కాలం నుండి జాలువారాలను కోరుకుంటూ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేద్దాం

పుస్తకముఖ చిత్రం అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు .
పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 94. పుస్తకం ధర 140.
పుస్తక ప్రతులకు : కళ్ళేపల్లి తిరుమలరావు, మచిలీపట్నం కృష్ణాజిల్లా ,
చరవాణి: 6302756516
**పుస్తక సమీక్షకులు: యాడవరం చంద్రకాంత్ గౌడ్, 9441762105**

### 16వ జాతీయస్థాయి 'సోమేపల్లి' పురస్కారాలకు

## చిన్న కథలకు ఆహ్వానం



జాతీయస్థాయిలో గత పదిహేనేళ్ళుగా తెలుగు చిన్న కథల పోటీలు నిర్వహిస్తూ తెలుగుసాహిత్యం రంగంలో విశిష్ట అవార్డులుగా ప్రఖ్యాతని చాటుకుం టున్న సోమేపల్లి సాహితీ పురస్కారాలు ఈ ఏడూ ఇవ్వాలని సోమేపల్లివారి కుటుంబం నిర్ణయించింది. కథారచనను పరిపుష్టం చేసే ఉత్తమ కథలు వెలుగుచూడాలని,తద్వారా రచయితలను ప్రోత్సహిం చి, తెలుగు కథ గొప్పదనాన్ని ధదిశలా చాటాలనే లక్ష్యంతో... నిర్వహిస్తున్న ఈ పోటీలను ఎప్పటిలాగే విజయవంతం చేయాల్సిందిగా అందర్నీ కోరుతున్నా మన్నారు అవార్డు కమిటీ సభ్యుడు వశిష్ట సోమేపల్లి , రమ్యభారతి ఎడిటర్, చలపాక ప్రకాష్ తెలిపారు. అత్యుత్తమ కథకు రూ.2500/–, ఉత్తమ కథకు రూ.1500/–, మంచి కథకు రూ.1000/–, ప్రత్యేక బహుమతులు రూ.500/–చొప్పున ఇద్దరికి ఇవ్వ బడతాయి. ఈ పురస్కారం కొరకు పంపే కథల నిడివి రాతప్రతిలో రెండు నుంచి 4 పేజీలలోపు, డి.టి.పిలోన్కైతే 2 పుటలు కాగితం ఒక ప్రక్కనే రాయాలి. ఎటువంటి ఎంట్రీఫీజులేని ఈ పోటీలకు ఒకరు ఎన్ని కథలన్కైనా పంపవచ్చు. కథ పుటలపై రచయిత పేరుగానీ, ఆయా వివరాలు గానీ వుండ కూడదు, కేవలం హామీపత్రంపై మాత్రమే రచయిత వివరాలు పేర్కొనాలి. కథలను సెప్టెంబర్ 30వ తేదీలోపు రమ్యభారతి, పి.బి. నెం.5, 11–57/1–32, జె.ఆర్.కాంప్లెక్స్, రెండవ అంతస్తు, రజక వీధి, విజయవాడ–520001 (సెల్:9247475975) అనే చిరునామాకు పంపాలి. విజేతలకు నగదు బహుమతులతోపాటు, శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో ప్రత్యేక సభలో సత్కరించబడుతుందన్నారు.

### మహాకవి' డా. గడియారం వేంకట శేషశాస్త్రి అవార్డు కోసం

## పద్యకావ్యాలకు ఆహ్వానం



రచన సాహిత్య వేదిక (కడప) వారు 1982 నుండి ప్రతి ఏటా రాష్ట్రస్థాయిలో బహూకరిస్తూ వస్తున్న 'మహాకవి' డా౹౹ గడియారం వేంకట శేషశాస్త్రి అవార్డు ఎంపిక కోసం 2022, 2023, 2024 సంవత్సరాల్లో ప్రథమ ముద్రణ పొందిన పద్యకావ్యాలను పంపవలసిందిగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పద్యకవులను కోరుతున్నాం. కావ్యం ఒకే కవి రచించినదై ఉండాలి. ఖండకావ్యం కూడా పంపవచ్చు. అవార్డుకు ఎంపిక అయిన కావ్యకర్తకు రూ.10,000/– నగదు, ప్రశంసాపత్రం అందజేయబడుతుంది. కావ్యాలు 3 ప్రతులు – డా౹౹ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, కార్యదర్శి, రచన సాహిత్య వేదిక, 1/2349–1, 'కృష్ణవేణీ సదన్', హౌసింగ్‌బోర్డు కాలనీ, కడప – 516004 అనే చిరునామాకు 30.8.2025 లోగా చేరునట్లుగా పంపాలని డా౹౹ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి కోరారు. సంప్రదించాల్సిన సెల్ నం. 9966624276

## పుస్తకాల తోటలో (44)

**డా: అమ్మిన @ 77298 83223**



సాధారణ బాలసాహిత్యానికి చేయి తిరిగిన బాలసాహితీ వేత్తలు రాసిన దానికి బోలెడు తేడా ఉంటుంది, అందుకే ప్రౌఢ సాహితీవేత్తలు సైతం మంచి బాలసాహిత్యం అందించడానికి తరచూ వారి కలాలను బాల సాహిత్యం వైపు నడిపించాలి అన్న ఆలోచనకు కట్టుబడి రాసిన బాలల కథా సంపుటి "గోడలకు చెవులుంటాయి" సీనియర్ రచయిత సహృదయ సాహితీవేత్త ప్రతాప వెంకట సుబ్బారాయుడు వ్రాసిన ఈ 25 కథలు భావి పౌరులు మనోవికాస చైతన్యానికి ఎంతగానో ఉపయోగపడతాయి, రహస్యాలు రహస్యాలు గానే కాపాడాలి అనే నీతిని వివరిస్తూ కైవల్యపురం మహారాజు శ్రీనివాస వర్మ తన అంతరంగికుడిని నియమించుకోవడంలో ఎలాంటి జాగ్రత్తలు వహించాడు, తెలిపిన యుక్తి ప్రధాన కథ "గోడలకు చెవులుంటాయి"

నేటితరం అన్ని విధాల రచయితలు విధిగా ఆచరణ పూర్వకంగా చదివి తెలుసుకోవలసిన చక్కని కథ "అనామకుడి రచన" తో పాటు తృప్తిని మించిన సౌఖ్యం లేదని నిరూపించిన నిండైన సందేశాత్మక కథ "పావురం మాట... చిలుక కోకిల లకుఊరట" వరకు సాగిన ఈ సందేశాత్మక కథల సమాహారం చదువరులందరికీ చక్కని సంతృప్తి పంచుతుంది. చెప్పుడు మాటల ద్వారా ఎలాంటి అనర్థాలు వస్తాయి వివరిస్తూ నిజమైన స్నేహానికి నమ్మకం ఎంతగా సహకరిస్తుందో సామరస్యంగా చెప్పిన మరో మంచి కథ "చెప్పుడు మాటలు", చేయూత అనే మంచి గుణం మనిషిని మరింత గొప్పగా చేస్తుంది అనే అక్షరసత్యం చాటిన గొప్ప కథ "మానవత్వం",

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులు తోటి అధ్యాపకులు మానవతా గుణం ఎంతవరకు ఉందో తెలుసుకోవడానికి చేసిన పని ద్వారా ఎలాంటి ఫలితం చూశారు చివరకు తన లక్ష్య సాధన ఎలా ముగిసింది? తెలుసుకోవాలి అంటే "మానవత్వం" కథ విధిగా ప్రతి ఒక్కరు చదివి తీరాలి, ఆబాల గోపాలానికి ఇష్టమైన, ఆసక్తిదాయకమైన మరో మంచి కథ "తెల్ల ఏనుగు"విద్య అంటే చదవడం రాయడమే కాదు విజ్ఞానాత్మకంగా ఆలోచించడం, క్షేత్ర పర్యటనలు ద్వారా ప్రత్యక్ష పరిజ్ఞానం ఎలా సాధించవచ్చు విపులంగా చెప్పబడ్డ ఈ కథకు "తెల్ల ఏనుగు"అనే పేరు ఎందుకు పెట్టారు? తెలియాలి అంటే ఈ కథను చదవాలి.వయసుతో సంబంధం లేకుండా అల్లరి తెచ్చే ఆగచాట్లు నష్టాలు, కష్టాలు గురించి వివరించిన అల్లరి కోతి, నేటి ఆధునిక బాల్యానికి దగ్గరగా ఆలోచించి వ్రాసిన మంచి కథ "దొంగను పట్టించిన సెల్ ఫోన్" విద్య యొక్క అసలు రూపం 'నిగ్రహం' అని తెలుపుతూ గురువు మాటల మీద నమ్మకంతో నిగ్రహం సాయంగా ఎలాంటి విద్యనైనా సాధించవచ్చు అనే నిండు నిజాన్ని ఆవిష్కరించిన కథ "అర్హులు" నేటితరం విద్యార్థులు ఎంతమంది చదువుకోవడానికి అర్హత కలిగి ఉన్నారు. ఈ కథ చదివి అంచనా వేయవచ్చు. మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా చెప్పుడు మాటలు చెవికి ఎక్కకుండా ఉన్నంతకాలం, స్నేహం కలకాలం నిలుస్తుంది అనే వాస్తవం తెలియజేస్తూ చెప్పిన అద్భుతమైన కథ "స్నేహం" వాస్తవాన్ని వాస్తవంగా చెప్పే ధైర్య గుణం అందరికీ అనబడాలి అప్పుడే సమాజంలో జరిగే అక్రమాలకు అంతం ఉంటుంది అంతేగాని నాకెందుకులే, నాది కాదు కదా నష్టం, అని స్వార్థ బుద్ధితో ఆలోచిస్తే సమాజంలో జరిగే అక్రమాలకు అదుపే ఉండదు అని హెచ్చరికతో కూడిన వాస్తవ సందేశం అందించిన విలువైన కథ "ధైర్యే సాహసే లక్ష్మి", ఇలా అన్ని కథలు అరటిపండు ఒలిచిపెట్టిన చందంగా చిన్నారులకు అర్థం కావడంతోపాటు... ప్రముఖ కొంటె గీతల బ్రహ్మ గోపాలకృష్ణ గారు అందించిన కథా చిత్రాలు కథలకు మరింత వివరణ విలువ పెంచే విధంగా ఉన్నాయి, కథలో పిల్లలు ఆశించే ఆసక్తిని రచయిత కథ నడిపే తీరులో అందించినట్టే, పేర్లు పెట్టడంలో కూడా శ్రద్ధ వహించి ఉంటే మరి కాస్త బాగుండును, ఏది ఏమైనా బుల్లి బుల్లి కథల గుండా బోలెడు బోలెడు విజ్ఞాన వినోదాలు పంచిన పి.వి. సుబ్బారాయుడు అభినందనీయుడు.

**"గోడలకు చెవులుంటాయి"(పిల్లల కథలు) పేజీలు: 86, ధర: 200/– రూ, ప్రతులకు: రచయిత సెల్:–9393981918.**

## ఆలోచన

నీ ఆలోచన నీకు మిత్రుడు
నీ ఆలోచన నీకు శత్రువు
నీ ఆలోచన నీకు మంచి – చెడు
నీ ఆలోచన నీకు అమృతం – విషం
నీ ఆలోచన నీకు ఆడంబరం – అహంకారం
నీ ఆలోచనే నీకు సమస్తం
వీలుంటే ఆలోచనను పరిశీలించు
విజ్ఞానం ఉంటే ఆలోచనను పరిశోధించు
జ్ఞానివైతే ఆలోచన పుట్టుకను తెలుసుకో
తెలుసుకుంటే అవుతుంది సమస్తం ప్రేమమయం
ప్రేమే సమస్త లోకానికి జీవన మార్గం

**చల్లా.రమేష్ కుమార్**
**8431697653**

## అతడు -ఆమె



ముఖమంతా సెగలైనా
లోపల భీకర వర్షం..

బొట్టు చప్పుడు లేకుండా
భారీ వరద ఊపిరిని తాకేలా...

దారుల్ని మింగేసిన నదిపై
చినుకు ఈతను చూస్తుంటే

ఏ క్షణంలో ఏ పదం
పెదవులను పగులగొట్టుకుని

ముక్కలవుతుందో
లోపలి నిజం అనిపిస్తుంది.

ఎన్నో యేళ్ళగా
గేట్లు తెరవని ఆనకట్టలా అతడు.

ఒళ్ళంతా నెర్రెలుబారి
విశాలమైన బీడులా ఆమె.

**చందలూరి నారాయణరావు**
**9704437247**

## 9 వ జాతీయ స్థాయి కథల పోటీ

బండికల్లు వెంకటేశ్వర్లు ఫౌండేషన్‌లి వారి 9వ జాతీయస్థాయికథల పోటీ నిబంధనలు :

1) కథ నిడివి చేతివ్రాతలో 5 పేజీలు, డి.టి.పిలో 4 (ఏ4 సైజ్ ) పేజీలకు మించరాదు.
2) రచయిత పేరు, చిరునామా, హామీపత్రం లో మాత్రమే వ్రాయాలి.
3) కథల్లో కుటుంబ వ్యవస్థ, నైతిక విలువలు, సామాజిక అంశాలు ప్రతిబింబించాలి.
4) 6 కథలకు రూ. 2,500/- చొప్పున నగదు బహుమతి
5) బహుమతి పొందిన కథలు,విశాఖ సంస్కృతిలో ప్రచురింపబడతాయి.
6) కథలు చేరవలసిన చివరి తేది : 25-8-2025.

చిరునామా : బండికల్లు జమదగ్ని, ఫ్లాట్ నెంబరు 402, హిమజ టవర్స్, 3/10 బ్రాడీపేట, గుంటూరు – 522002.
ఈ–మెయిల్ : bjmarkandeyulu@gmail.com
సెల్ : 9848264742

## శివేగారి దేవమ్మ నవలా పురస్కారం



కె.వి. మేఘనాథ్ పలమనేరు అవార్డు వ్యవస్థాపకులు గా 6వ శివేగారి దేవమ్మ నవలా పురస్కారం 2024 సంవత్సరానికిగాను మారుతీ పౌరోహితం రచించిన ప్రణయ హంపీ నవల ఎంపికైంది. ఈ పోటీకి మొత్తం 29 మంది రచయితలు వారి నవలలు పంపించారు. న్యాయనిర్ణేత లుగా డా. వి.ఆర్. రాసాని, ప్రసేన్ బెల్లంకొండ వ్యవహరించారు. తిరుపతిలో త్వరలో జరగబోవు కార్యక్రమంలో రచయితకు 10,000/– నగదుతో పాటు పురస్కార ప్రదానం జరుగుతుంది.

## ఇసుజులో 58.96% వాటా దక్కించుకున్న మహీంద్రా & మహీంద్రా

ముంబై ఏప్రిల్ 2025 నాటి వాటా కొనుగోలు ఒప్పందాల ప్రకారం మహీంద్రా & మహీంద్రా లిమిటెడ్ జపాన్‌లోని సుమిటోమో కార్పొరేషన్ మరియు జపాన్‌లోని ఇసుజు మోటార్స్ లిమిటెడ్ నుండి ఎస్ఎంఎల్ ఇసుజు లిమిటెడ్ లో 58.96% వాటాను కొనుగోలు చేసింది. లావాదేవీలో భాగంగా, సెబీటేకోవర్ నిబంధనలకు అనుగుణంగా స్ఎంఎల్ అర్హత కలిగిన పబ్లిక్ వాటాదారుల నుండి 26% వరకు వాటాను కొనుగోలు చేయడానికి మహీంద్రా & మహీంద్రా లిమిటెడ్ తప్పనిసరి ఓపెన్ ఆఫర్‌ను కూడా ప్రారంభిస్తుంది.

పైన పేర్కొన్న దాని ఫలితంగా, స్ఎంఎల్ డైరెక్టర్ల బోర్డు పునర్నిర్మించబడింది. స్ఎంఎల్ డైరెక్టర్ల బోర్డు ఆగస్టు 3, 2025 నుండి అమలులోకి వచ్చేలా స్ఎంఎల్ ఇసుజు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఏరోస్పేస్ %డ% డిఫెన్స్, ట్రక్స్, బస్సులు & సిఈ – మహీంద్రా గ్రూప్ అధ్యక్షుడు వినోద్ సహాయ్‌ను నియమించింది. డాక్టర్ వెంకట్ శ్రీనివాస్ ఆగస్టు 01, 2025 నుండి అమలులోకి వచ్చేలా స్ఎంఎల్ ఇసుజు లిమిటెడ్ యొక్క ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు.



### మార్కోలైన్స్‌కు ₹30.39 కోట్లు పనుల ఆదేశాలు

Markolines®

హైదరాబాద్‌లో ప్రధానంగా కేంద్రంగా ఉన్న మార్కోలైన్స్ పేవ్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ సంస్థకు ₹30.39 కోట్ల విలువైన నాలుగు పనుల ఆదేశాలు లభించాయి. ఈ ప్రాజెక్టులలో టెలంగానాలో ఎన్హెచ్–44 రోడ్డుకు మైక్రో–సర్ఫేసింగ్ పనులు, పూణే మునిసిపల్ కార్పొరేషన్ నుండి రోడ్ల ప్రివెంటివ్ మెయింటెనెన్స్ పనులు మరియు మలాడ్‌లో ఎన్సీసీ లిమిటెడ్ నుండి ఫైలింగ్ వర్క్స్ ఉన్నాయి.

సంస్థ అధినేత శ్రీ సంజయ్ పాటిల్ మాట్లాడుతూ, ఈ ఆదేశాలు తమ నైపుణ్యాలపై వినియోగదారుల నమ్మకాన్ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. ఆర్థిక అధికారి శ్రీ విజయ్ ఒస్వాల్ మాట్లాడుతూ, దేశీయ మౌలిక సదు–పాయాల రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సంస్థ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటుందని, తద్వారా రాబోయే త్రైమాసికాల్లో ఆదాయాన్ని పెంచగలమని విశ్వాసం వ్యక్తం చేశారు.

### మారుతి సుజుకి నికర లాభం 1.7% పెరుగుదల




న్యూఢిల్లీ: మార్చి–జూన్ (2025–26) త్రైమాసికానికి మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. దేశీయంగా వాహనాల డిమాండ్ మందగించడంతో 4.5% విక్రయల తగ్గుదల కనిపించినా, ఎగుమతుల్లో 37.4% పెరుగుదలతో మొత్తం 1.1% అమ్మకాల వృద్ధిని కంపెనీ సాధించింది. మొత్తం 5,27,861 వాహనాలు విక్రయించగా, అందులో 4,30,889 యూనిట్లు దేశీయ అమ్మకాలు కాగా, 96,972 యూనిట్లు ఎగుమతులుగా ఉన్నాయి. ఈ త్రైమాసికంలో కంపెనీ నికర విక్రయాలు ₹36,624.7 కోట్లు కాగా, గత ఏడాది ఇదే కాలంలో అది ₹33,875.3 కోట్లు. నికర లాభం గత ఏడాది ₹3,649.9 కోట్లతో పోలిస్తే ఈసారి ₹3,711.7 కోట్లకు పెరిగి 1.7% వృద్ధి చూపించింది.

### హెక్సావేర్‌కి శాంతను బరువా కీలక నియామకం



హెక్సావేర్ టెక్నాలజీస్ తన ఆరోగ్య, జీవ శాస్త్రాలు మరియు ఇన్సూరెన్స్ విభాగాల గ్లోబల్ హెడ్‌గా శాంతను బరువాను నియమించింది. న్యూజెర్సీ కార్యాలయం కేంద్రంగా పని చేయనున్న శాంతను, ఈ విభాగాల వ్యూహాత్మక వృద్ధికి, క్లయింట్ విజయాలకు నాయకత్వం వహించనున్నారు. హెచ్‌సీఎల్‌టెక్‌లో హెల్త్‌కేర్ విభాగానికి ముందుగా నాయకత్వం వహించిన ఆయనకు 25 సంవత్సరాల పైగా అనుభవం ఉంది. ఏఐ ఆధారిత పరిష్కారాలు ఆరోగ్యరంగాన్ని మలుచుకుంటున్న సమయంలో శాంతను నేతృత్వం కంపెనీ అభివృద్ధికి కీలకం కానుంది. సిఇఒ ఆర్ శ్రీకృష్ణ ఈ నియామకాన్ని స్వాగతిస్తూ, ఆయన మౌలికతపై అవగాహన సంస్థను తదుపరి డిజిటల్ ఆరోగ్య దశకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. శాంతను, హెక్సావేర్ సంకల్పాన్ని కొనియాడుతూ, ఈ రంగంలో తన నేతృత్వం వృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు.

### మహీంద్రా జూలైలో 26% వృద్ధి సాధన



మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్, జూలై 2025లో మొత్తం 83,691 వాహనాలు విక్రయించి 26% వృద్ధిని సాధించింది. ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో సంస్థ 49,871 యూనిట్లు దేశీయంగా విక్రయించి 20% వృద్ధిని నమోదు చేసింది. దీనికి కొత్తగా విడుదలైన జువి 3 ఎక్స్ఒ 'ఆర్ఈ విఎక్స్'సిరీస్, %దీజు% 6, ఎక్స్ఈవీ 9ఇ మోడళ్ల డెలివరీలు కూడా సహకరించాయి. వాణిజ్య వాహనాల విభాగంలో ఎల్‌సివి 2 టన్%–%3.5 టన్ విభాగంలో 12%, ఎల్‌సివి ౧3.5 టన్ఎంహెచ్‌సివి లో 20% వృద్ధి నమోదైంది. 3 వీలర్లలో 164% పెరుగుదల కనిపించింది. ఎగుమతుల్లో కూడా 83% వృద్ధి సాధించి, మొ–త్తం 2,774 వాహనాలు జూలైలో విదేశాలకు పంపినట్లు కంపెనీ వెల్లడించింది.

### ఫెయిర్‌ఫీల్డ్ మేరియట్ జైపూర్‌లో కొత్త హెూటల్




జైపూర్‌లోని టోంక్ రోడ్ వద్ద కొత్తగా ప్రారంభమైన ఫెయిర్‌ఫీల్డ్ బై మేరియట్ హెూటల్, ఆధునిక సౌకర్యాలతో కూడిన సరళమైన డిజైన్‌తత్వాన్ని కలిగిన విశ్రాంతికి అద్భుతమైన గమ్యంగా మారింది. 115 విస్తృతమైన గదులు, వేడి ఆతిథ్యంతో కూడిన విస్టా 20 రెస్టారెంట్, ఫిట్‌నెస్ సెంటర్ మరియు 3,000 చదరపు అడుగుల బాల్‌రూమ్ వంటి సౌకర్యాలు కలిగి ఉంది. ఇది జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 6 కిలోమీటర్లు, రైల్వే స్టేషన్‌కు 8 కిలోమీటర్ల దూరంలో ఉంది. మేరియట్ ఇంటర్నేషనల్ యొక్క సౌత్ ఆసియా వైస్ ప్రెసిడెంట్ రంజు అలెక్స్, భారత్‌లో ఫెయిర్‌ఫీల్డ్ బ్రాండ్ వేగంగా విస్తరిస్తోందని పేర్కొన్నారు. హెూటల్ మేనేజర్ గౌతమ్ ఛాబ్రా మాట్లాడుతూ, వ్యాపార ప్రయాణాలు, పెళ్లిళ్లు లేదా జైపూర్ సంస్కృతి అన్వేషించడానికి వచ్చినవారికి ఇది అనువైన ఎంపికగా నిలుస్తుందన్నారు.

### ఫోన్పే 'ఆఫ్లైన్ పార్ట్‌నర్ ప్రోగ్రాం' ప్రారంభం

ఫోన్పే దేశవ్యాప్తంగా మర్చంట్ వ్యవస్థను బలపరిచే ఉద్దేశ్యంతో 'ఆఫ్లైన్ పార్ట్‌నర్ ప్రోగ్రాం'ను ప్రారంభించింది. ఈ ప్రోగ్రామ్ ద్వారా పి.ఓ.ఎస్. బిల్లింగ్ సాఫ్ట్‌వేర్, ఈఆర్పీ సిస్టమ్స్, వెండింగ్ మెషీన్లు, సెల్ఫ్–సర్వింగ్ కియోస్క్‌ల వంటి సేవలందించే భాగస్వాములు తమ కస్టమర్లకు ఫోన్పే ఇంటిగ్రేటెడ్ పేమెంట్ సొల్యూషన్‌లను సిఫార్సు చేయవచ్చు. దీని ద్వారా వారు కస్టమైజ్డ్ కమీషన్లు సంపాదించగలుగుతారు. ఇంటిగ్రేటెడ్ పి.ఓ.ఎస్. పరికరాలు, ప్రతి లావాదేవీకి డైనమిక్ క్యూఆర్ కోడ్లు, ఎస్ఎంఎస్ ద్వారా కలెక్షన్ల కోసం పేమెంట్ లింకులు వంటి పరిష్కారాలతో మర్చంట్లు గంటల వ్యవధిలోనే లైవ్ కావచ్చు.

## కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన గోద్రెజ్ ప్రాపర్టీస్ ఆర్థిక ఫలితాలు

ముంబై: దేశీ రియల్ ఎస్టేట్ దిగ్గజం గోద్రెజ్ ప్రాపర్టీస్ లిమిటెడ్ (జీపీఎల్), 2025 జూన్ 30తో ముగిసిన తొలి త్రైమాసికానికి సంబంధిం చిన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది.

2026 ఆర్థిక ఏడాది తొలి త్రైమాసికం లో 6.17 మిలియన్ చ.అ. విస్తీర్ణంలో 4,231 గృహాలు విక్రయించబడ్డాయి. వీటి బుకింగ్ విలువ రూ. 7,082 కోట్లు. వార్షికంగా 18 శాతం తగ్గగా, 2ఏళ్ల ప్రాతిపదికన వార్షిక వృద్ధి 77 శాతంగా నమోదైంది. జీపీఎల్ రూ. 5,000 కోట్లకు పైగా బుకింగ్ విలువను సాధించడం ఇది వరుసగా 8వ త్రైమాసికం. పలు కొత్త ప్రాజెక్టులకు పటిష్టమైన డిమాండ్ నెలకొనడమనేది 2026 ఆర్థిక ఏడాది తొలి త్రైమాసికం లో బుకింగ్ విలువ పెరిగేందుకు దోహదపడింది. బెంగళూరులోని గోద్రెజ్ ఎంఎస్ఆర్ సిటీ రూ. 2,426 కోట్ల బుకింగ్ వేల్యూ సాధించింది. అలాగే, గ్రేటర్ నోయిడాలోని గోద్రెజ్ మెజెస్టీ ప్రాజెక్టు రూ. 925 కోట్లు, బెంగళూరులోని గోద్రెజ్ టియారా ప్రాజెక్టు రూ. 470 కోట్ల బుకింగ్ వేల్యూ నమోదు చేశాయి. రూ. 3,000 కోట్లతో బెంగళూరు అత్యధిక వాటా కలిగి ఉండగా, రూ. 1,600 కోట్ల పైగా వాటాతో ఎంఎంఆర్, ఎన్‌సీఆర్ ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. తొలి త్రైమాసికంలో 4 నగరాల వ్యాప్తంగా 6 కొత్త ప్రాజెక్టులు, ఫేజ్‌లు ప్రారంభించబడ్డాయి. వీటి విక్రయాల విలువ రూ. 8,500 కోట్లుగా ఉంటుంది. సంస్థ ఎండీ, సీఈవో గౌరవ్ పాండే, కన్‌స్ట్రక్షన్ టైమ్స్ బిఏఎం అవార్డ్స్‌కి సంబంధించి సీఈవో ఆఫ్ ది ఇయర్ పురస్కారా న్ని అందుకున్నారు "బుకింగ్స్, క్యాష్‌ఫ్లోస్, ఆదాయాలపరంగా గోద్రెజ్ ప్రాపర్టీస్‌కి ఇది మరో పటిష్టమైన క్వార్టర్. భారత్‌లోని రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ రంగం గత నాలుగేళ్లుగా పటిష్టంగా ఉంది. వచ్చే మరికొన్నేళ్ల పాటు ఈ పరిశ్రమ మరిన్ని అవకాశాలు కల్పించడాన్ని కొనసాగిస్తుందని మేము విశ్వసిస్తున్నాం. 2023 ఆర్థిక సంవత్సరం నుంచి, భవిష్యత్తులో దాదాపు రూ. 90,000 కోట్ల బుకింగ్ విలువ చేసే ప్రాజెక్టులను జోడించాం. మా బుకింగ్స్‌ను, అలాగే ఆదాయాలను పెంచుకునేందుకు ఇది చక్కని అవకాశం కల్పించగలదు. పటిష్టమైన లాంచ్ పైప్‌లైన్, బ్యాలెన్స్ షీట్, మెరుగైన డిమాండ్ కారణంగా నిర్వహణకు సంబంధించిన అన్ని పరామితులవ్యాప్తంగా మా గైడెన్స్‌ను సాధించే దిశగా ముందుకెళ్తున్నాం" అని గోద్రెజ్ ప్రాపర్టీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ పిరోజ్‌షా గోద్రెజ్ తెలిపారు.

## సెబీకి డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసిన అసెట్ రీకన్‌స్ట్రక్షన్




అసెట్ రీకన్‌స్ట్రక్షన్ పరిశ్రమలో అగ్రగామి, భారత్‌లో నెలకొల్పిన తొలి ఏఆర్‌సీ అయిన అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)కి సంబంధించిన ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. ఐపీవోలో భాగంగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) కింద 10,54,63,892 షేర్లు విక్రయించబడతాయి. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 10గా ఉంటుంది. ఓఎఫ్ఎస్ కింద ఎవెన్యూ ఇండియా రిసర్జెన్స్ 6,87,39,034 షేర్లను, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1,94,45,000 షేర్లు, లేథ్ ఇన్వెస్ట్‌మెంట్ 1,62,44,858 షేర్లు, ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్ 10,35,000 షేర్లను విక్రయించనున్నాయి.

మేనేజ్‌మెంట్ ఫీజులు, ట్రస్టీషిప్ ఫీజు, పోర్ట్‌ఫోలియో రికవరీ ఫీజు, పెట్టుబడులపై ఆదాయం, రైట్ బ్యాక్స్ మొదలైన వాటి రూపంలో ఆదాయాన్ని ఆర్జిస్తోంది. కంపెనీ 12 రాష్ట్రాల్లో కార్యకలాపాలు సాగిస్తోంది. ఆర్సిల్‌ను ఎవెన్యూ ఇండియా రీసర్జెన్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రమోట్ చేస్తున్నాయి. ఈ సంస్థకు %వీతీ%. పల్లవ్ మోహాపాత్ర సీఈవో మరియు మేనేజింగ్ డైరెక్టరుగా, %వీతీ%. ఫణీంద్రనాథ్ కాకర్ల ప్రెసిడెంట్‌గా, %వీతీ%. ప్రమోద్ గుప్తా చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా ఉండగా, అక్విజిషన్స్ ఫర్ కార్పొరేట్, ఎస్ఎంఈ అండ్ అదర్ లోన్స్ హెడ్‌గా %వీతీ%. రజత్ అగర్వాల్, రిటైల్ లోన్స్ అక్విజిషన్స్ హెడ్‌గా %వీతీ%. అనూప్ సతీష్ మిట్టల్ వ్యవహరిస్తున్నారు.

## ఒప్పందం కుదుర్చుకున్న స్విగ్గీ - మెక్ డొనాల్డ్

జులై 24 నుండి ఆగస్ట్ 11 వరకు స్విగ్గీ యాప్ పై ప్రత్యేకంగా లభించే తమ ప్రోటీన్ ప్లస్ బర్గర్స్ శ్రేణిని విడుదల చేయడానికి మెక్ డొనాల్డ్ ఇండియా తో భాగస్వామం గురించి స్విగ్గీ లిమిటెడ్ భారతదేశపు ప్రముఖ ఆన్–డిమాండ్ కన్వీనియెన్స్ ప్లాట్ ఫాం, ఈ రోజు ప్రకటించింది. కస్టమర్లు స్విగ్గీ యాప్ యొక్క 'హై ప్రోటీన్' విభాగాన్ని సందర్శించడం ద్వారా ఈ ఆరోగ్యవంతమైన శ్రేణి నుండి తమకు ఇష్టమైన బర్గర్లను ఆర్డర్ చేయవచ్చు. ఈ శ్రేణి ముంబయి, బెంగళూరు, పూణె, హైదరాబాద్, చెన్నై, అహ్మదాబాద్, కొచ్చీ, వైజాగ్, సూరత్, మైసూర్ వంటి నగరాలు సహా పశ్చిమ మరియు దక్షిణ భారతదేశపు రాష్ట్రాల్లోని 58 నగరా ల్లో స్విగ్గీ యూజర్లకు అందుబాటులో ఉంటుంది. మెక్ డొనాల్డ్స్ వారి రియల్ ఫుడ్ రియల్ గుడ్ జర్నీలో భాగంగా, మెక్ డొనాల్డ్ ప్రోటీన్ ప్లస్ ను ప్రారంభించింది.

ఈ భాగస్వామం గురించి సిద్దార్ధ భకూ, ఛీఫ్ బిజినెస్ ఆఫీసర్, స్విగ్గీ ఫుడ్ మార్కెట్ ప్లేస్ ఇలా అన్నారు, "ఆన్ లైన్ లో మిల్లెట్ బన్ శ్రేణితో మెక్ డొనాల్డ్స్ ప్రోటీన్ ప్లస్ మరియు బర్గర్స్ విడుదల కోసం మేము ప్రత్యేకమైన ప్లాట్ ఫాంగా ఉండటానికి మేము గర్విస్తున్నాం. తమ ఆహారాల్లో ప్రోటీన్ ప్రాధాన్యత గురించి వినియోగదారులకు చైతన్యం కలిగిన కారణంగా, వారు తమకు ఇష్టమైన వస్తువులను వెంటనే వదిలేయరని మాకు తెలుసు. ఈ కొత్త శ్రేణి విడుదల అనేది వినియోగదారుల ప్రోటీన్ వినియోగాన్ని పెంచడానికి




తీసుకున్న ఒక చర్య మాత్రమే కాకుండా తమకు ఇష్టమైన బర్గర్ ను ఆనందించడానికి వారికి వీలు కల్పిస్తుంది. ఇది కేవలం ప్రారంభం మాత్రమే, మరియు భారతదేశపు వినియోగదారు కోసం మరింత అధికంగా ప్రోటీన్ ఉత్పత్తులను విడుదల చేయడానికి రాబోయే నెలల్లో మెక్ డొనాల్డ్స్ తో మేము భాగస్వాములుగా అవుతామని నేను ఖచ్చితంగా చెప్పగలను." అన్నారు.

## హైదరాబాద్‌కు వచ్చిన షీఎక్స్ పోర్ట్స్

హైదరాబాద్ : 'ఆస్పైర్ ఫర్ హర్' తమ ప్రతిష్టాత్మక 'షీఎక్స్ పోర్ట్స్'కార్యక్రమాన్ని తెలంగాణ ప్రధాన ఆవిష్కరణ కేంద్రమైన వీహబ్‌లో విజయవంతంగా నిర్వహించడంతో మహిళల ఆర్థిక సాధికారతకు తాజా కేంద్రంగా హైదరాబాద్ నగరం నిలిచింది. ఇప్పటికే ముంబై, బెంగళూరు, ఢిల్లీ, పూణే, అహ్మదాబాద్ మరియు చండీగఢ్‌లలో వందలాది మంది మహిళా వ్యవస్థాపకులను శక్తివంతం చేసే రీతిలో ప్రభావవంతమైన కార్యక్రమాలను నిర్వహించిన తర్వాత, ఏడవ విజయవంతమైన కార్యక్రమం గా ఇది నిలిచింది.

సీడ్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కలిగి ఉండటంతో పాటుగా బహుళ–కరెన్సీ ఖాతాలు మరియు సరిహద్దుల వెలుపల చెల్లింపు పరిష్కారాలను అందించే గ్లోబల్ పేమెంట్స్ లీడర్ పయోనీర్ మద్దతు ఉండటం చేత, మహిళా వ్యవస్థాపకులు తమ వ్యాపారాలను దేశీయ సరిహద్దులకు మించి తీసుకెళ్లడం సాధ్యమవుతుంది. హాజరైన వారికి ప్రపంచ వ్యాప్తంగా తమ కార్యక్రమాలను విస్తరించటానికి అవసరమైన జ్ఞానం , నెట్‌వర్క్‌లను ఈ కార్యక్రమం అందించింది.

ప్రపంచవ్యాప్తంగా వెళ్లడానికి, నిధులు పొందడానికి నిజంగా ఏమి అవసరమో అర్థం చేసుకోవడానికి అరవై మందికి పైగా ఉత్సాహవంతులైన మహిళా వ్యవస్థాపకులు సమావేశమయ్యారు. 100 గిగా వ్యవస్థాపకురాలు ప్రియాంక కామత్ మోడరేట్ చేసిన ఈ చర్చా కార్యక్రమంలో, ఏఐ యుగం కోసం సాస్ మోడళ్లను స్థానికీకరించడం, ఎగుమతి చేయగల ఏఐ వినియోగ కేసులను గుర్తించడం, సేవా ఆధారిత వ్యాపారాలను వ్యాప్తి చేయ డం మరియు భారతదేశం నుండి ప్రపంచ వ్యాప్తంగా విస్తరించే కంపెనీలను నిర్మించడం వంటి అంశాలను చర్చించారు. తమ లక్ష్యంలో స్పష్టత నుండి నియంత్రణ సంసిద్ధత, ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించే కథ



చెప్పడం వరకు పెట్టుబడిదారుడు "అవును" అని చెప్పడానికి ఏమి అవసరమో కూడా ఈ కార్యక్రమంలో చర్చించారు.

ఈ కార్యక్రమంలో అబైరో క్యాపిటల్‌కు చెందిన మాన్సి సేత్ మాట్లాడుతూ, "అబైరో వద్ద , మేము బలమైన వ్యాపారాల కోసం మాత్రమే చూడము, ముందుచూపు, పట్టుదల, తమ మార్కెట్ గురించి అచంచలమైన అవగాహన కలిగిన వ్యవస్థాపకుల కోసం చూస్తాము. షీఎక్స్‌పోర్ట్స్ వద్ద ఆ స్వరాలు, ముఖ్యంగా మహిళలు నడిపించేవి, కేవలం మాట్లాడవు, అవి నడిపిస్తాయి. ఇది కేవలం మూలధనం గురించి కాదు. ఇది మనమందరం నిర్మిస్తున్న భవిష్యత్తును సమర్థించడం గురించి.. " అని అన్నారు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్: 7.2 లక్షల యువతకు శిక్షణ

విజయవాడ : హెచ్‌సీజీ క్యాన్సర్ హాస్పిటల్ విజయవాడ ఒక వినూత్న చికిత్స విజయవంతంగా అందించింది. 54 ఏళ్ల వయస్సు గల మిస్. సుజాత (పేరు మార్చబడింది) ఇటీవల 2–3 నెలల క్రితం ప్రారంభ దశ బ్రెస్ట్ క్యాన్సర్‌కు గురయ్యారు. ఈ ఆధునిక చికిత్స విధానం Partial Breast Irradiation (PBI) " Respiratory Gatingతో కలిపి, సాధారణంగా అవసరమయ్యే 25 నుండి 30 సెషన్లను ఐదు సెషన్లకు తగ్గించి, అత్యంత క్లినికల్ ఖచ్చితత్వంతో సురక్షితంగా నిర్వహించబడింది.



ఈ చికిత్సను హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్, విజయవాడలో Radiation Oncologyసీనియర్ కన్సల్టెంట్ డా. కె. పి. రంగనాథ్ నేతృత్వంలో నిర్వహించారు. ఆమెను పూర్తిగా మూల్యాంకనం చేసిన తర్వాత, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకమైన చికిత్స ప్రణాళిక రూపొందించబడింది. సర్జికల్ ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ డా. గోపిచంద్, మెడికల్ ఆంకాలజిస్ట్ డా. ప్రియదర్శిని ఉన్నత స్థాయి బృందంగా కలిసి మిస్సు సుజాతకు ప్రతి దశలో ఖచ్చితమైన మరియు నిరంతర సంరక్షణ అందించారు.

"బ్రెస్ట్ క్యాన్సర్ సాధారణంగా 35–60 ఏళ్ల వయస్సు మధ్య వచ్చే అవకా శం ఎక్కువగా ఉంటుంది. ప్రారంభ దశ బ్రెస్ట్ క్యాన్సర్ కేసుల కోసం PBI ఒక స్థిరమైన పరిష్కారంగా కొనసాగుతోంది. మిస్ సుజాత చాలా ఆస్పత్రుల వద్ద అభిప్రాయాలు తెలుసుకొని, చివరికి మమ్మల్ని సం ప్రదించారు. ఆమె వైద్య పరిస్థితి, మరియు అధునాతన టెక్నాలజీ ఆధా రంగా, Partial Breast Irradiationను Respiratory Gatingతో కలిపిన ప్రోటోకాల్‌ను ఎంపిక చేశాం. ఇది అత్యంత ఖచ్చితమైన image-guided therapy అని డా. కె. పి. రంగనాథ్ చెప్పారు. "ఈ విధానంతో మేము ప్రభావిత ప్రాంతానికి అధిక మోతాదులో రేడియేషన్ ఇవ్వగలిగాము, చుట్టూ పక్కన అవయవాలను రక్షించగలిగాము. కేవలం ఐదు సెషన్లలోనే చికిత్స పూర్తవడంతో, ఆమె ప్రతిరోజూ ఇంటికి తిరిగి వెళ్లగలిగారు. సైడ్ ఎఫెక్ట్స్ తక్కువగా ఉండటంతో, ఆమె మంచి విధంగా దీన్ని తట్టుకొని చికిత్సను విజయవంతంగా పూర్తిచేశారు. ఇది మా అధునాతన ప్రణాళికా పటుత్వాన్ని చూపిస్తుంది," అని అన్నారు డా. రంగనాథ్.

## ఏఐ డేటా నిల్వ డిమాండ్ తీర్చేలా సీగేట్ 30 టిబిడ్రైవ్




న్యూఢిల్లీ, – మాస్–కెపాసిటీ డేటా నిల్వలో ప్రపంచ అగ్రగామి అయిన సీగేట్ టెక్నాలజీ హెూల్డింగ్స్ పిఎల్‌సి 30 టిఇ వరకు ఎక్సోస్ ఎంమరియు ఐరన్‌వోల్ఫ్ ప్రో హార్డ్ డ్రైవ్‌ల గ్లోబల్ ఛానల్ లభ్యతను ప్రకటించింది. సీగేట్ యొక్క మొజైక్3ం౯ ప్లాట్‌ఫామ్‌పై నిర్మించబడింది మరియు హీట్–అసిస్టెడ్ మాగ్నెటిక్ రికార్డింగ్ టెక్నాలజీ ద్వారా శక్తిని పొందుతుంది, ఈ డ్రైవ్‌లు సాంప్రదాయ ఎంటర్‌ప్రైజ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి అనుబంధంగా ఉన్న ఏఐ విస్తరణల పెరుగుదల ద్వారా నడిచే స్కేలబుల్, అధిక–పనితీరు గల నిల్వ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి రూపొందించబడ్డాయి. ఇప్పుడు ఒక మిలియన్ మొజైక్ హార్డ్ డ్రైవ్‌లు రవాణా చేయబడినందున, సీగేట్ కేవలం ఒక మైలురాయి కంటే ఎక్కువ చేరుకుంది – ఇది ఏ ని పురోగతి నిల్వ సాంకేతికత యొక్క బలం మరియు పరిపక్వతను నొక్కి చెప్పే నిర్వచించే క్షణాన్ని గుర్తించింది. "నేడు, ప్రపంచంలోని దాదాపు 90% డేటా కేవలం 10 దేశాలలోనే నిల్వ చేయబడింది. అయితే, దాదాపు 150 దేశాలు డేటా సార్వభౌమత్వ అవసరాలను స్వీకరించడంతో డేటా గ్రావిటీ నెట్‌వర్క్‌లను అంచుకు లాగుతోంది మరియు ఏఐ పనిభారాలు విస్తరిస్తూనే ఉన్నాయి. డేటాసెంటర్లు – ఆన్–ప్రేమ్, ప్రైవేట్ మరియు సావరిన్ – వారి యాజమాన్య డేటా విలువను అన్‌లాక్ చేయడానికి ఏఐ ని ఉపయోగిస్తున్నాయి" అని సీగేట్‌లోని ఎడ్జ్ స్టోరేజ్ అండ్ సర్వీసెస్ ఎస్ విపి మెలిస్సా బండా అన్నారు. "వేగంగా పెరుగుతున్న ఈ ధోరణులకు మద్దతు ఇవ్వడానికి, ఏఐ పనిభారాలకు శక్తినివ్వడానికి అవసరమైన సామర్థ్యం, సామర్థ్యం మరియు స్థితిస్థాపకతను అందించడానికి మా 30 టిబి డ్రైవ్‌లు రూపొందించబడ్డాయి." అఈన్నారు. "

### సంతూర్ రాయల్ సాండల్ - త్రిముఖ చందన శ్రద్ధతో వెలుగు




సంతూర్ రాయల్ సాండల్ తన తాజా త్రిపాటి చందన కిట్ ద్వారా చర్మ సంరక్షణలో కొత్త ఆవిష్కరణను తీసుకువచ్చింది. ఇందులో సబ్బు, ఫేస్ ప్యాక్, ఫేస్ సీరమ్ వంటి మూడు ఉత్పత్తులు ఒకే ప్యాకులో లభ్యమవుతున్నాయి. ఈ త్రిముఖ సంరక్షణ విధానం ద్వారా చర్మ వర్ణం మెరుగుపడటం, మచ్చలు తగ్గడం వంటి మార్పులు మొదటి వారంలోనే కనిపించడం క్లినికల్‌గా నిరూపితమైంది. ఈ ప్రారంభానికి తోడుగా, నటీమణి మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రలో నటించిన కొత్త టీవీ ప్రకటన విడుదలైంది. షూటింగ్ సెట్లో కెమెరా వెనుక ఆమె నిత్య చర్మ సంరక్షణా రహస్యం ఏంటో చూపిస్తుంది %–% సంతూర్ రాయల్ సాండల్ సబ్బు, సీరమ్, మరియు ఫేస్ ప్యాక్. ఇది ఆమె నిజమైన వైభవాన్ని, తేజస్సును ప్రతిబింబిస్తుంది. ప్రకటన ద్వారా, ఆమె ఒక నటిగా కాకుండా సాధారణ అమ్మాయిగా ఉన్న నిజమైన రూపాన్ని చూపిస్తారు. విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. ప్రసన్న రాయ్ మాట్లాడుతూ, నేటి యువతకు సరళమైన, సమర్థవంతమైన చర్మ సంరక్షణ అవసరమని, అలాంటి అవసరాలను తీర్చేందుకు ఈ త్రిపాటి చందన ప్యాక్ రూపొందించామని చెప్పారు. సాంప్రదాయ గుణాలను ఆధునికతతో కలిపిన ఈ ప్యాక్, ఆన్‌లైన్ మరియు రిటైల్ మార్కెట్లలో అందుబాటులో ఉంది.

### అజిలెంట్-టీఐఎఫ్ఆర్ కలిసి ఆరోగ్య పరిశోధనకు బలమిస్తాయి



ఆరోగ్య, పోషణ మరియు జీవక్రియల పరిశోధనలో ముందంజ వేయాలని లక్ష్యంగా అజిలెంట్ టెక్నాలజీస్ మరియు టాటా ఫండమెంటల్ రీసెర్చ్ సంస్థ (టీఐఎఫ్ఆర్) హైదరాబాద్ సంయుక్తంగా కొత్త కేంద్రమైన ఎజిలెంట్%–%టి.ఐ.ఎఫ్.ఆర్. సెంటర్ ఆఫ్ ట్రాన్స్లేషనల్ రీసెర్చ్ ను ప్రారంభించాయి. ఇది భారత ప్రభుత్వ మద్దతుతో నడుస్తున్న ఆరుండా (జీవక్రియ, అభివృద్ధి మరియు వృద్ధాప్యంపై అధునాతన పరిశోధన విభాగం) కార్యక్రమానికి తోడ్పడుతుంది. దీని ద్వారా జీవ శాస్త్రం మరియు క్లినికల్ అవగాహనల మధ్య అనుసంధానంతో డేటా ఆధారిత పరిష్కారాలు అభివృద్ధి చేయాలనే లక్ష్యం ఉంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా మాలిక్యూలర్ ప్రొఫైలింగ్, మెటబలొమిక్స్, సెల్యూలార్ బయోఎనర్జెటిక్స్ వంటి అనేక పరిశోధనా రంగాలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారు. ఈ ప్రాజెక్ట్ "నేషనల్ న్యూట్రిషన్ మిషన్"కు అనుసంధానంగా ఉండి, పోషకాహార, జీవక్రియల పరిశోధన సామర్థ్యాలను మరింత మెరుగుపరచనుంది. ఇది దేశీయ ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా పరిశోధనను ప్రోత్సహించే దిశగా ముఖ్యమైన అడుగుగా నిలవనుంది.

### ఐఎఫ్ఎటి ఢిల్లీ2026: ఉత్తర భారత్‌కు గ్రీన్ పునాదులు

IFAT Delhi

పర్యావరణ సాంకేతికత రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఐఎఫ్ఎటి ఢిల్లీ 2026 ఏప్రిల్ 22%–%24 తేదీల్లో ఢిల్లీలోని భారత్ మండపంలో జరగనుంది. ఈ ప్రదర్శన మెస్సే ముయెంచెన్ ఇండియా ఆధ్వర్యంలో ముంబయిలో విజయవంతంగా నిర్వహించిన 11 ఎడిషన్ల అనుభవంతో, ఉత్తర భారత పరిశ్రమలకు స్థిరమైన పర్యావరణ పరిష్కారాలను అందించాలనే లక్ష్యంతో మొదలవుతోంది. ఢిల్లీ పాలసీ, పరిపాలనా కేంద్రంగా ఉండటంతో ఈ వేదిక ప్రభుత్వ%–%ప్రైవేట్ భాగస్వామ్యాలకు బలమిచ్చే అవకాశంగా నిలుస్తుంది. వాటర్ ట్రీట్‌మెంట్, రీసైక్లింగ్, వేస్ట్ టు ఎనర్జీ, డీసెంట్రలైజ్డ్ వేస్ట్ వాటర్ పరిష్కారాల నుంచి సర్క్యులర్ కన్‌స్ట్రక్షన్ వరకు అనేక పరిష్కారాలు ప్రదర్శించబడతాయి. బయ్యర్%–%సెల్లర్ ఫోరం, టార్గెట్ చేసిన బిజినెస్ మీటింగ్‌లు, మల్టీ–ట్రాక్ కాన్ఫరెన్సులు ఈ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణలు. ఇన్ఫ్రా లీడర్స్, మున్సిపల్ అధికారులు, పాలసీ మేకర్లతో ప్రత్యక్ష భాగస్వామ్యాల వేదికగా ఐఎఫ్ఎటి ఢిల్లీ 2026 మారనుంది.

### షెఫ్లర్ ఇండియా సోషియల్ ఫెలోషిప్ ప్రారంభం

H.O.P.E.

షెఫ్లర్ ఇండియా తమ ఫ్లాగ్‌షిప్ సిఎస్ఆర్ కార్యక్రమం 'హెచ్ఓపీఈ'లో భాగంగా, యువ అభిమత పరిష్కారకుల కోసం నాలుగో సారి సోషల్ ఇన్నోవేటర్ ఫెలోషిప్ ప్రోగ్రామ్ 2025ను ప్రారంభించింది. 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు గల 10 మంది అభ్యర్థులు ఒక్కొక్కరు ₹1.75 లక్షల గ్రాంట్, ఐఐఎంఏ వెంచర్స్ ద్వారా 24 వారాల హైబ్రిడ్ మెంటార్షిప్, మరియు షెఫ్లర్ యొక్క ఇన్నోవేషన్ నెట్‌వర్క్‌లో భాగస్వామ్యం పొందగలుగుతారు. పర్యావరణ స్థిరత్వం, నవీకరణీయ శక్తి, కార్బన్ న్యూట్రాలిటీ, సర్క్యులర్ ఎకానమీ, ప్రకృతి వనరుల నిర్వహణ, మరియు సాంకేతికత ఆధారిత సామాజిక పరిష్కారాలపై పని చేస్తున్న అభ్యర్థులు ఈ ప్రోగ్రామ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. షార్ట్‌లిస్టింగ్‌లో టెలిఫోనిక్ ఇంటర్వ్యూలు, ఫైనల్ పిచ్ ప్రెజెంటేషన్ ఉంటుంది. దరఖాస్తులు జూలై 30 నుండి ఆగస్ట్ 30, 2025 వరకూ అందుబాటులో ఉంటాయి. దరఖాస్తు: బడ్డీ4స్టడీ లింక్.

### భారతీయులు పిజ్జా పైన రాజకీయాల కంటే ఎక్కువ ఆలోచిస్తారు




సెంటర్ ఫ్రెష్ మరియు యుగోవ్ కలిసి చేసిన 'ఇండియా ఓవర్ థింకింగ్ రిపోర్ట్' ప్రకారం, భారతీయుల 81% రోజుకు మూడు గంటలకి ఎక్కువ సమయం ఎక్కువ ఆలోచనలో గడుపుతున్నారు. ఆసక్తికరంగా, 61% మంది ప్రజలు రాష్ట్రీయ ఎన్నికల కంటే ఏమి ఆర్డర్ చేయాలో ఎక్కువ ఆలోచిస్తారని వెల్లడైంది. మెసేజ్ లో ఎమోజీ ఉపయోగం గురించి సుమారు 32% మంది 'తీవ్రమైనదా?' అని ఆలోచిస్తారు. ఈ అధ్యయనం భారతీయుల ఆహార ఎంపిక, డిజిటల్ జీవితం, సంబంధాలు, మరియు ఉద్యోగ సంబంధ విషయాలలో ఎక్కువ ఆలోచన కలగడం ఎలా ఉందో చూపిస్తుంది. అధిక సంఖ్యలో జనాలు గూగుల్, చాట్ జిపిటి వంటి టెక్నాలజీని వారి సందేహాలను తీర్చుకోవడానికి ఉపయోగిస్తున్నట్టు బయటపడింది. సెంటర్ ఫ్రెష్ మార్కెటింగ్ డైరెక్టర్ గుంజన్ ఖేతన్ ప్రకారం, "ఈ నివేదిక మన మానసిక క్లారిటీ అవసరంపై చర్చ మొదలుపెడుతుంది, మరియు సెంటర్ ఫ్రెష్ ఆలోచనల లూప్‌ను బ్రేక్ చేయడంలో సహాయపడుతుంది."

### టాటా మోటార్స్ జూలైలో 69,131 వాహనాలు విక్రయించింది




టాటా మోటార్స్ జూలై 2025లో మొత్తం 69,131 వాహనాలను విక్రయించి, గతేడాది జూలైతో పోలిస్తే 4% తగ్గుదల నమోదు చేసింది. కమర్షియల్ వాహన విభాగంలో 28,956 యూనిట్లు విక్రయించి 7% వృద్ధి సాధించగా, ప్యాసింజర్ వాహన విక్రయాలు 40,175 యూనిట్లుగా నమోదై 11% తగ్గాయి. ఇవి విభాగంలో మాత్రం కంపెనీ బలమైన ప్రదర్శనతో 7,124 యూనిట్లు విక్రయించి రికార్డు స్థాయిలో నెలవారీ అమ్మకాలు నమోదు చేసింది. హెవీ కమర్షియల్ వాహనాలు (హెచ్‌సివి) 4% వృద్ధి చూపగా, ఇంటర్మీడియట్ %డ% లైట్ ట్రక్స్ (ఐఎల్ఎంసివి) 17% పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలోనూ వృద్ధి కనిపించి, పివి ఎగుమతులు 186% పెరిగాయి. టాటా మోటార్స్‌కు ఇది జీరో ఎమిషన్ ప్రయాణంలో మరో మైలురాయి.

### హ్యుందాయ్ జూలైలో 60,073 వాహనాలు విక్రయించింది

హ్యుందాయ్ మోటార్స్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్) జూలై 2025లో మొత్తం 60,073 వాహనాలను విక్రయించింది, అందులో 43,973 యూనిట్లు దేశీయంగా మరియు 16,100 యూనిట్లు ఎగుమతులుగా ఉన్నాయి. దేశీయ అమ్మకాలలో ఎస్‌యూవీ విభాగం 71.8% వాటా సాధించడం విశేషం, ఇది కంపెనీ ప్రారంభం నుంచి అత్యధికంగా నమోదు కాగా, ఇది ఎస్‌యూవీ డిమాండ్‌ను సూచిస్తోంది. హ్యుందాయ్ క్రెటా 10 ఏళ్ల విజయవంతమైన ప్రయాణాన్ని పూర్తి చేస్తూ 1.2 మిలియన్ కస్టమర్లకు చేరింది. కంపెనీ ప్రస్తుత ఆటో మార్కెట్ మాంద్యంలోనూ ఉత్సాహంగా ఉందని, రాబోయే పండుగ సీజన్ కోసం సరఫరా మరియు ఉత్పత్తులతో పూర్తిగా సిద్ధంగా ఉందని హ్యుందాయ్ తెలిపింది.




# నీట్-యూజీ 2025 ప్రశ్నా పత్రంలో తప్పిదాలు

● పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు!

ఢిల్లీ, ఆగస్టు 3: దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్ యూజీ 2025 పరీక్ష ప్రశ్నాపత్రంలో తీవ్రమైన తప్పిదాలు దొర్లాయంటూ సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. తాజాగా ఈ పిటీషన్లను విచారించిన జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ ఎఎస్ చందూర్కర్లతో కూడిన ధర్మాసనం విచారణకు స్వీకరించింది. విచారణ సమయంలో మూడు ప్రశ్నల్లోని తప్పుల వల్ల 13 మార్కుల వ్యత్యాసం వస్తోందని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ పరీక్ష ఇప్పటికే ముగిసిందని, ఫలితాలు వెలువడ్డాయని, కౌన్సెలింగ్ ప్రక్రియ కూడా దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయని ధర్మాసనం పేర్కొంది. దీంతో సుప్రీంకోర్టు పిటిషన్లను తిరస్కరించింది. విచారణ సమయంలో పిటిషనర్ తరఫున హాజరైన న్యాయవాదికి సంబంధిత హైకోర్టును సంప్రదించాలని ధర్మాసనం సూచించింది. 'మీరు దీన్ని ఉపసంహరించుకుని హైకోర్టుకు వెళ్లండి. మేము మీ వ్యాజ్యాన్ని ముగించాలనుకోవడం లేదు. ఈ మూడు ప్రశ్నలపై మూడు రోజుల్లో అభిప్రాయం చెప్పగల నిపుణుల బృందాన్ని నియమించుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. అయితే పిటిషనర్ తరపు న్యాయవాది సమాధానం ఇస్తూ.. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఎంబిబిఎస్ - బిడిఎస్ ఆయుష్ ఇతర సంబంధిత కోర్సులలో ప్రవేశాల కోసం నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్-అండర్ గ్రాడ్యుయేట్ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తుందని అన్నారు. అయితే ఈ పిటిషన్ను విచారించడానికి బెంచ్ సుముకత వ్యక్తం చేయకపోవడంతో పిటిషనర్ తరపు న్యాయవాది దానిని ఉపసంహరించుకున్నారు. పిటిషన్ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

# పహల్గాం ఉగ్రవాదులకు పిఓకెలో అంత్యక్రియలు

● "జనాజాఏ గైబ్" విధానంలో ఖననం ● పాక్ హస్తం మరోసారి బహిర్గతం!

హల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ హస్తం ఉందనే విషయం మరోసారి బహిర్గతమైంది. భారత్ చేపట్టిన ఆపరేషన్ మహాదేవ్లో హతమైన ముగ్గురు ఉగ్రవాదుల్లో ఒకడైన తాహిర్ హబీబ్ అలియాస్ అఫ్గానీకి పీవోకేలో "జనాజా ఏ గైబ్" విధానంలో అంత్యక్రియలు నిర్వహించడంతో ఇది తేటతెల్లం అయ్యింది. గతేడాది దక్షిణ కశ్మీర్లో జరిగిన ఎన్కౌంటర్లో భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్న ఫోన్ పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరులను పట్టించింది. ఆ ఫోన్లోని ఫోటోల ఆధారంగానే ఉగ్రవాదులను భద్రతాదళాలు గుర్తించాయి. అటు ఈ ముగ్గురు ముష్కరులు పాకిస్థాన్కు చెందినవారేననే కీలక ఆధారాలు బయటపడ్డాయి. వారిలో ఒకడే ఈ తాహిర్ హబీబ్ అలియాస్ అఫ్గానీ.

**ఉగ్రవాదులను పట్టిచ్చిన ఫోన్**

పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా కాల్పులు జరిపిన ఉగ్రవాదులను ఫోటోల ఆధారంగా గుర్తించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. గతేడాది దక్షిణ కశ్మీర్లో జరిగిన ఎన్కౌంటర్లో ఉగ్రవాదులకు సంబంధించిన ఒక ఫోన్ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్లో లష్కరే తయ్యిబా ఉగ్రసంస్థకు చెందిన ఉగ్రవాదుల ఫోటోలు ఉన్నాయి. అందులో పహల్గాంలో ఉగ్రదాడికి తెగబడిన సులేమాన్ అలియాస్ ఫైజల్ జట్ సహా హమ్జా అఫ్గానీ, జిబ్రాన్లు ఆయుధాలతో దిగిన ఫోటోలను అధికారులు గుర్తించారు. పహల్గాంలో ఉగ్రదాడి జరిపిన ఉగ్రవాదులను గుర్తించేందుకు ప్రత్యక్ష సాక్షులకు సదరు ఫోటోలను చూపించి ముష్కరులు వారే అని నిర్ధారించుకున్నారు. వెంటనే ఉగ్రవాదులను మట్టు బెట్టేందుకు భద్రతాదళాలు భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. దాదాపు దాచిగామ్ అటవీప్రాంతం మొత్తాన్ని జల్లడపట్టారు. ఉగ్రవాదులు లాంగ్రేంజ్ వైర్లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థను వినియోగిస్తున్నారని తెలుసుకున్న అధికారులు ఆ సిగ్నల్ వ్యవస్థ ద్వారా ముష్కరులు నక్కిన ప్రాంతాన్ని గుర్తించారు. దాచిగామ్ అడవిలోనే ఉగ్రవాదులు ఉన్నట్లు నిఘావర్గాల ద్వారా కూడా నిర్ధారించుకున్నారు. ఇందుకోసం ఇంటిలిజెన్స్ బ్యూరో అహర్నిషలు శ్రమించినట్లు అధికారవర్గాలు పేర్కొన్నాయి. ఉగ్రవాదుల నక్కిన ప్రదేశానికి భద్రతాదళాలు వెళ్లగా పలుమార్లు ముష్కరులు తప్పించుకున్నారు. ఆపరేషన్ మహదేవ్తో పక్క ప్రణాళికలతో జులై 28న ఉగ్రవాదులను భద్రతాదళాలు మట్టుబెట్టాయి.

**వారంతా పాక్ ఉగ్రవాదులే!**

పహల్గాంలో ఉగ్రదాడి తెగబడిన ముగ్గురు ముష్కరులు పాకిస్థాన్కు చెందినవారేనని అధికారవర్గాలు పేర్కొన్నాయి. ఇందుకు సంబంధించి తిరుగులేని ఆధారాలు బయట పడ్డాయి. ఆపరేషన్ మహాదేవ్లో హతమైన ముగ్గురు ఉగ్రవాదుల్లో ఒకడైన తాహిర్ హబీబ్ అలియాస్ అఫ్గానీకి పాక్ ఆక్రమిత కశ్మీర్-పీవోకేలో "జనాజా ఏ గైబ్" విధానంలో అంత్యక్రియలు నిర్వహించారు. చనిపోయిన వ్యక్తి మృతదేహం అందుబాటులో లేకపోతే ఈ విధానంలో అంతిమ సంస్కారాలు నిర్వహిస్తారు. ఈ



కార్యక్రమంలో రావల్ కోట్ ఖైగలాలో పెద్దలు పాల్గొన్నట్లు ఉన్న వీడియోలను ఓ టెలిగ్రామ్ ఛానెల్లో పోస్టు చేశారు. ఆ సమయంలో స్థానిక లష్కరే కమాండర్ రిజ్వాన్ హనీఫ్, ఇతరసభ్యులు కూడా దానిలో భాగం కావాలని ప్రయత్నించారు. కానీ, తాహిర్ కుటుంబం వారిని అంత్యక్రియలకు హాజరుకాకుండా అడ్డుకొన్నారు. ఆ సమయంలో ఘర్షణ చోటు చేసుకొంది. స్థానికులను ఉగ్రవాదులు తమ ఆయుధాలతో భయపెట్టారు. దీంతో వారు ఆందోళనకు దిగారు.

**ముడేళ్ల క్రితమే చొరబడ్డారు**

మూడేళ్ల క్రితం పాక్ నుంచి 20 నుంచి 25మంది ఉగ్రవాదులు భారత్లోకి అక్రమంగా చొరబడ్డారని నిఘావర్గాలు వెల్లడించాయి. 2024లో వారు 2 గ్రూప్లు విడిపోయారని, అందులో ఒక గ్రూప్నకు పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ సులేమాన్ నాయకత్వం వహించినట్లు వివరించాయి. మరో గ్రూప్నకు ముసా అనే ముష్కరుడు నాయకత్వం వహించాడని తెలిపాయి. ఈ రెండు ఉగ్రవాద గ్రూప్ల చాలా సార్లు భద్రతాదళాలపై కాల్పులు జరిపినట్లు నిఘావర్గాలు పేర్కొన్నాయి.

# రష్యాలో మళ్లీ భూకంపం

● కమ్చట్కాలో కంపించిన భూమి ● బద్దలైన అగ్ని పర్వతం
● సునామీ వచ్చే అవకాశం ఉందని హెచ్చరిక



మాస్కో : రష్యాలో మరోసారి భూకంపం సంభవించింది. కురిల్ దీవులలో ఆదివారం సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్పై 7.0గా నమోదైంది. యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్, జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడించాయి. ఈ నేపథ్యంలో రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ పలు తీరప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలకు సంబంధించి వివరాలు తెలియరాలేదు. ఈ భూకంపం ధాటికి పలు నగరాల్లోని భవనాలు ఊగిపోయాయని, ప్రజలు భయభ్రాంతులకు గురై ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు రష్యా మీడియా పేర్కొంది. ఇటీవలే రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్పై దాని తీవ్రత 8.8గా నమోదైంది. ఈ భారీ భూప్రకంపనల ధాటికి రష్యా, జపాన్తో పాటు ఉత్తర పసిఫిక్లోని పలు దేశాల తీర ప్రాంతాలను సునామీ తాకింది. పసిఫిక్ ప్రాంతంలో 2011 తర్వాత ఇదే అత్యంత భారీ భూకంపమని నిపుణులు తెలిపారు. దాని ప్రభావంతోనే తాజాగా భూకంపం వచ్చినట్లు అధికారులు చెప్పారు. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని, కనుక ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బద్దలైన అగ్నిపర్వతం శనివారం అర్ధరాత్రి రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పంలోని క్రాషెన్నినికోవ్ అగ్నిపర్వతం బద్దలైనట్లు స్థానిక మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల సంభవించిన భారీ భూకంపం వల్ల దాదాపు 600 ఏళ్ల తర్వాత మొదటిసారి ఈ అగ్నిపర్వతం బద్దలైనట్లు రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో 6,000 మీటర్ల ఎత్తుకు బూడిద ఎగసిపడినట్లు వెల్లడించింది. అలాగే కమ్చట్కా ద్వీపకల్పంలోని అత్యంత చురుకైన అగ్నిపర్వతం క్ల్యూచెస్కీ కూడా బద్దలైంది.



# మునీర్ మిమ్మల్ని తప్పుదారి పట్టించాడు

చమురు నిల్వలు పాకిస్తా న్‌కు చెందినవి కావు

బలూచ్‌ః పాకిస్తాన్లోని సహజ వనరులపై జరుగుతున్న వాదనలను బలూచ్ నాయకుడు మీర్ యార్ బలూచ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ప్రాంతంలో ఉన్న విస్తారమైన చమురు, ఖనిజ నిల్వలు వాస్తవానికి పాకిస్తాన్కు కాదని, 'రిపబ్లిక్ ఆఫ్ బలూచిస్తాన్'కు చెందినవని ఆయన తెలిపారు. అధ్యక్షుడు ట్రంప్, అమెరికా ప్రభుత్వాన్ని పాకిస్తాన్ సైన్యం, ముఖ్యంగా ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ 'పూర్తిగా తప్పుదారి పట్టించారని' మీర్ యార్ బలూచ్ వెల్లడించాడు. పాకిస్తాన్ ఉగ్రవాదానికి ఆశ్రయం కల్పించే దేశంగా ఆయన అభివర్ణించారు. గత గురువారం ఎక్స్ లో తన ప్రకటనలో, మీర్ యార్ బలోచ్ ఈ ప్రాంతంలోని చమురు, ఖనిజ వనరుల గురించి ట్రంప్ చేసిన వాదనను బిగ్ మిస్టేక్ అని అభివర్ణించారు. ఈ వనరులు పంజాబ్లో లేవని, బలూచిస్తాన్లో ఉన్నాయని, వాటికి పాకిస్తాన్తో ఎటువంటి సంబంధం లేదని బలోచ్ స్పష్టం చేశాడు. మీర్ యార్ మాట్లాడుతూ.. 'ఈ ప్రాంతంలో అపారమైన చమురు, ఖనిజ నిల్వలు ఉన్నాయని మీరు నమ్మడం నిజమే, కానీ పాకిస్తాన్ సైన్యం, ముఖ్యంగా జనరల్ అసిమ్ మునీర్, అతని దౌత్య యంత్రాంగం మిమ్మల్ని తీవ్రంగా తప్పుదారి పట్టించిందని మీకు చెప్పడం ముఖ్యం. చమురు, సహజ వాయువు, రాగి, లిథియం, యురేనియం, అరుదైన భూమి ఖనిజాలు వంటి ఖనిజ నిల్వలు పంజాబ్లో కాకుండా బలూచిస్తాన్లో ఉన్నాయి. ఈ ప్రాంతం పాకిస్తాన్కు చెందినది కాదు, కానీ 1948లో పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించిన బలూచిస్తాన్ రిపబ్లిక్ కు చెందినది.' అని తెలిపాడు. ఇటీవల ట్రంప్ మాట్లాడుతూ.. అమెరికా, పాకిస్తాన్ సంయుక్తంగా పాకిస్తాన్లో 'భారీ చమురు నిల్వలను' అభివృద్ధి చేయడానికి ఒక ఒప్పందానికి వచ్చాయని. 'బహుశా ఒక రోజు పాకిస్తాన్ భారతదేశానికి చమురు అమ్ముతుంది' అని వెల్లడించాడు. పాకిస్తాన్ సైన్యం, దాని నిఘా సంస్థ ఐఎస్ఐ, "ఉగ్రవాద సంస్థల పోషకులు"గా అభివర్ణించారు. బలూచిస్తాన్ ఖనిజ సంపదను ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి ఉపయోగిస్తాయని, ఇది ప్రపంచ భద్రతకు తీవ్రమైన ముప్పుగా పరిణమిస్తుందని మీర్ యార్ బలోచ్ ట్రంప్ను హెచ్చరించారు. 'బలూచిస్తాన్లో ట్రిలియన్ల డాలర్ల విలువైన వనరులను పాకిస్తాన్ సైన్యానికి, దాని ఏజెన్సీ ఐఎస్ఐకి అందించడం వ్యూహాత్మక తప్పిదమవుతుంది. ఇది ఐఎస్ఐ ఆర్థిక, కార్యాచరణ సామర్థ్యాలను పెంచుతుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద నెట్వర్క్లను వ్యాప్తికి దారితీస్తుందన్నాడు. ఇది 9/11 వంటి దాడులు పునరావృతమయ్యే అవకాశాన్ని కూడా పెంచుతుంది అని ఆయన అన్నారు. పాక్ ఈ వనరులను బలూచ్ ప్రజల కోసం ఉపయోగించదని.. భారత్, ఇజ్రాయెల్లకు వ్యతిరేకంగా జిహాదిస్ట్ కార్యకలాపాలను ప్రోత్సహించడానికి ఉపయోగిస్తుందని, ఇది దక్షిణాసియా, మొత్తం ప్రపంచంలో అస్థిరతను పెంచుతుందని ఆయన అన్నారు. బలూచ్ ప్రజలు తమ వనరులపై స్వేచ్ఛ, హక్కుల కోసం చేస్తున్న చట్టబద్ధమైన డిమాండ్ను అంగీకరించాలని అంతర్జాతీయ సమాజానికి, ముఖ్యంగా అమెరికాకు మీర్ యార్ బలూచ్ విజ్ఞప్తి చేశారు.

## భారత్-అమెరికా మధ్య పెరిగిన క్రూడ్ ఆయిల్ దిగుమతులు..

● యూఎస్ నుంచి చమురు దిగుమతులు 51 శాతం పెరిగినట్లు సమాచారం..
● భవిష్యత్తులో అమెరికా నుంచి ముడి చమురు దిగుమతి మరింత పెరిగే ఛాన్స్




న్యూఢిల్లీః 2025లో భారత్-అమెరికా ముడి చమురు వాణిజ్యం భారీగా పెరిగింది. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత, యూఎస్ తో భారత్ ముడి చమురు ఒప్పందాలు పెరిగినట్లు సర్కార్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2024తో పోలిస్తే 2025లో అగ్రరాజ్యం నుంచి ముడిచమురు దిగుమతులు 51 శాతం పెరిగినట్లు సమాచారం. ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఈ పెరుగుదల భారత శక్తి సరఫరా వ్యూహంలో స్పష్టమైన మార్పుకు సంకేతమని చెప్పుకొచ్చారు. 2024లో రోజుకు 0.18 మిలియన్ బ్యారెల్స్ ఇంపోర్ట్ చేస్తే, 2025లో అదే 0.271 మిలియన్ బ్యారెల్స్కి వెళ్లింది. ఏప్రిల్-జూన్ మధ్య యూఎస్ నుంచి 114 శాతం దిగుమతులు పెరిగాయి. అంటే, దాదాపు 1.73 బిలియన్ డాలర్ల నుంచి 3.7 బిలియన్ డాలర్లకు చేరింది. అయితే, జూన్తో పోలిస్తే జూలైలో దిగుమతులు మరో 23 శాతం పెరిగినట్లు తెలియజేశారు. జూన్లో మొత్తం చమురు ఇంపోర్టుల్లో అమెరికా వాటా 3 శాతం కాగా, జూలైలో అది 8 శాతానికి పెరిగిపోయింది. ఈ పెరుగుదల భవిష్యత్తులో మరింత కొనసాగే ఛాన్స్ ఉందని సమాచారం. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత సంస్థలు కొనుగోలును 150 శాతం మేర పెంచేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు టాక్. అంతేగాక, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎల్పీజీ, ఎల్ఎన్జీ దిగుమతులు సైతం భారీగా పెరిగింది. ఈ వాణిజ్య పెరుగుదలతో భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు మరింత స్ట్రాంగ్ కానున్నాయని అధికారులు పేర్కొంటున్నారు.

# 7న ఇండియా కూటమి కీలక భేటీ

● రాహుల్ నివాసంలో నేతలకు డిన్నర్ ఏర్పాట్లు ● సమావేశ అజెండాపై సర్వత్రా ఉత్కంఠ



న్యూఢిల్లీ : గత ఎన్నికల్లో 70 నుంచి 80 లోక్సభ స్థానాల్లో రిగ్గింగ్ జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఆరోపణలు చేసిన మరుసటి రోజే (ఆదివారం) మరో విషయం వెలుగులోకి వచ్చింది. లోక్సభ విపక్ష నేత రాహుల్గాంధీ తన నివాసంలో ఆగస్టు 7న (గురువారం) రాత్రి విపక్ష ఇండియా కూటమి నేతలకు డిన్నర్ను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పలు ముఖ్య అంశాలపై విపక్ష నేతలు చర్చిస్తారని సమాచారం. బిహార్లో ప్రస్తుతం ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ, మహారాష్ట్ర ఓటరు జాబితాలపై ఆరోపణలు, ఆపరేషన్ సిందూర్, భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందం, భారత్పై ట్రంప్ విధించిన సుంకాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తాను తప్పకుండా ఆగస్టు 7న జరిగే ఇండియా కూటమి సమావేశానికి హాజరవుతానని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత ఫరూఖ్ అబ్దుల్లా శనివారం రోజే వెల్లడించారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-జేడీయూ కూటమిని గెలిపించేందుకే బిహార్లో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను చేపట్టారని ఆయన ఆరోపించారు. ఈ అంశాలను సమావేశంలో తాను ప్రస్తావిస్తానన్నారు. బిహార్లో ప్రస్తుతం అధికారంలో ఉన్న వాళ్లనే తిరిగి గెలిపించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేశారని ఫరూఖ్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. తనకు కూడా రాహుల్ గాంధీ నుంచి పిలుపు వచ్చిందని, ఆగస్టు 7న జరిగే సమావేశానికి హాజరవుతానని సీపీఐ నేత డీ రాజా చెప్పారు. సమావేశ ఎజెండా ఏమిటనేది ఇంకా తెలియదన్నారు. త్వరలోనే అన్ని విషయాలు తెలుస్తాయని పేర్కొన్నారు.

**ఆ అంశాలపై ఈసీ సమాధానాలు చెప్పాలి :** ప్రియాంకా చతుర్వేదిబిహార్లో ఓటర్ల తొలగింపు, మహారాష్ట్రలో లక్షలాది ఓటర్ల చేరికతో ముడిపడిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సమాధానాలు రావాల్సి ఉందని శివసేన (ఉద్ధవ్) నాయకురాలు ప్రియాంకా చతుర్వేది అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగే సమయంలో 45 లక్షల మంది ఓటర్లను ఎలా చేర్చారు? చివరి గంటలో ఓటరు జాబితాల నుంచి 70 లక్షల మంది ఓటర్లను ఎలా తొలగించారు? అనే ప్రశ్నలకు ఈసీ సమాధానం చెప్పాలని ఆమె కోరారు. ఈ అంశాలను ఆగస్టు 7న రాహుల్ గాంధీ నివాసంలో జరిగే భేటీలో ప్రస్తావిస్తామన్నారు. బిహార్లో ఓటరు జాబితాల నుంచి ఓటర్ల పేర్లను ఎందుకు తొలగిస్తున్నారు? బిహార్కు చెందిన వలస కూలీల ఓట్లకు ఎందుకు ఎసరు పెడుతున్నారు? అనే అంశాలపై క్లారిటీ రావాల్సి ఉందని ప్రియాంకా చతుర్వేది చెప్పారు. పహల్గాం ఉగ్రదాడి సహా ఏ అంశంపైనా జవాబుదారీగా పార్లమెంటుకు బదులిచ్చేందుకు కేంద్ర హోంశాఖ సిద్ధపడటం లేదన్నారు. భారత ప్రజల రక్తాన్ని పణంగా పెట్టి, కేవలం డబ్బుల కోసం పాకిస్థాన్తో టీమిండియా క్రికెట్ మ్యాచ్లకు మోదీ అనుమతించడం దారుణమని ఆమె పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ వల్ల చోటుచేసుకున్న రక్తపాతాన్ని మరువరాదన్నారు.

**రెండోసారి కూటమి భేటీ:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైనప్పటి నుంచి ఇండియా కూటమి భేటీ కానుండటం ఇది రెండోసారి. జులై 19న జరిగిన కూటమి వర్చువల్ సమావేశంలో దాదాపు 24 మంది పాల్గొన్నారు. హాజరైన నేతల్లో శరద్ పవార్ (ఎన్సీపీ - ఎస్పీ), తేజస్వి యాదవ్ (ఆర్జేడీ), జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్, శివసేన (యూబీటీ) నేత ఉద్ధవ్ ఠాక్రే తదితరులు ఉన్నారు. కాగా, శనివారం రోజు రాహుల్ గాంధీ సంచలన కామెంట్స్ చేశారు. కర్ణాటకలోని ఒక లోక్సభ స్థానంలో మొత్తం 6.50 లక్షల మంది ఓటర్లు ఉండగా, 1.50 లక్షల మంది ఫేక్ అని తమ పార్టీ గుర్తించిందని ఆయన వెల్లడించారు. ఆధారాలు ఉండబట్టే దీనిపై ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నానని చెప్పారు.



# 'మాలేగావ్ పేలుళ్లు కాంగ్రెస్ కుట్ర'

● మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ సంచలన ఆరోపణలు ● ఇటీవలే కేసులో నిర్దోషిగా విడుదలైన ప్రజ్ఞా

న్యూఢిల్లీ : 2008 మాలేగావ్ పేలుళ్లు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రని మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ సంచలన ఆరోపణలు చేశారు. పార్టీ ఓటు బ్యాంకును సంతృప్తి పరచడానికి, ఈ కేసులో బీజేపీని ఇరికించడానికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర ప్రయత్నాలు చేసిందన్నారు. ఈ కేసును దేశద్రోహం నేరం కింద విచారిణ చేయాలని డిమాండ్ చేశారు. ఆనాటి పేలుళ్లకు బీజేపీని కారణంగా చూపాలని ప్రయత్నాలు చేసిన వారికి కోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని అన్నారు. కాంగ్రెస్వి మతతత్వ రాజకీయాలని, ఆ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసుల్లో ఇరికించి, తమను జైళ్లలో హింసించారని ఆరోపించారు.

**మోదీ, యోగీ పేర్లు చెప్పాలని హింసించారు!**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో నిర్దోషిగా విడుదలైన బీజేపీ మాజీ ఎంపీ ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ సంచలన ఆరోపణలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురి పెద్ద పెద్ద నేతలు పేర్లు చెప్పాలని తనపై అధికారులు ఒత్తిడి చేశారని ఆరోపించారు. ఈ కేసులో నిర్దోషిగా విడుదలైన తర్వాత తొలిసారి మధ్యప్రదేశ్లోని భోపాల్కు వచ్చిన ప్రజ్ఞాకు ఘనస్వాగతం లభించింది. అక్కడి మీడియాతో మాట్లాడిన ఆమె ఈ కేసు విచారణ సమయంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించిన తీరుపై విమర్శలు చేశారు. ప్రధాని మోదీ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ను తప్పుడు ఆరోపణలు చేయాలని తనపై ఒత్తిడి తెచ్చారని వెల్లడించారు. బీజేపీ సీనియర్ నేత రామ్ మాధవ్ సహా పలువురి పేర్లు చెప్పాలని అధికారులు ఒత్తిడి తెచ్చారని చెప్పారు. తనను హింసకు గురిచేశారని, ఆస్పత్రిలో అక్రమంగా నిర్బంధించారని ఆక్షేపించారు. తాను గుజరాత్లో నివసించడం వల్ల ప్రధాని మోదీ పేరు కూడా చెప్పించాలని చూశారని ఆరోపించారు. తనతో అబద్ధాలు చెప్పించాలని అధికారులు ప్రయత్నించారని ప్రజ్ఞా చెప్పారు. మాలేగావ్ పేలుళ్లు కాంగ్రెస్ కుట్ర అని, దీనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మాలేగావ్ పేలుళ్లను కాషాయ ఉగ్రవాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించినవారికి ఈ తీర్పు చెంపపెట్టులాంటిదని అన్నారు."భోపాల్ ప్రజలు నావెంట ఉన్నారు. దేశం మొత్తం మా వెంట ఉంది. ఇది హిందుత్వం, ధర్మం, భగవంతుని విజయం. సత్యమేవ జయతే అని మన శాస్త్రాల్లో చెప్పారు కదా మరో సారి అది నిరూపితమైంది.ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, బీజేపీ మాజీ ఎంపీ.

**విలేకరి:** ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురి పెద్దపెద్ద నేతలు పేర్లు చెప్పాలని ఏటీఎస్ ఒత్తిడి చేసినట్లు వస్తున్న వార్తలు నిజమా?

ప్రజ్ఞా సింగ్: అవును ఒత్తిడి చేశారు. ఎంత ఒత్తిడి చేసినా నేను నోరు విప్పలేదు. నేను ఎవరి పేరు చెప్పలేదు. తప్పుడు పేర్లు కూడా చెప్పలేదు. వాళ్లు నన్ను చాలా హింసకు గురిచేశారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్తో పాటు రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణి ప్రధాన నిందితులుగా కేసు నమోదైంది. ఇటీవల నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ %చీ×ూా% కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు దర్యాప్తు,ప్రాసిక్యూషన్ వాదనలో చాలా లోటుపాట్లు ఉన్నాయని తెలిపింది. బెనిఫిట్ ఆఫ్ డౌట్ మినహా ఈ కేసులో ఎలాంటి బలమైన ఆధారాల్లేవని వ్యాఖ్యానించింది.

# వంద కోట్లతో 10 మాక్స్ విజన్ సూపర్‌స్పెషాలిటీ కంటి ఆస్పత్రులు ప్రారంభం




చెన్నై:భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కంటి చికిత్స కేంద్రాలలో ఒకటైన మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ చెన్నైలో 10 కొత్త కంటి ఆస్పత్రులు/విజన్ సెంటర్లను ప్రారంభించడం ద్వారా తన కార్యకలాపాలను విస్తరించింది. రాబోయే రెండేళ్లలో చెన్నైలో కంటి ఆస్పత్రులు/విజన్ సెంటర్ల విస్తరణ కోసం రూ. 100 కోట్లు కేటాయించింది. ఈ విస్తరణతో మాక్సివిజన్ కంటి చికిత్స సేవలను మరింత మందికి అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. మాక్సివిజన్ ఐ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ జిఎస్కె వెలు, డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి, మాక్సివిజన్ చెన్నై క్లినికల్ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి గణేష్, తమిళనాడు రీజినల్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ షిబు వర్కీ ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.100 కోట్ల పెట్టుబడితో, మాక్సివిజన్ చెన్నై అంతటా తమ నెట్వర్క్ను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మాక్సివిజన్ ఇప్పటికే తిరుచ్చి, మధురై, సేలం, తంజావూరు, కుంభకోణం, పెరంబలూరులలో కంటి ఆసుపత్రులను నిర్వహిస్తోందన్నారు. చెన్నై, తమిళనాడు అంతటా అధునాతన,సమాజ-కేంద్రీకృత కంటి సంరక్షణను అందించాలనే తమ లక్ష్యాన్ని నెరవేర్చడానికి తమిళనాడులోని అన్ని జిల్లాలు/పట్టణాలలోకి విస్తరించాలని కోరుకుంటోందన్నారు.

చెన్నైలో తొలిసారిగా ఎస్ ఐ ఎల్ కే ఎలిటా అనే నొప్పిలేని, ఫ్లాప్లెస్ లేజర్ విజన్ కరెక్షన్ విధానాన్ని మాక్సివిజన్ ఆవిష్కరించిందన్నారు. ఈ విధానం వల్ల కంటికి ఎలాంటి కోత (బ్లేడ్) లేకుండానే చికిత్స పూర్తవుతుంది. దీని ద్వారా రోగులు త్వరగా కోలుకోవడమే కాకుండా, డ్రై-ఐ వంటి సమస్యలు వచ్చే అవకాశాలు కూడా చాలా తక్కువ. ఈ అత్యాధునిక టెక్నాలజీని అందుబాటులోకి తీసుకు వచ్చినట్టు చెప్పారు.

# పహల్గామ్ దాడి తర్వాత 21 మంది ఉగ్రవాదులు హతం..

● టెర్రరిస్టుల్ని వేటాడి మట్టుపెడుతున్న భద్రతా బలగాలు ● పలు రకాల పేర్లతో వరుస ఆపరేషన్లు ● నేలకొరుగుతున్న ఉగ్ర సంస్థల కీలక నేతలు ●
ఉగ్రవాదుల్లో 12 మంది పాకిస్తాన్ పౌరులు ● మరి 9 మంది వారికి ఆశ్రయమిచ్చిన స్థానికులు

న్యూఢిల్లీ : ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదుల్ని వేటాడి హతమారుస్తున్నారు. భారత సైన్యం, సీఆర్పీఎఫ్, జమ్మూ కాశ్మీర్ పోలీసులు, బీఎస్ఎఫ్ జాయింట్ ఆపరేషన్లలో విజయాలు సాధిస్తున్నారు. విదేశీ, స్థానిక ఉగ్రవాదులపై విరుచుకుపడుతున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇప్పటి వరకు ఆరు వేర్వేరు ఎన్కౌంటర్లలో 21 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఉగ్రవాదుల్లో 12 మంది పాకిస్తాన్ పౌరులు కాగా, 9 మంది స్థానిక వాసులు. ఆపరేషన్ అఖల్:ఆపరేషన్ అఖల్ కోడ్నేమ్తో రెండు రోజుల క్రితం జరిగిన ఎన్కౌంటర్లో ముగ్గురు లష్కరే తోయిబా ఉగ్రవాదులు హతమయ్యారు. మరణించిన ఉగ్రవాదుల్లో జాకీర్ అహ్మద్ గని, ఆదిల్ రెహమాన్ డెంటు, హారిస్ దార్ ఉన్నారు.

**ఎన్కౌంటర్ 1:** సాంభా సెక్టార్లో జరిగిన ఎన్కౌంటర్లో జైషే మహ్మద్ ఉగ్రవాదులు ఏడుగురిని బీఎస్ఎఫ్ దళాలు హతమార్చాయి. వీరంతా పాక్ జాతీయులే.

**ఎన్కౌంటర్ 2:** షోఫియాన్ కెల్లార్ అటవీ ప్రాంతంలో ముగ్గురు కీలక లష్కరే ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో ఉన్న ఉగ్రవాదులు

1) షాహిద్ కుట్టే - షోపియన్లోని చోటిపోరా హీర్పోరా నివాసి. మార్చి 8, 2023న ఎల్ఇటిలో చేరిన కేటగిరీ-ఎ ఉగ్రవాది. ఇద్దరు జర్మన్ పర్యాటకులు, స్థానిక డ్రైవర్ను గాయపరిచిన షోపియన్లోని 2024 రిసార్ట్ కాల్పుల కేసులో కుట్టే నిందితుడు. 2024లో హెరాపోరాలో బిజెపి సర్పంచ్ హత్య. ఈ ఫిబ్రవరిలో కుల్గాంలో టెరిటోరియల్ ఆర్మీ జవాను హత్యలో కూడా అతను నిందితుడు.

2. అద్నాన్ షఫీ దార్ - షోపియన్లోని వందునా మెల్హోరా నివాసి. అక్టోబర్ 18, 2024న ఎల్ఇటిలో చేరాడు. కేటగిరీ-సి ఉగ్రవాది. వలస కార్మికుడి హత్యకు అతను బాధ్యత వహించాడు.

3. అమీర్ బషీర్ - షోపియన్ నుండి. లష్కరేతోయిబా విభాగమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ సభ్యుడు. కేటగిరీ-జ ఉగ్రవాది. పహల్గామ్ దాడికి లష్కరేతోయిబా బాధ్యత వహించింది.

**ఎన్కౌంటర్ 3:** త్రాల్లో జరిగిన ఈ ఎన్కౌంటర్లో జైషే మహ్మద్ మాడ్యూల్ కు చెందిన ముగ్గురు టెర్రరిస్టులు హతమయ్యారు. ఉగ్రవాదులు వీరే..

1. ఆసిఫ్ అహ్మద్ షేక్ - అవంతిపోరా జిల్లా కమాండర్. కేటగిరీ-జ ఏప్రిల్ 18, 2022 నుండి క్రియాశీలకంగా ఉన్నారు.

2. అమీర్ నజీర్ వాని - ఏప్రిల్ 26, 2024 నుండి క్రియాశీలకంగా ఉన్నారు. కేటగిరీ-జ ఉగ్రవాది

3. యావర్ అహ్మద్ భట్ - ఆగస్టు 26, 2024 నుండి క్రియాశీలకంగా ఉన్నారు. కేటగిరీ-జ ఉగ్రవాది.



**ఎన్కౌంటర్ 4:** ఆపరేషన్ మహాదేవ్ ఆపరేషన్ మహాదేవ్లో భాగంగా జరిగిన ఈ ఎన్కౌంటర్లో ముల్నార్ గ్రామంలో ముగ్గురు లష్కరే ఉగ్రవాదులు హతం చేశారు. సులైమాన్, ఆఫ్ఘన్, జిబ్రాన్లు పహల్గామ్ మారణహోమానికి పాల్పడిన వ్యక్తులే అని అధికారులు ధ్రువీకరించారు.

**ఎన్కౌంటర్ 5:** పూంచ్ -ఆపరేషన్ శివశక్తిఈ ఆపరేషన్లో ఇద్దరు పాకిస్తానీ లష్కరే ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టుపెట్టాయి.

# నితిన్ గడ్కరీ ఇంటికి బాంబు బెదిరింపు

రంగంలో కి దిగిన పోలీసులు



నాగపూర్: ఇటీవలి కాలంలో బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ రావడం తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నివాసానికి బాంబు బెదిరింపు రావడం సంచలనంగా మారింది. దీంతో, రంగంలోకి దిగిన పోలీసులు.. గాలింపు చర్యలు చేపట్టారు. వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని నాగపూర్లో ఉన్న నితిన్ గడ్కరీ నివాసంలో బాంబు పెట్టినట్లు ఓ వ్యక్తి.. పోలీసులకు ఫోన్ చేసి చెప్పాడు. దీంతో, అప్రమత్తమైన పోలీసులు, బాంబ్స్క్వాడ్.. గడ్కరీ ఇంట్లో గాలింపు చర్యలు చేపట్టారు. సోదాల తర్వాత ఎటువంటి పేలుడు పదార్థాలు దొరకకపోవడంతో అది నకిలీ బెదిరింపు అని తేల్చారు. అనంతరం ఫోన్ నంబర్ ఆధారంగా గంటల వ్యవధిలోనే పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. నకిలీ బెదిరింపు కాల్ చేసిన వ్యక్తిని నాగ్పూర్ తులసి బాగ్ రోడ్లోని మద్యం దుకాణంలో పనిచేసే ఉమేష్ విష్ణు రౌత్గా గుర్తించామన్నారు. బెదిరింపు కాల్ చేయడానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.



# 42% రిజర్వేషన్ల అమలుకై కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలు చిరకాలంగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల్లో రాజకీయంగా సమాన వాటాను పొందడానికై కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో ఇచ్చిన డెకరేషన్ మేరకు రిజర్వేషన్లను అందుకునే క్రమంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పెద్దన్న పాత్రను పోషించాలని బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ శనివారం ఇందిరాపార్క్ వద్ద బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నా మరియు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా దేశవ్యాప్తంగా కులగరణకు బిజెపి కోనుకోవడం వూనుకోవడం హర్షణీయం అని ఇదే తరహాలో చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు, బడ్జెట్లో బీసీ సబ్ ప్లాన్, కేంద్రంలో ప్రత్యేక బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడానికి ఏర్పాటు చేయడానికి చొరవ చూపాలన్నారు.. దశాబ్ద కాలంగా బీసీలందరూ చేస్తున్న పోరాటాల ఫలితంగా నేడు అన్ని రాజకీయ పార్టీలు బీసీల జపం చేస్తున్నాయని అన్నారు.. తమ హయాంలో బీసీలకు జరగవలసిన మేలు చేయలేక పోయామనీ , రెట్టింపు వేగంతో బీసీల హక్కులు, అవకాశాల కోసం పాటు పడాలని పార్లమెంటు సాక్షిగా రాహుల్ గాంధీ ప్రకటించి తన ఉదారతా భావాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ల బిల్లును ఈనెల 5,6,7వ తేదీన కేంద్రంగా తలపెట్టిన మహాధర్న కార్యక్రమానికి మద్దతుగా నిలవాలని ప్రభుత్వం నుండి తమకు ఆహ్వానం అందిందనీ, 44 శాతం బీసీల రిజర్వేషన్లు అమలు జరిగే వరకూ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలిపారు.. పార్లమెంటులో రాజ్యాంగ సవరణ లేదా రాష్ట్రపతి ఆమోదంతో కూడిన గెజిట్ వెలువడే వరకు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు తాము పట్టు వీడేది లేదనీ , విశ్రమించేది లేదని తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి, ఉపాధ్యక్షురాలు తాళ్ల భాగ్యలక్ష్మి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మదత కిషోర్ మహిళ నాయకురాళ్లు వులి పల్లుల జ్యోతి గౌడ్, కొత్తూరి శారద, కొండూరి విజయ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాదయాత్రపై మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంతడ్డి సమక్షంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాలతోనే పాదయాత్ర ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ క్లారిటీ ఇచ్చారు. ఈ పాదయాత్రపై కొన్ని మీడియా సంస్థలు తప్పుడు రాతలు రాస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలకు చేరువయ్యేందుకే పాదయాత్రలు చేస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ ఉద్ఘాటించారు. స్థానికల సంస్థల ఎన్నికలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సర్వే ఆధారంగా స్థానిక ఎన్నికల్లో గెలిచే వారికే సీట్లు ఇస్తామని స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు పదవులు ఇస్తామని ఉద్ఘాటించారు. కొత్త వారు వచ్చినా పాత నేతలకు పార్టీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పుకొచ్చారు. కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. ఆదివారం నిజామాబాద్లో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు.పాలనలో మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీపై అధ్యయనం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంతడ్డి సమక్షంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాలతోనే పాదయాత్ర ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ఈ పాదయాత్రపై కొన్ని మీడియా సంస్థలు తప్పుడు రాతలు రాస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలకు చేరువయ్యేందుకే పాదయాత్రలు చేస్తున్నామని ఉద్ఘాటించారు మహేష్ కుమార్ గౌడ్. మాజీ సీఎం కేసీఆర్ అప్పులు చేసి ఫామ్ హౌస్కు పరిమితమయ్యారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్వి కుల రాజకీయాలని ఆక్షేపించారు. బనకచర్ల ప్రాజెక్టుపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్రావు అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా ద్వారా ఎల్లో జర్నలిజం నడిపిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. అధికారంలో ఉండగా ఏనాడైనా బీసీల గురించి కవిత మాట్లాడారా అని మహేష్ కుమార్ గౌడ్ నిలదీశారు.

# కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 20 నెలల అసమర్థ, అరాచక, అవినీతి పాలనకు ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, రానున్న ఉపఎన్నికల్లో తెలంగాణలోని అన్నీ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్కు కర్రు కాల్చి వాత పెట్టాలని అన్నారు. ఎన్నికల ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే వంటి కాంగ్రెస్ అగ్ర నేతలు తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను డిక్లరేషన్లపేరుతో మోసం చేశారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయని కేటీఆర్ గుర్తు చేశారు. 20 నెలల కాంగ్రెస్ మోసాన్ని చూసిన తర్వాత కూడా కాంగ్రెస్కు ఓటు వేస్తే, ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలు కూడా ఆగిపోతాయి. కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న మోసాలు, కుంభకోణాలను ప్రజలు అంగీకరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ భావించి, అభివృద్ధి కార్యక్రమాలను కూడా నిలిపివేస్తుంది అని హెచ్చరించారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి చేస్తున్న అవినీతి, కుంభకోణాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాపాడుతోందని, అందుకే మోదీ ఇప్పటివరకు ఒక్క కేసు కూడా పెట్టలేదని విమర్శించారు. ఈ రెండు పార్టీల ఏకైక అజెండా తెలంగాణ పార్టీని ఓడించడమేనని ఆయన అన్నారు.హైదరాబాద్ నగరంలో పేద ప్రజల ఇళ్లను కూల్చివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవాడు ప్రభుత్వ స్థలంలో చిన్న గూడు కట్టుకుంటే దాన్ని నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్నారు. కానీ, ధనికుల ఇళ్లకు మాత్రం హైడ్రా పోదు అని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అయన సోదరుడు, మంత్రులు, కాంగ్రెస్ నేతలు చెరువుల్లో ఇండ్లు కట్టుకుంటే హైడ్రా వారిపైపు కనెత్తి చూడదని, పేద వాళ్ల ఇండ్లను మాత్రం ఏలాంటి నోటీసులు లేకుండా సెలవు దినాల్లో కూల్చి వేస్తుందనన్నారు. కూకట్పల్లిలో ఇల్లు కూలుస్తారని భయంతో ఒక వృఎద్ధురాలు ఆత్మహత్య చేసుకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ను ఒక అగ్రగామి నగరంగా తీర్చిదిద్దిందని కేటీఆర్ గుర్తు చేశారు. లక్ష మంది పేద ప్రజలకు జీవో నెం. 58 ద్వారా పట్టాలు ఇచ్చి, వారి జీవితాలను నిలబెట్టిన నాయకుడు మన కేసీఆర్. అదే సమయంలో, ఆడపిల్లల పెళ్లిళ్లకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాలను అందించాం అని వివరించారు. కేసీఆర్ ఎప్పుడూ మతం పేరుతో రాజకీయాలు చేయలేదని, అందుకే పదేళ్లలో హిందూ-ముస్లిం, అంద్రా తెలంగాణ గొడవలు జరగలేదని ఆయన అన్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై దృష్టి-కేటీఆర్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్యకర్తలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, దివంగత మాగంటి గోపీనాథ్ గారి సేవలను కొనియాడారు.

## ఈనెల 7న గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభలో

# భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం



- గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలి
- బీసీ ఉద్యోగుల పోస్టర్ ఆవిష్కరణ సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఈనెల ఆగస్టు 7న గోవా రాష్ట్రంలోని డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆడిటోరియంలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభకు దేశవ్యాప్తంగా ఓబీసీ ఉద్యోగులు కదిలి వచ్చి విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం హైదరాబాదులోని బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యాలయంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి రమ ఆధ్వర్యంలో గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ బీసీ ఉద్యోగుల సంఘం రూపొందించిన పోస్టర్ ను జాజుల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్రీయ ఒబిసి ప్రధాన కార్యదర్శి ముఖ్యఅతిథిలుగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆగస్టు 7న గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభలో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తమని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ మహాసభకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి పదివేల మంది ఓ బి సి ప్రతినిదులు పాల్గొంటారని, అలాగే దేశంలోని అఖిలపక్ష రాజకీయ పార్టీలకు చెందిన బీసీ నేతలు కూడ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని, బీసీలపై విధించిన క్రిమిలేయరును రద్దు చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్లు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్ లపై ఈ మహాసభలో ప్రధానంగా చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రీయ ఓబీసీ మహాసంగ్ ప్రధాన కార్యదర్శి సచిన్ రాజోల్కర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఓబీసీ రిజర్వేషన్లు అమలులోకి వచ్చినటువంటి రోజైనా ఆగస్టు 7న జాతీయ ఓబీసీ మహాసభలను దేశంలోని అన్ని రాష్ట్రాలలో నిర్వహిస్తున్నామని ఈసారి పదో మహాసభను గోవా రాష్ట్రంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు దేశంలో చారిత్రాత్మకంగా ఆయన తెలిపారు. బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం చంద్రశేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి రమ మాట్లాడుతూ ఏడవ తేదీన ఉదయం 10 గంటలనుండి ప్రారంభ మయ్యే జాతీయ ఓబీసీ మహాసభలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహాసభను విజయవంతం చేయాలని ఉద్యోగు లకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్,బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు తాటికొండ విక్రం గౌడ్, బిసి ఉద్యోగ సంఘాల నేతలు రాదరాణి, వారాల శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, మహేశ్ యాదవ్, అనురాద, షమీమ్ సుల్తాన,మహేంద్ర సాగర్, రాజేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

# బీసీ ఉద్యమాన్ని జాగృతం కోసం జెండా ఆవిష్కరణలు

- ఉత్సాహంగా కొనసాగుతున్న (మాస్) గ్రామ పర్యటనలు
- బీసీ చైతన్య యాత్రలకు విశేష స్పందన

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మన ఆలోచన సాధన సమితి (మాస్)రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత జెండా ఆవిష్కరణలో భాగంగా ఆదివారం గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండల కేంద్రంలో కే. యాదగిరి ప్రజాపతి ఆధ్వర్యంలో మన ఆలోచన సాధన సమితి మాస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు..గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నియోజకవర్గం బోయిన్ పల్లి డివిజన్ లో మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, కార్యవర్గ సభ్యులు దువ్వల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నిజామాబాదు రూరల్ నియోజకవర్గం డిచ్పల్లి మండల కేంద్రం లో ఎల్లుల్ల బాల గంగాధర్ మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీసీలు పాల్గొన్నారు. యాచారం మండలం తక్కలపల్లి గ్రామంలో మన అలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, రాష్ట్ర నాయకుల సమక్షంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొంపోజు నరహరి చారి హాజరై మాట్లాడుతూ బీసీ కులాలకు చెందిన వారందరూ కలిసికట్టుగా ఐక్యతతో రాజ్యాధికారం సాధించుకునేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కటకం నరసింహ గారు అలాగే గ్రామ పెద్దలు కొండోజు రామాచారి ఫాలోజు శ్రీనివాస్ పడకంటి ఈశ్వర్ గడల సురేష్ కాంటే కార్ తులసి కొండోజు సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు.గ్రామం కొత్తపల్లి యాచారం మండలం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ మన ఆలోచన సాధన సమితి మాస్ జెండా ఆవిష్కరణ ప్రోగ్రాం అతిపెద్ద ఘనంగా జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా కాసోజు బ్రహ్మచారి, పాలోజు శ్రీనివాస చారి, కొండోజు రామాచారి, కొంపోజు జంగా చారి, కటకం శ్రీకాంత్, కొంపోజు నరహరి చారి రాష్ట్ర ప్రచార కార్యదర్శి తదితరులు గ్రామ పెద్దలు అందరు పాల్గొన్నారు. నంది వనపర్తి యాచారం గ్రామం మండలం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ మన ఆలోచన సాధన సమితి మాస్ జెండా ఆవిష్కరణ ప్రోగ్రాం పాలోజు నాగే చారి వీరభోజనా చారి కుమార చారి కటకం శ్రీకాంత్ కొంపోజు జంగా కొంపోజు నరహరి చారి రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.



# జర్నలిస్టులపై సీఎం వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపణీయం

## వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని టీడబ్ల్యూ జేఎఫ్ డిమాండ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జర్నలిస్టుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపణీయం,అభ్యంతరకరమైనవని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) పేర్కొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి పాత్రికేయుల పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులను పదే పదే తిట్టడం, అవమాన పర్చటం ఆయన హోదాకు తగనిదని,అసహనంతో అహంకారపూరిత మాటలతో జర్నలిస్టులను బెదిరించడం భావ్యం కాదని అన్నారు. అ ఆ లు రాని వాడు పాత్రికేయుడు ఎలా అవుతారని, అలాంటి జర్నలిస్టులు సీఎం ప్రెస్ మీట్లకు ఎలా వెళతారని, జర్నలిస్టులను లాగి చెంప మీద కొట్టడానికి వాళ్ళేమైనా సీఎం గుమస్తాలా?అని వారు ప్రశ్నించారు. సోషల్ మీడియా, యూటూబ్ చానళ్ళ వల్ల ఇవాళ జర్నలిస్టుల సంఖ్య పెరిగిందని, ప్రజలు, పాత్రికేయులు ప్రభుత్వాలను ప్రశ్నించే పరిస్థితులు పెరిగాయని, అంత మాత్రాన అధికారంలో ఉన్న పాలకులు అసహనంతో ఊగిపోతే ఎలా అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఒకరిద్దరు జర్నలిస్టులను దృష్టిలో పెట్టుకుని పదేపదే మొత్తం జర్నలిస్టులను ఉద్దేశించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని వారన్నారు. జర్నలిస్టుల పట్ల ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.
సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఏడాదిన్నరలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఒక్క పథకం తీసుకురాకపోగా, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని అన్నారు. తరుచూ మీడియా మీద విమర్శలు చేయడం, జర్నలిస్టులను తిట్టడం మాత్రం పెద్ద ఎత్తున చేస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి స్థాయి సమావేశాలకు మీడియా పాసులు ఉన్న జర్నలిస్టులే వెలుతుంటారు. ఇప్పటికే ముఖ్యమంత్రి బహిరంగ సభలకు సైతం అక్రెడిటేషన్ కార్డు ఉన్నప్పటికీ, రక రకాల కారణాలతో కొందరికే అనుమతి ఇస్తున్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో మీడియా పట్ల తనకున్న అభ్యంతరాలను'చట్టం' రూపంలో చేయాలే కానీ అనవసరంగా జర్నలిస్టులను తిడుతూ సమాజంలో చులకన చేయడం సరైంది కాదని కోరారు.
నిజంగా సీనియర్ జర్నలిస్టుల పట్ల ముఖ్యమంత్రి కి గౌరవం ఉంటే, పక్క రాష్ట్రం కర్ణాటక లో కాంగ్రెస్ ప్రభుత్వం సీనియర్ జర్నలిస్టులకు అమలు చేస్తున్న పెన్షన్ విధానాన్ని తెలంగాణ లో అమలు చేయాలని, అదేవిధంగా జర్నలిస్టులకు ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.సమాచార శాఖ ఎంప్యానెల్ మెంట్ కూడా ఒక క్యాలెండర్ ప్రకారం కాకుండా, తమకు నచ్చిన వారికి చేస్తున్నారని, చిన్న పత్రిక లకు ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనల బిల్లులు పెండింగ్ లో ఉన్నా పట్టించుకునే నాథుడే లేడని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

# వారికి రేషన్ కార్డులు రద్దు!

- రేషన్ కార్డుల జాబితా నుంచి అనర్హుల ఏరివేతకు కేంద్రం ఆదేశాలు
- ఆదాయపు పన్ను చెల్లిస్తూ రేషన్ పొందుతున్న వారి రేషన్ కార్డు తొలగింపు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రేషన్ కార్డుల జాబితా నుంచి అనర్హుల ఏరివేతకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పాత, కొత్త రేషన్ కార్డులకు ఇది ఇబ్బందిగా మారింది. ఆదాయపు పన్ను చెల్లిస్తూ రేషన్ పొందుతుంటే రేషన్ కార్డు తొలగించడం ఖాయమని తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన మార్గదర్శకాలే అందుకు నిదర్శనం. ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) పథకం కింద లబ్ధిపొందుతున్న వారిలో అనర్హులను తొలగించడానికి కేంద్రం కసరత్తు ప్రారంభించింది. ఆదాయ పన్ను శాఖ కేంద్ర ఆహార శాఖకు సహకారం అందించనుండగా లబ్దిదారుల వ్యవహారం మంత్రిత్వశాఖలోని ఫుడ్ అండ్ డిస్ట్రిబ్యూషన్ (డీఎఫ్పీడీ) విభాగానికి ఆదాయం పన్ను శాఖ సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలే స్పష్టం చేస్తున్నాయి. ఈ క్రమంలో లబ్దిదారుల ఆధార్ నంబర్ లేదా పాన్ వివరాలను ఆదాయ పన్ను శాఖకు డీఎఫ్పీడీ ఇవ్వనుండగా దీని ఆధారంగా లబ్దిదారుని ఆర్థిక స్థితిగతులను ఆదాయపన్ను శాఖ నిర్ధారించి తిరిగి వివరాలను ఆహార శాఖకు అందించనుందని అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం రుణం లేకుండా ఏ పనులు ముందుకు సాగడంలేదు. పేద నుంచి మధ్య తరగతి వరకు రుణాలతో జీవనం సాగిస్తున్నారు. సదరు కుటుంబాలు ఇంటి నిర్మాణ రుణం తీసుకున్నా, ఇతర అవసరాల కోసం బ్యాంక్లు, ప్రవేట్ సంస్థల ద్వారా రుణం పొందాలన్నా ఆదాయపు పన్ను చెల్లించే వారికే రుణాలు అందిస్తున్నారు. వరసగా మూడేళ్లు ఆదాయపు పన్ను వివరాలు పరిశీలించాకే రుణం మంజూరు చేస్తున్నాయి. ప్రతీ పనికి ఆధార్ కార్డు ఇవ్వల్సిందే.దానికి అనుసంధానంగా పాన్ కార్డు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ క్రమంలో సదరు నిబంధనల పరిధిలోకి వేల కుటుంబాలు వచ్చే అవకాశం ఉంది. దీంతో తెల్లరేషన్ కార్డు నుంచి ఆదాయపు పన్ను చెల్లిస్తూ గృహ, వాహన ఇతర అవసరాల కోసం రుణాలు తీసుకున్న కుటుంబాలు వేలల్లో ఉన్నాయి. వారందరికీ ఈ నిబంధన పూర్తిస్థాయిలో అమలయితే మాత్రం తెల్ల రేషన్ కార్డులు కోల్పోతారు. దీంతో ఉచిత రేషన్ కార్డు రద్దవడంతోపాటు ఆరోగ్యశ్రీ ఇతర సంక్షేమ పథకాలకు దూరమవుతారు. కేంద్ర ఆదేశాలపై తెల్ల రేషన్ కార్డుదారుల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రేషన్ కార్డు అనుభవిస్తున్న వారిలో సంపన్నులెవ్వరూ లేరని, రుణం కోసం ఆదాయ పన్ను చెల్లించినట్లుగా చూపి రుణాలు తీసుకుంటున్నామని చెబుతున్నారు.

# ఔటర్‌పైకి డబుల్ డెక్కర్

- ఇంటర్ఛేంజ్ మరింత పెరగనున్న కనెక్టివిటీ
- అవుటర్ రింగ్ రోడ్డుపైకి మరింత అనుసంధానం
- రూపు రేఖలు మారనున్న శంషాబాద్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ మహానగరానికి మణిహారం అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్). అలాంటి ఓఆర్ఆర్ నగరం చుట్టూ 158 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. కారు ఎక్కి ఓఆర్ఆర్ మీదకు వెళితే చాలు అరగంటలో అనుకున్న ప్రదేశానికి వెళతారు. అయితే నగరం విస్తరిస్తున్న వేళ అవుటర్కు వేరే కనెక్టవిటీ రోడ్లను నిర్మించాలని సంబంధిత శాఖ భావిస్తోంది. అందులో భాగంగానే విస్తరణకు కూడా అడుగులు వేసింది. ఇందులో భాగంగా దక్షిణ హైదరాబాద్ నుంచి అవుటర్ రింగ్ రోడ్డుపైకి మరింత అనుసంధానం పెరగనుంది.పాత నగరం చుట్టు పక్కల చాలా ప్రాంతాల నుంచి అటు ఎయిర్పోర్టుకు, ఇటు ఐటీ కారిడార్కు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలు ఏర్పడుతుంది. బుద్వేల్ కొండపై మొత్తం 182 ఎకరాల్లో హెచ్ఎండీఏ అభివృఎద్ధి చేస్తున్న భారీ లేఅవుట్ నుంచి నేరుగా ఓఆర్ఆర్కు అనుసంధానం చేసే ప్రక్రియ కూడా జరుగుతోంది. దీనిలో భాగంగా తొలిసారి అవుటర్పైకి డబుల్ డెక్కర్ ఇంటర్ఛేంజ్ను నిర్మిస్తున్నారు.ఓఆర్ఆర్తో అనుసంధానం పనులు రెండు ప్రవేశ, రెండు నిష్క్రమణ మార్గాలతో రెండు లైన్లతో ఈ మార్గాన్ని సిద్ధం చేస్తున్నారు. ఈ పనులను హెచ్ఎండీఏ శరవేగంగా చేపడుతోంది. ఈ ఏడాదిలోనే అందుబాటులోకి తేవాలనేది హెచ్ఎండీఏ ప్రణాళిక రచిస్తోంది. ఇప్పటికే కోకాపేట వద్ద హెచ్ఎండీఏ అభివృఎద్ధి చేసిన 500 ఎకరాల నియోపోలీస్ లేఅవుట్తో అవుటర్ను అనుసంధానం చేశారు. ఇక్కడ 1.5 కిలోమీటర్ల పరిధిలో ట్రంపెట్ను నిర్మించారు. అటు గచ్చిబౌలి ఇటు ఎయిర్పోర్టు నుంచి వచ్చే వాహనాలు నేరుగా ఈ ట్రంపెట్ నుంచి నియోపోలీస్ లేఅవుట్కు చేరుకోవచ్చు. ఇదే తరహాలో బుద్వేల్ వద్ద కూడా నిర్మిస్తున్నారు.కొత్తగా హెచ్ఎండీఏ బుద్వేల్లో అభివృఎద్ధి చేస్తున్న భారీ లేఅవుట్తో ఈ ప్రాంతం రూపురేఖలే మారబోతున్నాయి. ఉస్మాన్సాగర్ పక్కనే ఈ భారీ లేఅవుట్ను సిద్ధం చేస్తోంది. తాజాగా ఇందులో మౌలిక వసతుల కోసం హెచ్ఎండీఏ రూ.380 కోట్ల నిధులను వెచ్చిస్తోంది. అంతర్గత రహదారులు, భూగర్భ కాలువలు, విద్యుత్తు ఇతర సౌకర్యాలు కల్పిస్తోంది. ఇందులో భాగంగా లేఅవుట్ నుంచి నేరుగా అవుటర్ రింగ్ రోడ్డు పైకి చేరుకునేందుకు డబుల్ డెక్కర్ ఇంటర్ ఛేంజ్ను నిర్మాణం చేస్తోంది. శంషాబాద్ వైపు ఎంట్రీ, ఎగ్జిట్తో పాటు పటాన్చెరు వైపు ఎంట్రీ, ఎగ్జిట్ ఉండనున్నాయి. ఈ రెండు లైన్లు ఒకదానిపై ఒకటి ఏర్పాటు చేయనున్నారు. అవుటర్పై ఇంతవరకు ఎక్కడా పై వంతెనలు నిర్మాణం అనేది చేపట్టలేదు. భారీ వాహనాల రాకపోకల నేపథ్యంలో ఈ జాగ్రత్తలను తీసుకున్నారు.

## ప్రజా సంక్షేమమే తొలి ప్రాధాన్యత : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నియోజకవర్గ అభివృఎద్ధితో పాటు ప్రజా సంక్షేమమే ముఖ్యమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఉన్నారు. ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి కాలనీలలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేయడంతో పాటు పలువురు ఆహ్వాన పత్రికలు అందజేశారు. సాయి గ్రామం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో125 - గాజులరామారం డివిజన్ సాయి గ్రామం కాలనీలో భూగర్భ డ్రైనేజ్ సదుపాయంతో పాటు కాలనీలోని లోతట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్న వర్షపు నీటి ప్రవాహ సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో కాలనీ అధ్యక్షులు అరుణ్ కుమార్ తో పాటుగా కాలనీ వాసులు ఉన్నారు.యండమూరి ఎం. గ్రీనరీ ఆప్షన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 125 - గాజుల రామారం డివిజన్ యండమూరి ఎం.గ్రీనరీ ఆప్షన్స్ కాలనీ నందు అంతర్గత రోడ్లను అభివృఎద్ధి చేయడంతో పాటు వీధి దీపాలను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.

# ఈ దేశానికి స్వచ్ఛమైన పౌరులు కావాలి

- ఆనంద్ మహీంద్రా పిలుపు
- ఘనంగా మహీంద్రా యూనివర్సిటీ నాల్గవ స్నాతకోత్సవం
- కంప్యూటర్ విభాగంలో బంగారు పతకం అందుకున్న శరత్ చంద్ర
- ట్రాన్స్ పోర్ట్ విభాగంలో సోదాదాసి రాహుల్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహీంద్రా విశ్వవిద్యాలయం తన నాల్గవ వార్షిక స్నాతకోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 950 మంది విద్యార్థులు మరియు 13 మంది డాక్టరేట్ (పీహెచ్డీ) పరిశోధకులు డిగ్రీలు అందుకున్నారు. ఈ సభ 2022 నుండి నిర్వహిస్తున్న సాంప్రదాయ కార్యక్రమాలలో ఒకటిగా, ఇంజినీరింగ్, మేనేజ్మెంట్, న్యాయశాస్త్రం, విద్య పాఠశాలల నుంచి పట్టభద్రులుగా విద్యార్థుల విజ్ఞానానికి సమాజానికి అందించిన సేవలకు గౌరవం కలిగించింది. ఈ ఏడాది స్నాతకోత్సవంలో ప్రత్యేకత ఏమిటంటే మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.టెక్) కోర్సు విద్యార్థులు మొదటిసారిగా పట్టాలు పొందారు. కంప్యూటర్ ఎయిడెడ్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ విభాగంలో శరత్ చంద్ర అత్యున్నతమైన సిజిపిఏ 10 తో బంగారు పతకం పొందారు. ట్రాన్స్పోర్టేషన్ ఇంజినీరింగ్ విభాగంలో సోదాదాసి రాహుల్ సిజిపిఏ 9.81 తో బంగారు పతకాన్ని సాధించారు. 21 మంది ప్రతిభావంతులకి బంగారు పతకాలు ప్రదానం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి మహీంద్రా విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి డా. రెడ్డీస్ ల్యాబొరేటరీస్ వైస్ ప్రెసిడెంట్ మేనేజింగ్ డైరెక్టర్ జివి ప్రసాద్, టెక్ మహీంద్రా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ మోహిత్ జోషి,అతిథులుగా పాల్గొన్నారు.విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. యజులు మేధూరి గత సంవత్సరం విశ్వ విద్యాలయ అభివృఎద్ధిపై సమగ్ర నివేదికను సమర్పించారు. స్వచ్ఛమైన ప్రపంచానికి పౌరులు కావాలి. ఈ సందర్భంగా ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ మీరు ఉత్తమ ప్రపంచానికి స్వీయ బాధ్యతతో నిలిచే పౌరులు కావాలి అని అన్నారు.సహానుభూతి, విశ్లేషణాత్మక ఆలోచన, నైతిక విలువలు ఆధారంగా, విద్యార్థులు స్థిరత్వం, సమానత్వం న్యాయం కలిగిన భవిష్యత్తు కోసం శిల్పులుగా మారాలి అని సూచించారు. డా. మేధూరి మాట్లాడుతూ భవిష్యత్ విద్యను రూపుదిద్దే వారు విజనరీ మైండ్స్ కావాలనీ, విద్యార్థులు ఉద్యోగాల కోసం మాత్రమే కాక, ప్రపంచాన్ని మారుస్తానని సిద్ధమవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎం.బి.ఏ),బ్యాచిలర్ ఆఫ్ లాజ్ (ఎల్.ఎల్.బి),మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ (ఎం.ఎ),బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ (బి.టెక్) నానో టెక్నాలజీ సహా పలు కోర్సుల విద్యార్థుల విద్యా విజయాలు ఉల్లాసంగా జరుపుకున్నారు. అంతిమంగా చెప్పాలంటే, ఈ స్నాతకోత్సవం విద్యార్థుల విజ్ఞానానికి, విశ్వవిద్యాలయ ప్రగతికి, సమాజ సేవకు అద్భుత ప్రదర్శనగా నిలిచింది.



# ధర్మస్థలిలో శవాల గుట్టలు

**తెరవెనుక ఏం జరిగిందన్న యక్ష ప్రశ్నలు**
**మారణ కాండపై సిట్ విచారణలు**
**వెలుగు చూస్తున్న ఆసక్తికర విషయాలు**

కర్ణాటకలోని ధర్మస్థలం.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. మళయాల క్రైమ్ థ్రిల్లర్ సినిమాకు ఏ మాత్రం తగ్గకుండా ఇక్కడ జరుగుతున్న పరిణామాలు ఆసక్తి కలుగుతున్నాయి. ఒక్కడు. ఎస్ ఒకే ఒక్కడు. పాపభీతితో నోరువిప్పాడు. ప్రాణభయంతోనే ఆ పనిచేశానంటున్నాడు. లెక్కలేనన్ని శవాలను అతనే పూడ్చేశాడు. అనాథశవాలు కాదు. రాబందుల్లాంటి మనుషులు రాక్షసంగా పీక్కుతిన్న శవాలు. స్కూలుకెళ్లే పిల్లలు, ఒంటరి మహిళలు, నోరెత్తలేని పేదలు.. ఇలా వందలమంది శవాలు. ఒంటిమీద నూలుపోగులేని మృతదేహాలు. ధర్మస్థల మట్టిలో వాటి అవశేషాలకోసం అన్వేషణ మొదలైంది అసలు ధర్మస్థలలో ఏం జరుగింది..? పెద్ద సంఖ్యలో డెడ్ బాడీలను తాను వుడ్చిపెట్టానని వాచ్ మెన్ ఎందుకు చెప్పాడు. అసలు ఈ డెడ్ బాడీలు ఎవరివి అనే చర్చ జరుగుతోంది..

కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో వెలుగులోకి వచ్చిన ఒక సంఘటన ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. శాంతి, సేవ, సాంప్రదాయాలకు చిహ్నంగా నిలిచే ఈ ఆలయ పరిసరాల్లో మానవ అవశేషాలను వూడ్చిపెట్టినట్లు ఒక వాచ్మన్ ఆరోపణలు చేయడంతో కలకలం రేపింది. తాజాగా ఈ ఊరిలో మానవ అవశేషాలను గుర్తించడం మరింత హాట్ టాపిక్ గా మారింది. అసలు ధర్మస్థలంలో మిస్టరీ ఏంటి..? వాచ్మన్ ఈ ఆరోపణలు ఎందుకు చేశాడు? దేశవ్యాప్తంగా ఈ కేసుపై ఎలాంటి చర్చ జరుగుతోంది?

ఒక్కడు. ఎస్ ఒకే ఒక్కడు. పాపభీతితో నోరువిప్పాడు. ప్రాణభయంతోనే ఆ పనిచేశానంటున్నాడు. లెక్కలేనన్ని శవాలను అతనే వూడ్చేశాడు. అనాథశవాలు కాదు. రాబందుల్లాంటి మనుషులు రాక్షసంగా పీక్కుతిన్న శవాలు. స్కూలుకెళ్లే పిల్లలు, ఒంటరి మహిళలు, నోరెత్తలేని పేదలు.. ఇలా వందలమంది శవాలు. ఒంటిమీద నూలుపోగులేని మృాఎతదేహాలు. ధర్మస్థల మట్టిలో వాటి అవశేషాలకోసం అన్వేషణ మొదలైంది కర్ణాటకలోని ధర్మస్థలం.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. మళయాల క్రైమ్ థ్రిల్లర్ సినిమాకు ఏ మాత్రం తగ్గకుండా ఇక్కడ జరుగుతున్న పరిణామాలు ఆసక్తి కలుగుతున్నాయి. అసలు ధర్మస్థలలో ఏం జరుగింది..? పెద్ద సంఖ్యలో డెడ్ బాడీలను తాను వుడ్చిపెట్టానని వాచ్ మెన్ ఎందుకు చెప్పాడు..? అసలు ఈ డెడ్ బాడీలు ఎవరివి అనే చర్చ జరుగుతోంది..

కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లాలో ఉన్న ధర్మస్థల శ్రీ మంజునాథ స్వామి ఆలయం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. శతాబ్దాల నాటి చరిత్ర కలిగిన ఈ ఆలయం శాంతి, సేవ, ధర్మం, సామాజిక న్యాయానికి చిహ్నంగా నిలుస్తుంది. చంద్రవంశీయ హెగ్గడే కుటుంబం నిర్వహణలో, డి. వీరేంద్ర హెగ్గడే నేతృాఎత్వంలో, ఈ ఆలయం అన్నదానం, విద్య, వైద్యం, గ్రామీణాభివృాఎద్ధి వంటి సేవల ద్వారా లక్షలాది భక్తుల విశ్వాసాన్ని పొందింది. రోజూ వేల సంఖ్యలో భక్తులు సందర్శించే ఈ ఆలయం పారదర్శకమైన నిర్వహణకు పేరుగాంచింది. అయితే, ఇటీవల ఒక వాచ్మన్ ఆరోపణలతో ఈ ఆలయం సంచలన వార్తల్లో నిలిచింది, దీంతో భక్తుల్లో ఆందోళన నెలకొంది.

**వాచ్మన్ ఆరోపణలు ఏంటి..?**

ధర్మస్థల ఆలయంలో వాచ్మన్గా పనిచేస్తున్న ఒక వ్యక్తి దక్షిణ కన్నడ పోలీసులకు ఇచ్చిన స్టేట్మెంట్తో ఈ కేసులో సంచలనంగా మారింది. సంచలనం కోసం చెప్పలేదతను. ఆధారాలు చూపిస్తానంటున్నాడు. ఎవరు చేశారో చెబుతానంటున్నాడు. ఎవరూ నమ్మరేమోనని తాను వూడ్చిన ఓ శవం ఎముకలను ఫొటోలు తీసి చూపించాడు. తనను ఎవరైనా చంపేసినా నిజం బయటికి రావాలని తనకు తెలిసిందంతా సీల్డ్ కవర్లో పెట్టి సుప్రీంకోర్టు న్యాయవాదికి ఇచ్చాడు. లైడిటెక్టర్ పరీక్షకైనా రెడీ అంటున్నాడు. తాను వూడ్చేసిన మృాఎతదేహాల్లో 12నుంచి 15ఏళ్ల అమ్మాయిలతో పాటు మహిళలు, మగవారు కూడా ఉన్నారని ఆనవాళ్లు చెబుతున్నాడు. తీవ్ర గాయాలు, యాసిడ్తో కాల్చేసిన మృాఎతదేహాలను అతను వూడ్చేవాడు. లేదంటే చంపేస్తామని పని వురమాయించినవారు బెదిరించేవారు. తమ మాట వినకుంటే కుటుంబాన్ని చంపేస్తామని బెదిరించారంటున్నాడు ఆ సాక్షి. ఈ శవాలు ఎవరివి, ఎందుకు చనిపోయారో తనకు తెలియదని గతంలో ఇక్కడ పనిచేసిన వాచ్ మెన్ చెప్పాడు. ఈ ఆరోపణలు స్థానికంగా భయాందోళనలను రేకెత్తించాయి. ఈ శవాలు ఆలయంలో చనిపోయిన భక్తులవా? లేక ఇతర కారణాలతో సంబంధం ఉందా? అనే ప్రశ్నలు తలెత్తాయి. వాచ్మన్ మాటలు ఆలయ నిర్వహణపై సందేహాలను లేవనెత్తాయి, దీంతో పోలీసులు దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృాఎందాలను ఏర్పాటు చేసి.. సమీపంలో తవ్వకాలు చేపట్టారు. పోలీసుల దర్యాప్తులో కొన్ని కీలక విషయాలు బయటపడ్డాయి. ఆలయ ఆవరణలోని కొన్ని అనుమానాస్పద ప్రాంతాల్లో త్రవ్వకాలు చేపట్టి, మానవ అవశేషాలను గుర్తించారు. ఫోరెన్సిక్ సైన్సెస్ డిపార్ట్మెంట్ బృాఎందాలు ఈ అవశేషాలను సేకరించి, డిఎన్ఏ పరీక్షల కోసం ల్యాబ్కు పంపాయి. ఈ అవశేషాలు ఎవరివి, ఎప్పటివి, ఎలా అక్కడ చేరాయనే దానిపై దర్యాప్తు చేస్తున్నారు. వాచ్మన్ స్టేట్మెంట్ ఆధారంగా, పోలీసులు ఖాళీ స్థలాల్లో త్రవ్వకాలు కొనసాగిస్తున్నారు. ఆలయంలో గతంలో పనిచేసిన కొంతమంది కార్మికులను, భద్రతా సిబ్బందిని విచారిస్తున్నారు. వాచ్మన్ ఆరోపణల్లో పేర్కొన్న అధికారులు ఎవరనే దానిపై పోలీసులు దృష్టి సారించారు.

## మునుపటి తవ్వకాలు ఇలా..



బుధవారం నాటికి ఈ కేసులో గుర్తించిన మొదటి 5 ప్రదేశాలలో మానవ అవశేషాలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఈ ప్రాంతాల్లో మొదటిది నేత్రావతి నది ఒడ్డున ఉంది. ఈ ప్రాంతాన్ని సమాచారం అందించిన వ్యక్తి సమక్షంలోనే తవ్వారు. అధికారులు, ఫోరెన్సిక్ నిపుణులు, రెవెన్యూ శాఖ సిబ్బంది జేసీబీతో లోతుగా తవ్వకాలు జరిపినప్పటికీ ఆ స్థలం నీళ్లు వచ్చాయి తప్ప.. అక్కడ ఎటువంటి మానవ అవశేషాలు లభించలేదు. ఆరో ప్రాంతంలో లభ్యమైన ఈ మానవ అస్థిపంజర అవశేషాలు, సమాచారం ఇచ్చిన వ్యక్తి చేసిన వాదనలను ధ్రువీకరించడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఈ ఆధారాలు ధర్మస్థల సామూహిక ఖననాల కేసు దర్యాప్తుకు కొత్త దిశానిర్దేశం చేయనున్నాయి.

## విచారణలో కీలక మలుపు

ఘటనాస్థలిలో ఉన్న ఫోరెన్సిక్ బృాఎందం లభ్యమైన అస్థిపంజర అవశేషాలను తదుపరి సమగ్ర దర్యాప్తు కోసం భద్రపరిచింది. మరిన్ని ఆధారాలను గుర్తించడంతో సహాయపడేందుకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ను కూడా ఆ ప్రాంతానికి తీసుకువచ్చారు. చాలా కాలం క్రితం జరిగిన సంఘటనలు కావడంతో.. కాలం, పర్యావరణ పరిస్థితుల కారణంగా ఎముకలు చెల్లాచెదురుగా ఉండవచ్చని భావించి, తవ్వకాలు మరింత విస్తృాఎతం చేశారు. సమాచారం అందించిన వ్యక్తి ఈ ఆరో ప్రాంతంలో రెండు మృాఎతదేహాలను వూడ్చిపెట్టినట్లు పేర్కొన్నారు. దర్యాప్తు అధికారులు ప్రస్తుతం ఈ అంచనాతోనే తమ విచారణను కొనసాగిస్తున్నారు. పోలీసు వర్గాల ప్రకారం.. లభ్యమైన అస్థిపంజర అవశేషాలు తీవ్రంగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్నాయి. వీటితో పాటు సాక్ష్యాలను మరింత పటిష్టం చేసే ప్రయత్నాల్లో భాగంగా తాడు, బట్టలు, ఒక ప్రింటర్, ఒక ల్యాపటాప్ వంటి అదనపు వస్తువులను కూడా ఈ ప్రదేశం నుంచి సేకరించారు. ఇవన్నీ దర్యాప్తులో కీలక పాత్ర పోషించనున్నాయి.



## వందల మంది మిస్సింగ్?



కర్ణాటకలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన ధర్మస్థళ పరిసరాల్లో పలువురు మహిళలను దారుణంగా హింసించి, కడతేర్చారన్న ఆరోపణలు రాష్ట్రాన్ని కుదిపేస్తున్నాయి. అవన్నీ అనుమానాస్పద రీతిలో అదృాఎశ్యమైన వారివని, లైంగిక దాడులకు గురై చనిపోయినట్లు అనుమానాలున్నట్లు ఆ వ్యక్తి లేఖలో పేర్కొనడం అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. గత పదేళ్లలో.. ధర్మస్థళ, బెళ్తంగడి, ఉజిరె పీఎస్ల పరిధిలో 450 మంది అనుమానాస్పదంగా కనిపించకుండా పోయారు. వీటిలో ఒక్క కేసునూ పూర్తి స్థాయిలో విచారించలేదన్న ఆరోపణలు ఉన్నాయి. పేదలు నోరు మెదపకుండా డబ్బుతో నోరు మూయించారని వామపక్షాలు ఆరోపిస్తున్నాయి. 2014లో కూడా ఒక కళాశాల విద్యార్థి(20)ని హత్యాచారానికి గురైంది. స్థానిక మోతుబరి కుటుంబానికి చెందినవారు సామూహిక అత్యాచారానికి పాల్పడి, హత్య చేశారని ఆమె కుటుంబ సభ్యులు పలు ప్రజా సంఘాలతో కలిసి అప్పట్లోనే ఆందోళనలు చేశారు. తమకు అనుమానం ఉన్న కొందరు వ్యక్తులను విచారిస్తే వాస్తవాలు బయటకు వస్తాయంటూ బాధితురాలి తల్లి సుజాత భట్ తాజాగా కోర్టు దృాఎష్టికి తీసుకువెళ్లారు.



**వాచ్మన్ ఆరోపణల వెనుక కారణాలు..**

వాచ్మన్ ఈ ఆరోపణలు ఎందుకు చేశాడనే ప్రశ్న ఇప్పుడు కీలకంగా మారింది. గతంలో ఆలయంలో రాత్ర వేళల్లో అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినట్లు వాచ్ మెన్ చెబుతున్నాడు. కొన్ని శవాలు రాత్రుళ్లు కనిపించి, ఉదయానికి అవి అదృాఎశ్యమయ్యాయని ఆలయంలో ఆకస్మిక మరణాలు, గాయాలతో చనిపోయిన వారి అంత్యక్రియలు ఎక్కడ జరిగాయో కూడా తెలిసేది కాదని అతను చెప్పాడు. 2014లో అతని కుటుంబానికి చెందిన ఒక అమ్మాయిని కూడా కొందరు వేధించటంతో కుటుంబంతో సహా రాత్రకిరాత్ర వేరేచోటికి పారిపోయాడు. పాపభీతి వెంటాడిందో ఏమో.. ఆ మృతదేహాలు గుర్తుకొచ్చి నిద్రలేని రాతలెన్నో గడిపాడేమో. మౌనంగా ఉండటానికి మనసు ఒప్పుకోవడం లేదంటూ బయటికొచ్చాడు. దిక్కులేని శవాల్లో వూడ్చేసిన ఆ మృతదేహాలకు అంత్యక్రియలు జరిగితే తన అపరాధ భావం కాస్తయినా తగ్గి వారి ఆత్మకు శాంతి కలుగుతుందని భావిస్తున్నాడు. నిందితులెంతో పలుకుబడి ఉన్నవారని, వ్యతిరేకించేవారిని చంపేస్తారని సంచలన స్టేట్మెంట్ ఇస్తున్నాడు. ఈ సంచలనాన్ని బయటపెట్టిన వ్యక్తి వివరాలను రహస్యంగా ఉంచారు. ఇప్పుడంతా అతన్ని భీమా అని పిలుచుకుంటున్నారు. రహస్య ప్రదేశంలో ఉంచి, పేరు, రూపం ఇతర వివరాలు బయటికి రాకుండా చూసుకుంటున్నారు. ఈ ఆరోపణలు ఆలయంలో సరైన రికార్డు నిర్వహణ లేకపోవడం, లేదా కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా జరిగాయా అనే అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. వాచ్మన్ ఈ విషయాన్ని బయటపెట్టడానికి వ్యక్తిగత కారణాలు ఉన్నాయా అనేది కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**ఆలయంపై కుట్ర**

అయితే ఇది ఆలయంపై జరుగుతున్న కుట్ర అని కొందరు కొట్టిపడేస్తున్నారు. ధర్మస్థల ఆలయ నిర్వాహకులు ఈ ఆరోపణలపై స్పందిస్తూ ఆలయం పారదర్శకమైన నిర్వహణకు కట్టుబడి ఉందని ఈ ఆరోపణలు నిజమైనవైతే, వాటిని పూర్తిగా విచారిస్తామని అని పేర్కొన్నారు.

డి. వీరేంద్ర హెగ్గడే ఈ విషయంపై పోలీసు దర్యాప్తుకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అయితే ఈ సంఘటన దేశవ్యాప్తంగా ఆధ్యాత్మికత, ఆలయ నిర్వహణ, మరియు విశ్వాస వ్యవస్థలపై తీవ్ర చర్చకు దారితీసింది. కొందరు ఇది ఆలయ నిర్వహణలో అవకతవకల కారణంగా జరిగిన ఒక దుర్ఘటన కావచ్చు అని అంటుండగా, మరికొందరు ఇది రాజకీయ కుట్ర కావచ్చు అని అనుమానిస్తున్నారు.



## ప్రత్యేక దర్యాప్తు బృందం



ఈ కేసు విచారణ కోసం నలుగురు ఐపీఎస్ల ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది కర్ణాటక ప్రభుత్వం. సిట్ ఐదుగంటలపాటు భీమాను విచారించింది. అతను చెప్పిన 13 ప్రదేశాలలో అధికారయంత్రాంగం తవ్వకాలు మొదలుపెట్టింది. కూలీలు, చిన్న యంత్రాలు, జాగిలాల సాయంతో ధర్మస్థల పరిసరాల్లో మృతదేహాల కోసం తవ్వకాలు ప్రారంభమయ్యాయి. భారీ భద్రత మధ్య నాలుగురోజులుగా తవ్వకాలు కొనసాగుతున్నాయి. మొదట తవ్విన ఐదు చోట్ల ఎలాంటి అవశేషాలు లభించలేదు. కానీ ఆరో ప్రదేశంలో 15 మానవ ఎముకలు, కొన్ని లోదుస్తులు లభ్యమయ్యాయి. అవి ఇద్దరు మహిళలవని ప్రాథమికంగా అంచనావేస్తున్నారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం ల్యాబ్కు పంపించారు.

# ‘సైనికులు, పౌరుల ప్రాణాల కంటే డబ్బే ముఖ్యమా’







- బీసీసీఐపై ఎంపీ ప్రియాంక చతుర్వేది ఫైర్
- బీసీసీఐ రక్తపు సొమ్మును సంపాదించాలని అనుకుం టోందని విమర్శ

ఆసియాకప్లో భాగంగా భారత్- పాకిస్థాన్ మధ్య దుబాయ్ వేదికగా మ్యాచ్లు జరపాలన్న నిర్ణయంపై శివసేన (ఉద్ధవ్ వర్గం) ఎంపీ ప్రియాంక చతుర్వేది మండిపడ్డారు. సైనికులు, పౌరుల ప్రాణాల కంటే బీసీసీఐకి డబ్బే ముఖ్యమైపోయిందని దుయ్యబట్టారు. ఈమేరకు ఎక్స్లో ఆమె విమర్శలు గుప్పించారు.'ఆసియా కప్లో సెప్టెంబర్ 14న భారత్-పాక్ మ్యాచ్ జరగనుంది. మళ్లీ సూపర్ ఫోర్, ఫైనల్స్లోనూ ఇరుజట్లు తలపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ సంపాదించాలనుకుంటున్నది రక్తపు సొమ్ము మాత్రమే కాదు వినాశకరమైన డబ్బు' అని ప్రియాంక చతుర్వేది ఆరోపించారు.

**మ్యాచ్ అవసరమా?**

జమ్ముకశ్మీర్లో పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్థాన్తో ఉన్న పలు ఒప్పందాల నుంచి భారత్ వైదొలిగింది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఇటీవల వరల్డ్ ఛాంపియన్షిప్ లెజెండ్స్ టోర్నీలోనూ పాక్ ఛాంపియన్స్తో ఆడేందుకు భారత ఆటగాళ్లు నిరాకరించడంతో ఆ మ్యాచ్ రద్దైంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆసియాకప్లో భారత్-పాక్ మ్యాచ్ నిర్వహణకు బీసీసీఐ అంగీకరించడం వివాదాస్పదమైంది.కాగా, సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈ వేదికగా టోర్నీ నిర్వహించనున్నట్లు ఇటీవల ఆసియా క్రికెట్ కౌన్సిల్ ప్రకటనను విడుదల చేసింది. ఈ టోర్నీలో గ్రూప్ దశలో భారత్- పాకిస్థాన్ రెండు మ్యాచ్లు ఆడనున్నాయి. సెప్టెంబర్ 14, 21 తేదీ (గ్రూప్, సూపర్ 4 దశ)ల్లో ఈ మ్యాచ్లు ఉన్నాయి. అయితే పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్తో మ్యాచ్లు ఆడకూడదని ఫ్యాన్స్ డిమాండ్ చేశారు. దీనికి పలువురు మాజీలు సైతం మద్దతిచ్చారు. ఈ క్రమంలోనే రీసెంట్గా వరల్డ్ ఛాంపియన్షిప్ లెజెండ్స్ టోర్నమెంట్లో కూడా భారత్- పాక్ మ్యాచ్ క్యాన్సిల్ అయ్యింది. వాస్తవానికి 2025 ఎడిషన్ ఆసియా కప్ టోర్నీకి ఆతిథ్య హక్కులు భారత్కు ఉన్నాయి. అయితే భారత్లో ఆడేందుకు పాక్ అంగీకరించకపోవడంతో టోర్నీని యూఏఈ వేదికగా నిర్వహించాలని నిర్ణయించారు.అయితే ఆసియా కప్ షెడ్యూల్ చూసిన తర్వాత ఫ్యాన్స్ బీసీసీఐపై మండిపడుతున్నారు. బాయ్కాట్ ఆసియా కప్ అనే హ్యాష్ట్యాగ్ను సోషల్ మీడియాలో ట్రెండ్ చేశారు. ఆసియా కప్లో భారత్- పాక్ మ్యాచ్ నిర్వహణపై బీసీసీఐ మరోసారి ఆలోచించాలని కామెంట్లు చేశారు. బీసీసీఐ, దేశ ప్రజల మనోభావాల కంటే ఎక్కువగా కమర్షియల్గా ఆలోచిస్తుందని విమర్శలు గుప్పించారు.

# 91 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో టీమ్ ఇండియా రేర్ రికార్డు

## ఒకే టెస్టు సిరీస్లో నలుగురు బ్యాటర్లు 500కి పైగా పరుగులు



ఇంగ్లాండ్ వేదికగా జరుగుతున్న అండర్సన్-తెందూల్కర్ ట్రోఫీలో టీమ్ ఇండియా బ్యాటర్లు అదరగొడుతున్నారు. 91 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలోనే అరుదైన రికార్డును సృష్టించారు. భారత కెప్టెన్ శుభ్ మన్ గిల్, (91 ఏళ్ల తర్వాత తొలిసారి టెస్ట్ సిరీస్లో 500 పరుగులు చేసిన ముగ్గురు బ్యాట్స్మెన్ 3 భారత బ్యాట్స్మెన్) కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా ఈ సిరీస్లో 500 కంటే ఎక్కువ పరుగులు సాధించారు. ఇలా ఒక టెస్ట్ సిరీస్లో ముగ్గురు భారత బ్యాటర్లు 500 కంటే ఎక్కువ పరుగులు చేయడం ఇదే మొదటిసారి.

**జడేజా అదుర్స్**

ఇంగ్లాండ్తో జరుగుతున్న ఐదు మ్యాచ్ల టెస్ట్ సిరీస్లో టీమ్ ఇండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా తన బ్యాటింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఐదు టెస్టుల్లో కలిపి 500కి పైగా పరుగులు చేశాడు. భారత జట్టు తరపున జడేజా ఒక టెస్ట్ సిరీస్లో 500 పరుగులు చేయడం తన కెరీర్లో ఇదే తొలిసారి. ఓవల్ వేదికగా జరుగుతున్న చివరి టెస్టులో ఈ ఫీట్ను అందుకున్నాడు జడ్డూ.

**హయ్యెస్ట్ స్కోరు గిల్దే**

ప్రస్తుతం జరుగుతున్న అండర్సన్-తెందూల్కర్ ట్రోఫీలో టీమ్ ఇండియా తరపున అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడు శుభ్ మన్ గిల్. 5 టెస్టుల్లో 754 పరుగులు బాది సిరీస్ టాప్ స్కోరర్గా నిలిచాడు. అందులో ఒక డబుల్ సెంచరీ, మూడు సెంచరీలు ఉన్నాయి. భారత ఓపెనర్ కేఎల్ రాహుల్ ఐదు మ్యాచుల్లో 532 పరుగులు చేశాడు. రవీంద్ర జడేజా ఐదు మ్యాచుల్లో 500 రన్స్ బాదాడు. అలాగే పంత్ 4 టెస్టుల్లో 479 పరుగులు చేశాడు. యశస్వీ జైస్వాల్ 411 రన్స్ సాధించాడు.

**400కు పైగా రన్స్ బాదిన ఐదు బ్యాటర్లు**

ప్రస్తుతం జరుగుతున్న సిరీస్లో మొత్తం ఐదుగురు టీమ్ ఇండియా బ్యాటర్లు 400 కంటే ఎక్కువ పరుగులు సాధించారు. ఇంగ్లాండ్లో 1989లో జరిగిన యాషెస్ సిరీస్లో ఐదుగురు ఆసీస్ బ్యాటర్లు 400కు పైగా రన్స్ చేశారు. మార్క్ టేలర్ (834), డీన్ జోన్స్ (566), స్టీవ్ వా (506), అలన్ బోర్డర్ (442), డేవిడ్ బూన్ (442), బ్యాగీ గ్రీన్స్ (400) రన్స్ చేశారు. ఈ రికార్డును అండర్సన్- తెందూల్కర్ ట్రోఫీలో భారత ఆటగాళ్లు సమం చేశారు.

**తొలి టెస్టు ఎప్పుడు ఆడిందంటే?**

కాగా, టీమ్ ఇండియా 1932 జూన్లో ఇంగ్లాండ్తో లార్డ్స్లో తొలి టెస్ట్ మ్యాచ్ను ఆడింది. కానీ తొలి టెస్ట్ సిరీస్ 1933-34లో స్వదేశంలో ఇంగ్లాండ్తో తలపడింది. ఆ సిరీస్లో టీమ్ ఇండియా తరపున లాలా అమర్నాథ్ అత్యధిక పరుగులు (203) చేశాడు. అయితే 91 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో ఏ సిరీస్లో ముగ్గురు భారత బ్యాటర్లు 500కి పైగా పరుగులు చేయలేదు. కానీ తాజాగా జరుగుతున్న టెస్టు సిరీస్లో టీమ్ ఇండియా క్రికెటర్లు ఈ ఫీట్ను సాధించారు.

**ఈ మ్యాచ్ లో గెలిస్తే సిరీస్ డ్రా- లేదంటే?**

ప్రస్తుతం జరుగుతున్న అండర్సన్- తెందూల్కర్ ట్రోఫీలో ఇంగ్లాండ్ జట్టు ముందంజలో ఉంది. 2-1తో ఆధిక్యాన్ని కనబరుస్తోంది. ఓవల్ వేదికగా జరుగుతున్న ఆఖరి మ్యాచ్ ఫలితం బట్టి సిరీస్ డ్రాగా ముగుస్తుందా? లేదా ఇంగ్లాండ్ వశమవుతుందా? అనేది తేలుతుంది. ఆఖరి టెస్టులో ఇంగ్లాండ్ విజయానికి మరో 324 పరుగులు అవసరం. భారత్ గెలుపునకు 8 వికెట్లు కావాలి.

# విడాకులపై సైనా-కశ్యప్ యూటర్న్



- మళ్లీ ప్రయత్నిస్తున్నామంటూ పోస్ట్
- మళ్లీ ఒక్కటైన బ్యాడ్మింటన్ జంట సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్

ఇటీవలె విడిపోతున్నట్లు ప్రకటించిన బ్యాడ్మింటన్ జంట సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ మళ్లీ ఒక్కటయ్యారు. ఈ మేరకు “మళ్లీ ప్రయత్నిస్తున్నాం” అంటూ సైనా శనివారం ఇన్స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. “కొన్నిసార్లు దూరం వల్ల ఉనికి విలువ తెలుస్తుంది. బంధాన్ని కొనసాగించేందుకు మేము మళ్లీ ప్రయత్నిస్తున్నాం” అని పోస్ట్లో పేర్కొంది. కశ్యప్తో కలిసి ఉన్న ఫొటోను ఆమె షేర్ చేశారు.కాగా, అంతకుముందు గత నెలలో సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ తమ ఏడేళ్ల వివాహ బంధానికి ముగింపు పలుకుతున్నట్లు ఇన్స్టాగ్రామ్ వేదికగా స్వయంగా సైనా వెల్లడించారు. ఎంతో ఆలోచించి, చర్చించిన అనంతరం తాను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు సైనా ప్రకటించారు. “జీవితం కొన్ని సార్లు మనల్ని విభిన్న మార్గంలోకి తీసుకెళ్తుంది. సుదీర్ఘ చర్చలు ఎన్నో ఆలోచనల తర్వాత నేను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నాం. ప్రశాంతతను ఎంచుకున్నాం. ఈ సమయంలో మా గోప్యతకు గౌరవం ఇస్తారని భావిస్తున్నాం” అని సైనా తన పోస్ట్లో రాసుకొచ్చారు.హైదరాబాద్లోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ తీసుకుంటుండగా వీరి మధ్య స్నేహం మొదలైంది. ఆ తర్వాత ప్రేమగా మారగా, 2018లో సైనా, కశ్యప్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు.

గత కొంతకాలంగా వరుసగా గాయాల బారిన పడిన సైనా, ఫామ్ను కోల్పోయారు. చివరిసారిగా 2023 జూన్లో ప్రొఫెషనల్ సర్క్యూట్లో ఆడారు. తాను ఆర్థరైటిస్తో బాధపడుతున్నట్లు గతేడాది ప్రకటించిన సైనా, కెరీర్పై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. సైనా ఒలింపిక్ కాంస్య పతకం, ప్రపంచ నెంబర్ వన్ ర్యాంకింగ్తో ప్రపంచ ఐకాన్గా మారారు.సైనా అద్భుత కృషికి గానూ 2009లో అర్జున అవార్డు, 2010లో రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డులన్ను ఆమె అందుకున్నారు. సైనా ప్రధాన బ్యాడ్మింటన్ పోటీల్లో భారత్కు ప్రాతినిధ్యం వహించడమే కాక వివిధ ట్రోఫీలు, పతకాలను కూడా సాధించారు. క్రీడల్లో ప్రపంచ నంబర్ 1 ర్యాంకింగ్ను కలిగి ఉన్న ఏకైక భారత మహిళా క్రీడాకారిణిగా రికార్డ్ నెలకొల్పారు.మరోవైపు, కాంపిటీటివ్ బ్యాడ్మింటన్కు రిటైర్మెంట్ ప్రకటించిన కశ్యప్, ఆ తర్వాత కోచింగ్పై దృష్టిపెట్టారు. కశ్యప్ ప్రపంచ టాప్ 10లోకి ప్రవేశించి 2014 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాన్ని గెలుచుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత ఒక భారతీయ బ్యాడ్మింటన్ ఆటగాడు కామన్వెల్త్ క్రీడల్లో బంగారు పతకం సాధించడం అదే తొలిసారి.

# ప్రపంచ ఛాంపియన్షిప్ లెజెండ్స్పై పీసీబీ నిషేధం




పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్లో ప్రపంచ ఛాంపియన్షిప్ లెజెండ్స్ లో తమ ఆటగాళ్లు పాల్గొనకుండా పూర్తి నిషేధం విధించింది. టోర్నమెంట్ నిర్వాహకులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్తో ఏ స్థాయిలోనూ క్రికెట్ ఆడకూడదని టీమ్ఇండియా మాజీలు గట్టిగా చెప్పారు. వరల్డ్ ఛాంపియన్షిప్ లెజెండ్స్ టోర్నీలో పాక్తో రెండు మ్యాచుల్లో తలపడే పరిస్థితి ఎదురైంది. ఒకటి లీగ్ స్టేజ్లో కాగా.. రెండోది సెమీస్. ఇండియా ఛాంపియన్స్ మాత్రం నిస్సంకోచంగా పాక్తో మ్యాచ్లను రద్దు చేసుకుంది. భారత్ సెమీస్ను బహిష్కరించడంతో పాక్ ఫైనల్కు చేరుకుంది. ఈక్రమంలో తాము ఒకవేళ టైటిల్ పోరుకు అర్హత సాధించి అక్కడా పాక్ ప్రత్యర్థిగా వచ్చినా ఇదే నిర్ణయం తీసుకొనేవాళ్లమని ఇండియా ఛాంపియన్స్ ప్లేయర్లు పేర్కొన్నారు.

గ్రూప్ మ్యాచ్లో పాకిస్థాన్తో ఆడేందుకు భారత్ నిరాకరించిన సమయంలో ఇరు జట్లకు పాయింట్లను ఇవ్వడాన్ని పీసీబీ తప్పుబట్టింది. ఇది పక్షపాత వైఖరి అని పేర్కొంది. మోహ్సిన్ నఖ్వీ అధ్యక్షతన జరిగిన పీసీబీ సమావేశంలో దీనిపై చర్చించి తాజా నిర్ణయం తీసుకుంది.టీమ్ఇండియా ఛాంపియన్స్ దెబ్బకు.. పాకిస్థాన్ పేరును ప్రైవేటు లీగుల్లో వాడేందుకు అనుమతిని రద్దు చేస్తూ పీసీబీ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఒకవేళ వినియోగించుకోవాలని అనుకుంటే మాత్రం బోర్డు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలంటూ పాక్ క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.

# 800 మీటర్లలో సప్త స్వర్ణం





సింగపూర్: ఒకటి కాదు...రెండు కాదు... మూడు కాదు... నాలుగు కాదు... వరుసగా ఏడోసారి కేటీ లెడెకీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. లాంగ్ డిస్టెన్స్ స్విమ్మింగ్లో తనకు తిరుగులేదని అమెరికా మహిళా స్టార్ స్విమ్మర్ నిరూపించుకుంది. ప్రపంచ స్విమ్మింగ్ చాంపియన్షిప్ 800 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో 7వసారి లెడెకీ చాంపియన్గా నిలిచింది. 28 ఏళ్ల లెడెకీ 800 మీటర్ల విభాగంలో 7వసారి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. శనివారం హోరాహోరీగా సాగిన 800 మీటర్ల ఫైనల్ రేసును లెడెకీ 8 నిమిషాల 05.62 సెకన్లలో ముగించి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఈ చాంపియన్షిప్లో నాలుగో స్వర్ణంపై గురి పెట్టిన సమ్మర్ మెకింటోష్ కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. మెకింటోష్ 8 నిమిషాల 07.29 సెకన్లలో రేసును ముగించి మూడో స్థానంలో నిలిచింది. లానీ పాలిస్టర్ (ఆస్ట్రేలియాబీ 8 నిమిషాల 05.98 సెకన్లు) రజత పతకాన్ని కైవసం చేసుకుంది. 700 మీటర్లు ముగిశాక మెకింటోష్ 0.14 సెకన్ల ఆధిక్యంలో ఉండగా... చివరి 100 మీటర్లలో లెడెకీ జోరు పెంచడంతో చివరకు మెకింటోష్ మూడో స్థానంతో, లానీ పాలిస్టర్ రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 16 ఏళ్ల ప్రాయంలో 2013 ప్రపంచ చాంపియన్షిప్లో 800 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో తొలిసారి స్వర్ణ పతకాన్ని గెల్చుకున్న లెడెకీ... 2015లో, 2017లో, 2019లో, 2022లో, 2023లోనే బంగారు పతకాలు సొంతం చేసుకోవడం విశేషం. ఇప్పటి వరకు ప్రపంచ చాంపియన్షిప్ చరిత్రలో లెడెకీ 23 స్వర్ణాలు, 6 రజతాలు, 1 కాంస్యం సాధించింది. ఒలింపిక్స్లో 9 స్వర్ణాలు, 4 రజతాలు, 1 కాంస్యం కైవసం చేసుకుంది. ఓవరాల్గా లెడెకీ 44 ప్రపంచ, ఒలింపిక్ పతకాలతో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది.మరోవైపు మిక్స్డ్ ఫ్రీస్టయిల్ 4100 రిలేలో జాక్ అలెక్సీ, ప్యాట్రిక్ సామన్, కేట్ డగ్లస్, టోరి హుస్కీలతో కూడిన అమెరికా జట్టు కొత్త ప్రపంచ రికార్డు సృష్టించడంతోపాటు పసిడి పతకాన్ని హస్తగతం చేసుకుంది. అమెరికా బృందం 3 నిమిషాల 18.48 సెకన్లలో రేసును ముగించి 2023లో 3 నిమిషాల 18.83 సెకన్లతో ఆస్ట్రేలియా బృందం నెలకొల్పిన ప్రపంచ రికార్డును బద్దలు కొట్టింది. మహిళల 50 మీటర్ల బటర్ఫ్లయ్ విభాగంలో గ్రెట్చెన్ వాల్ష్ (అమెరికాబీ 24.83 సెకన్లు) బంగారు పతకాన్ని దక్కించుకుంది. పురుషుల 50 మీటర్ల ఫ్రీస్టయిల్లో పారిస్ ఒలింపిక్స్ చాంపియన్ కామెరాన్ మెక్ఇవోయ్ (ఆస్ట్రేలియాబీ 21.14 సెకన్లు) స్వర్ణ పతకాన్ని సాధించాడు. 200 మీటర్ల బ్యాక్స్ట్రోక్లో డిఫెండింగ్ చాంపియన్ కేలీ మెక్కియోవన్ (ఆస్ట్రేలియాబీ 2ని:03.33 సెకన్లు) విజేతగా నిలిచి టైటిల్ నిలబెట్టుకున్నాడు. నేటితో ముగియనున్న ప్రపంచ చాంపియన్షిప్లో ప్రస్తుతం అమెరికా 8 స్వర్ణాలు, 11 రజతాలు, 7 కాంస్యాలతో కలిపి మొత్తం 26 పతకాలతో నంబర్వన్ స్థానంలో ఉంది.

# క్వాలిఫయింగ్ సెషన్లో లెక్లెర్క్ అందరికంటే ముందు




బుడాపెస్ట్ (హంగేరి): ఎట్టకేలకు ఈ ఏడాది ఫార్ములావన్ సీజన్లోని 14వ రేసులో ఐదో కొత్త ‘పోల్ పొజిషన్’ డ్రైవర్ అవతరించాడు. గత 13 రేసుల్లో లాండో నోరిస్ (మెక్లారెన్), ఆస్కార్ పియాస్ట్రి (మెక్లారెన్), మాక్స్ వెర్స్టాపెన్ (రెడ్బుల్), జార్జి రసెల్ (మెర్సిడెస్) ‘పోల్ పొజిషన్స్’ దక్కించుకున్నారు. శనివారం జరిగిన హంగేరి గ్రాండ్ప్రి క్వాలిఫయింగ్ సెషన్లో ఫెరారీ డ్రైవర్ చార్లెస్ లెక్లెర్క్ ‘పోల్ పొజిషన్’ సాధించాడు. తాజా సీజన్లో మెక్లారెన్ డ్రైవర్లు నోరిస్, పియాస్ట్రి జోరు సాగుతుండగా... వారిద్దరినీ వెనక్కి నెట్టి లెక్లెర్క్ ఈ ఏడాది తొలి ‘పోల్ పొజిషన్’ దక్కించుకున్నాడు.క్వాలిఫయింగ్ సెషన్లో లెక్లెర్క్ అందరికంటే వేగంగా 1 నిమిషం 15.372 సెకన్లలో ల్యాప్ను పూర్తి చేసి ‘టాప్’లో నిలిచాడు. ఆదివారం జరగనున్న ప్రధాన రేసును లెక్లెర్క్ అగ్రస్థానం నుంచి నుంచి ప్రారంభిస్తాడు. పియాస్ట్రి (1 నిమిషం 15.398 సెకన్లుబీ మెక్లారెన్), నోరిస్ (1 నిమిషం 15.413 సెకన్లుబీ మెక్లారెన్) వరుసగా రెండో, మూడో స్థానాల్లో నిలిచారు.‘మాటలు రావడం లేదు. ఏమాత్రం ఊహించలేదు. అందుకే ఇది నా ప్రదర్శనల్లో అత్యుత్తమమైన వాటిలో ఒకటి. ఎలా జరిగిందో అర్థం కావడం లేదు. అగ్రస్థానంలో నిలిచేందుకు చేయాల్సిందంతా చేశాను’ అని కెరీర్లో 27వసారి పోల్ పొజిషన్ పొందిన లెక్లెర్క్ పేర్కొన్నాడు. ఓవర్టేక్ చేయడం చాలా కష్టమైన హంగేరి ట్రాక్పై పోల్ పొజిషన్ సాధించడం ప్రధాన రేసులో ఫెరారీ డ్రైవర్కు ఎంతో సహకరించనుంది. డిఫెండింగ్ చాంపియన్ వెర్స్టాపెన్ (1 నిమిషం 15.728 సెకన్లుబీ రెడ్బుల్) 8వ స్థానంలో నిలవగా.... ఫెరారీకే చెందిన మరో డ్రైవర్, ఏడుసార్లు ప్రపంచ చాంపియన్ లూయిస్ హామిల్టన్ (1 నిమిషం 15.702 సెకన్లు) 12వ స్థానంతో సరిపెట్టుకున్నాడు.

# విజేత కార్ల్సన్... అర్జున్కు నాలుగో స్థానం



రియాద్: తొలిసారి నిర్వహించిన ఈ-స్పోర్ట్స్ వరల్డ్కప్ చెస్ టోర్నమెంట్లో నార్వే దిగ్గజం, ప్రపంచ నంబర్వన్ మాగ్నస్ కార్ల్సన్ చాంపియన్గా అవతరించాడు. అలీరెజా ఫిరూజా (ఫ్రాన్స్)తో జరిగిన ఫైనల్లో కార్ల్సన్ 3-1, 3-1తో విజయం సాధించాడు. సెట్-1లో భాగంగా జరిగిన నాలుగు గేముల్లో కార్ల్సన్ రెండు గేముల్లో గెలిచి, రెండింటిని ‘డ్రా’ చేసుకున్నాడు. సెట్-2లో భాగంగా జరిగిన నాలుగు గేముల్లో కార్ల్సన్ మూడు గేముల్లో నెగ్గి, ఒక గేమ్లో ఓడిపోయాడు. హికారు నకమురా (అమెరికా) మూడో స్థానం పొందగా... భారత గ్రాండ్మాస్టర్, తెలంగాణ స్టార్ ఇరిగేశి అర్జున్ నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాడు.నకమురతో జరిగిన వర్గీకరణ మ్యాచ్లో అర్జున్ 2.5-3.5తో ఓడిపోయాడు. ఐదు గేముల్లో అర్జున్ రెండింటిలో గెలిచి, ఒక దానిని ‘డ్రా’ చేసుకున్నాడు. విజేతగా నిలిచిన కార్ల్సన్కు 2,50,000 డాలర్లు (రూ. 2 కోట్ల 18 లక్షలు) లభిస్తాయి. రెండో స్థానం పొందిన అలీరెజాకు 1,90,000 డాలర్లు (రూ. 1 కోటీ 65 లక్షలు), మూడో స్థానంలో నిలిచిన నకమురకు 1,45,000 డాలర్లు (రూ. 1 కోటీ 26 లక్షలు), నాలుగో స్థానంలో నిలిచిన అర్జున్కు 1,15,000 డాలర్లు (రూ. 1 కోటీ 33 వేలు) ప్రైజ్మనీగా లభించాయి.

suryachitramagazine@gmail.com



# ‘కింగ్‌డమ్’ కి వచ్చినంత పేరు నాకు ఎప్పుడూ రాలేదు - సత్యదేవ్

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన చిత్రం ‘కింగ్‌డమ్’. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన ‘కింగ్‌డమ్’ చిత్రం.. ప్రేక్షకులను మెప్పు పొందుతూ భారీ వసూళ్లను రాబడుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. ‘కింగ్‌డమ్’ చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన సత్యదేవ్, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

‘కింగ్‌డమ్’ లాంటి భారీ సినిమాలో శివ అనే పవర్ ఫుల్ రోల్ చేశారు.. స్పందన ఎలా ఉంది?

ఇప్పటిదాకా ఈ సినిమాకి వచ్చినన్ని ఫోన్ కాల్స్ నాకు ఎప్పుడూ రాలేదు. మొదటి షో నుంచి అందరూ ఫోన్లు చేసి అభినందిస్తూనే ఉన్నారు. గౌతమ్ నాకు కింగ్‌డమ్ కథ చెప్పగానే ఎలాంటి లెక్కలు వేసుకోకుండా వెంటనే ఈ సినిమా చేస్తున్నానని చెప్పాను. అంత నచ్చింది నాకు ఈ కథ. నా నమ్మకం నిజమై, ఇప్పుడు సినిమాకి ఇంతటి ఆదరణ లభిస్తుండటం సంతోషంగా ఉంది. బ్లఫ్ మాస్టర్ సినిమాకి నాకు పేరొచ్చింది కానీ, అది జనాల్లోకి వెళ్ళడానికి సమయం తీసుకుంది. భారీతనం, విజయ్ ఫ్యాన్ ఫాలోయింగ్ వంటి అంశాలు తోడై.. ‘కింగ్‌డమ్’ సినిమా తక్కువ సమయంలోనే ఎక్కువమందికి చేరువైంది. నేను చాలా చాలా సంతోషంగా ఉన్నాను.



శివ పాత్ర మీ దగ్గరకు ఎలా వచ్చింది?

శివ పాత్ర కోసం మొదట గౌతమ్ నా పేరే రాసుకున్నారట. కానీ, ఏవో కారణాల వల్ల నన్ను సంప్రదించ లేదు. మధ్యలో వేరే నటులతో కూడా చేద్దామనుకున్నారు. సరిగ్గా షూటింగ్ కి వెళ్ళడానికి కొద్దిరోజుల ముందు గౌతమ్ నన్ను కలిసి ఈ కథ చెప్పారు. కథ నాకు విపరీతంగా నచ్చి, వెంటనే సినిమా చేస్తున్నాని చెప్పాను. అప్పుడు గౌతమ్ ‘శివ పాత్ర కోసం నేను మొదట ఎవరి పేరు రాసుకున్నానో.. వాళ్ళతోనే చేస్తుండటం సంతోషంగా ఉంది’ అని చెప్పారు. ‘మనం తినే ప్రతి మెతుకు మీద మన పేరు రాసి ఉంటుంది’ అంటారు కదా.. అలాగే ఏ పాత్ర ఎవరు చేయాలనేది కూడా రాసి పెట్టి ఉంటుందేమో అనిపించింది.

ఈ సినిమాలో మీ యాక్షన్ సీన్స్ కి అద్భుతమైన స్పందన రావడం ఎలా అనిపించింది?

ఎప్పుడైనా యాక్షన్ సీన్ ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వాలంటే దాని వెనుక బలమైన ఎమోషన్ ఉండాలని నేను నమ్ముతాము. ఇందులో అలాంటి ఎమోషన్ ఉంది కాబట్టే.. నా యాక్షన్ సీన్స్ కి అంత మంచి స్పందన వస్తోంది.

ఈ చిత్రంలో మీకు ఛాలెంజింగ్ గా అనిపించిన సీన్ ఏంటి?

విజయ్ నా తమ్ముడు అని తెలిసిన తర్వాత జైల్లో మా ఇద్దరి మధ్య సంభాషణ జరుగుతుంది. తమ్ముడంటే మనసులో ఎంతో ప్రేమ ఉన్నా.. పైకి మాత్రం అది పూర్తిగా చూపించకూడదు. ఎందుకంటే తమ్ముడు ‘నాతో ఉండిపోతాను’ అంటాడనే భయం నాలో ఉంటుంది. అసలు గౌతమ్ నా పాత్రను రాసిన తీరే అద్భుతంగా ఉంది. ఓ వైపు తమ్ముడు, మరోవైపు దివి ప్రజలు, ఇంకో వైపు ఒక నిజం తెలుసు కానీ ఎవరికీ చెప్పలేడు. ఇలా ఆ పాత్ర చుట్టూ ఎంతో ఎమోషన్ ఉంది. అందుకే డ్రామా అంతలా పండింది. సినిమాలో ఫిజికల్ గా ఛాలెంజింగ్ అనిపించిన సీన్ మాత్రం ప్రీ క్లయిమాక్స్ ఎపిసోడ్. ఇప్పుడు ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్ చూశాక.. ఆ కష్టమంతా మరిచిపోయాను.

సినిమాలో ఉన్న హైలైట్స్ లో బోట్ సీక్వెన్స్ కూడా ఒకటి.. దాని గురించి చెబుతారా?

ఆ సీక్వెన్స్ కోసం కూడా చాలా కష్టపడ్డాము. నిజానికి నాకు బోట్ డ్రైవ్ చేయడం రాదు. కానీ, నన్ను నమ్మి విజయ్ బోట్ లో కూర్చోవాలి. ఆ నీటి ప్రవాహానికి తగ్గట్టుగా దానిని నడపాలి. కుడి వైపుకి తిప్పితే ఎడమ వైపుకి వెళ్తుంది.. ఎడమ వైపుకి తిప్పితే కుడి వైపుకి వెళ్తుంది. మొదట చాలా భయం వేసింది. ఆ సీక్వెన్స్ చిత్రీకరణ సమయంలో కొన్ని ప్రమాదాల నుంచి కూడా బయటపడ్డాము. ఓసారి చెట్ల కొమ్మల్లోకి వెళ్ళిపోయాము, మరోసారి చెట్టు మీద పడబోయింది. దాంతో బాగా ప్రాక్టీస్ చేసిన తర్వాత ఆ బోట్ నడిపాను.

మురుగన్ పాత్ర పోషించిన వెంకటేష్ గురించి?

ఈ సినిమాలో విజయ్ కి, నాకు ఎంతో పేరు వచ్చిందో వెంకటేష్ కి కూడా అంత పేరు వచ్చింది. అద్భుతంగా నటించాడు. షూటింగ్ సమయంలోనే బాగా నటిస్తున్నాడని మేమందరం అనుకున్నాం. ఇప్పుడు ప్రేక్షకులు కూడా అదే మాట చెప్తున్నారు. ఒక కొత్త నటుడికి ఇంత పేరు రావడం మామూలు విషయం కాదు.



# ‘కూలీ’ పవర్ ప్యాక్డ్ ట్రైలర్

సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ ‘కూలీ’కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేర తో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు, సాంగ్స్ సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. ‘చికిటు’, మోనికా సాంగ్, పవర్ హౌస్ పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఎంతగానో ఎదురుచూస్తున్న కూలీ ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు.

“ఒకడు పుట్టగానే వాడు ఎవడి చేతిలో చావాలో తలమీద రాసిపెట్టి ఉంటుంది”అనే నాగార్జున పవర్ ఫుల్ డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ పవర్ ప్యాక్డ్ మూమెంట్స్‌తో గూస్ బంప్స్ తెప్పించింది. ‘అడుగు పెడితే విజిలు మోగులే’ అనే పవర్ ఫుల్ బీజీఎంతో దేవా పాత్రలో రజనీకాంత్ ఎంట్రీ అదిరిపోయింది. రజనీకాంత్ స్వాగ్ ఆడియన్స్ మెస్మరైజ్ చేసింది. డైలాగులు, యాక్షన్ సీక్వెన్స్‌లు అదిరిపోయాయి. నాగార్జున లుక్ ఆడియన్స్‌ని చాలా సర్ ప్రైజ్ చేసింది, నెవర్ బిఫోర్ అవతార్‌లో కనిపించారు నాగార్జున. ఆయన క్యారెక్టర్ సినిమాలో ఎంత పవర్ ఫుల్‌గా వుంటుందో ట్రైలర్ తెలియజేసింది.

సూపర్ స్టార్ అమీర్‌ఖాన్, సూపర్ స్టార్ ఉపేంద్ర ఎంట్రీలు అదిరిపోయాయి. సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్ పాత్రలు చాలా ఆసక్తికరంగా వున్నాయి. డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ కూలీ కోసం చేసిన వరల్డ్ బిల్డింగ్ అద్భుతంగా వుంది. ఆయన టేకింగ్ నెక్స్ట్ లెవెల్ ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. అనిరుధ్ బ్యాగ్రౌండ్ నెక్స్ట్ లెవల్ లో చేశారు. గూస్ బంప్స్ బీజీఎం ఇచ్చారు. గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ ఎక్స్‌ట్రార్డినరీ వుంది. విజువల్స్ చాలా గ్రాండియర్ గా వున్నాయి.

# మహావతార్ నరసింహకు ప్రేక్షకులు జేజేలు పలుకుతున్నారు



హోంబాలే ఫిల్మ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మహావతార్ నరసింహ. ఈ చిత్రానికి అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్ చైతన్య దేశాయ్ నిర్మించారు. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా జూలై 25న ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ అయిన ఈ చిత్రం అద్భుతమైన విజయాన్ని అందుకొని, భారతదేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన యానిమేటెడ్ సినిమాగా రికార్డ్ క్రియేట్ చేసి, సక్సెస్ ఫుల్‌గారన్ అవుతుంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ... ఈ సినిమాని నేను రిలీజ్ చేసేలా అనుగ్రహించిన నరసింహ స్వామివారికి నమస్కారం. హోంబలే ఫిల్మ్స్ సంస్థతో నాకు మంచి అనుబంధం ఉంది. నిర్మాత విజయ్ ఫోన్ చేసి, ఈ సినిమాని తెలుగులో మీరు విడుదల చేయాలని అని అడిగారు. అంతకుమించి ఏం మాట్లాడు కోలేదు. వెంటనే ఓకే అన్నాను. ఈ సందర్భంగా వారికి ధన్య వాదాలు. సినిమా విడుదలైన రోజు మార్నింగ్ షోకి వచ్చిన రెస్పాన్స్ ని దృష్టిలో పెట్టుకుని ఈవెనింగ్ కొన్ని షోస్ పెంచాం. మరుసటి రోజు నుంచి మరిన్ని స్క్రీన్స్ పెంచుకుంటూ వెళుతున్నాం. ఈ సినిమా దర్శక, నిర్మాతలు ఎంతో కష్టపడ్డారు. 2021లో సినిమాని మొదలుపెట్టి ఎన్నోఒడిదొడుకులు ఎదుర్కొని, పట్టుదలతో సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. ఆ నరసింహ స్వామి వారే వారికి ఈ అద్భుతమైన విజయాన్ని అందించారు. భారతదేశం అంతటా ప్రేక్ష కులు ఈ సినిమాకి జేజేలు పలుకుతున్నారు. హైదరాబాద్‌లోని ఏఎం బీలో 200 మంది స్వాములు ఈ చిత్రాన్ని చూడటం నాకు చాలా ఆనందంగా అనిపించింది. ఎప్పుడూ థియేటర్స్ రాని ప్రేక్షకులు ఈ సినిమాని వీక్షిస్తు న్నారు. సినిమా చూసిన ప్రేక్షకులు ఉద్వేగంతో తమ తోటివారితో సినిమా గురించి గొప్పగా చెబుతున్నారు.

# సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డ్స్, సంతోషం ఓటీటీ అవార్డ్స్ 2025 కర్టెన్ రైజర్ ఈవెంట్



సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డ్స్, సంతోషం ఓటీటీ అవార్డ్స్ 2025 కర్టెన్ రైజర్ ఈవెంట్ శనివారం సాయంత్రం హైదరాబాద్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ లో ఘనంగా జరిగింది. సీనియర్ నటులు మురళీ మోహన్, నిర్మాత కేఎస్ రామారావు, ఫిల్మ్ నగర్ హౌసింగ్ సొసైటీ సెక్రటరీ కాజా సూర్యనారాయణ, నిర్మాత ఏడిద రాజా, రామసత్యనారాయణ స్పాన్సర్స్ సూర్య సెమ్ డైరెక్టర్స్ అనిల్ మరియు డా. సురేష్ బాబు, వి. వి. కె. హౌసింగ్ ఇండియా ప్రై వెట్ లిమిట్ అధినేత వల్లూరు విజయకుమార్ తదితరుల ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి శ్రీ విజయ వారాహి మూవీస్ సంస్థ ఈ కార్యక్రమానికి కో స్పాన్సర్‌గా వ్యవహస్తున్నారు. అలాగే మ్యూజిక్ పాట్నర్‌గా ఆదిత్య మ్యూజిక్ వ్యవహరిసున్నారు.

ఈ సందర్భంగా అతిథులు చేతుల మీదుగా సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డ్స్, సంతోషం ఓటీటీ అవార్డ్స్ 2025 ఫంక్షన్ డేట్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిల్మ్ నగర్ హౌసింగ్ సొసైటీ సెక్రటరీ కాజా సూర్యనారాయణ మాట్లాడుతూ - సురేష్ కొండేటితో నాకు సుదీర్ఘ కాల స్నేహం ఉంది. ఆయన మా ఇంటిని అద్దెకు తీసుకుని తన ఫ్యామిలీతో ఒక ఫ్లోర్‌లో ఉంటూ మరో ఫ్లోర్ లో సంతోషం మేగజైన్ ఆఫీస్ పెట్టుకున్నారు. ఇప్పటికి 24 ఏళ్లుగా సక్సెస్ ఫుల్‌గా ఫిలిం మేగజైన్ నడుపుతున్నారు. ఆయన అందరికీ మిత్రులు. నవ్వుతూ మాట్లాడుతూ ఉంటారు. హైదరాబాద్‌లో ఏదైనా ఈవెంట్ ఘనంగా చేయాలంటే సురేష్ చేయాలి అనేంతగా పేరు తెచ్చుకున్నారు. 24 ఏళ్లుగా సంతోషం ఈవెంట్ చేస్తున్నాం, ఆయనకు ఏం మిగులుతుందో ఏంటో తెలియదు. కష్టపడతాడు. నవ్వుతూ పలకరిస్తాడు. ఆయన సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డ్స్, సంతోషం ఓటీటీ అవార్డ్స్ 2025 కర్టెన్ రైజర్ ఈవెంట్ కూడా సక్సెస్ ఫుల్ గా చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

నిర్మాత ఏడిద రాజా మాట్లాడుతూ - సురేష్ కొండేటి అందరికీ మిత్రులు. ఇందాక ఇతర అతిథులు చెప్పినట్లు అందరితో బాగుంటారు. ఆయన ఏ ఈవెంట్ చేసిన వన్ మ్యాన్ షోలా ఉంటుంది. ఆయన సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డ్స్, సంతోషం ఓటీటీ అవార్డ్స్ 2025 ఈవెంట్ ఎంతబాగా చేయబోతున్నాడు అనేది నాకూ చూడాలని ఉంది. సురేష్ కు ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.

# సముద్రాన్ని ఎరుపెక్కించిన సిద్ధిక

2012 నుంచి తెలుగు చిత్రసీమలో కెరీర్ పోరాటం సాగిస్తోంది సిద్ధికా శర్మ. ఈ పంజాబీ బ్యూటీ అందచందాలు, ప్రతిభకు యువతరంలో ఫాలోయింగ్ ఏర్పడింది. అయినా లక్ కలిసి రాక, ఆశించిన హిట్లు దక్కక కెరీర్ పరంగా రేసులో వెనకబడింది. 2012లో టాలీవుడ్ లో అడుగుపెట్టిన ఈ బ్యూటీ ఆల్ ది బెస్ట్, గల్లీ కుర్రోళ్లు చిత్రాల్లో నటించింది. ఆ తర్వాత క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ తెరకెక్కించిన %-%పైసా%-%లో నటించింది. ఈ చిత్రంలో నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటించారు. ‘పైసా’ ఫ్లాప్ షోగా మిగలడం సిద్ధిక టాలీవుడ్ బిగ్ డ్రీమ్స్ కి గండి కొట్టింది. ప్రతిభావంతుడైన కథానాయకుడు, పెద్ద దర్శకుడు కూడా సిద్ధిక ఫేట్ ని మార్చలేకపోయారు. ఆ తర్వాత 2019లో ‘ప్రేమ పరిచయం’ అనే తెలుగు చిత్రంలో నటించింది. నాలుగేళ్ల గ్యాప్ తర్వాత నిన్నే పెళ్లాడుతా (2023) చిత్రంలో కనిపించింది. సిద్ధికను ఒక రకంగా టాలీవుడ్ మాత్రమే ఆదుకుందని చెప్పాలి. జయాపజయాలతో సంబంధం లేకుండా తెలుగు చిత్రసీమ అవకాశాలు కల్పించింది. మాతృపరిశ్రమ పంజాబీలో %-%ఓయ్ మక్నా%-% అనే చిత్రంలోను సిద్ధిక ఆడిపాడింది. కానీ ఆ తర్వాత అక్కడ నటించలేదు. 2024లో %-%ఆపరేషన్ లైలా%-% అనే చిత్రంతో తమిళంలో కూడా అడుగుపెట్టింది. కానీ అక్కడా పాప్పులుడకలేదు. హిట్టు మాత్రమే కోరుకునే పరిశ్రమలో ఒడిదుడుకుల ప్రయాణానికి సిద్ధిక అలవాటు పడిపోయింది. ఈ పంజాబీ బ్యూటీ గ్లామర్ సరిహద్దులు చెరిపేసి చెలరేగిపోతున్నా, పరిశ్రమలో అవకాశాలు రావడం అంత సులువుగా లేదు. ఓ వైపు మలయాళం, కన్నడం నుంచి అందంతో పాటు ప్రతిభావంతులైన కథానాయికలు వెల్లువెత్తుతున్నారు. ఇటీవల తెలుగమ్మాయిలు కూడా ఇతర భామలకు ధీటుగా రాణిస్తున్నారు. దీంతో సిద్ధిక లాంటి ఉత్తరాది భామలకు రఫ్ కాంపిటీషన్ ఎదురవుతోంది. పరిశ్రమ ఎవరికి రెడ్ కార్పెట్ వేస్తుందో, ఎవరిని ఎప్పుడు ఇంటికి పంపుతుందో తెలీదు కదా! సిద్ధిక కూడా చాలా పోరాటాల తర్వాత బాలీవుడ్ లోను ప్రయత్నాలు ప్రారంభించింది.



# ‘డేంజర్’ అంటూ డ్రగ్స్‌పై హీరో కృష్ణసాయి పోరాటం

విద్యార్థులు గంజాయి కోరల్లో చిక్కుతున్నారు. పుస్తకాలు ఉండాల్సిన వారి బ్యాగుల్లో మాదక ద్రవ్యాలు దర్శనమిస్తున్నాయి. డిగ్రీలు పూర్తి చేయకముందే డ్రగ్స్ కి బానిసై భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. ఉద్యోగాలు చేయాల్సిన వయసులో మత్తు అనే ఊబిలో కూరుకు పోతున్నారు. ఇదేంటని అడిగిన తల్లిదండ్రులపై దాడులు చేసే పశు ప్రవర్తనలకు దిగజారి పోతున్నారు. ప్రశ్నించిన వారిపై పగ పెంచుకుంటున్నారు. మత్తుకు బానిసై ముఠాగా ఏర్పడి విక్రయాలు సైతం జరుపుతున్నారు. అదే మత్తులో హత్యలు, అత్యాచారాల వంటి ఆరాచకాలు ఎన్నో. అలాంటి డ్రగ్స్‌ను అరికట్టేందుకు తనవంతు బాధ్యతగా హీరో కృష్ణసాయి ప్రచార చిత్రాలను తీస్తున్నారు. డ్రగ్స్‌పై యువతకు అవగాహన కల్పించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందించిన హీరో కృష్ణసాయి పలు ప్రచార చిత్రాలను రూపొందిస్తున్నారు. కృష్ణ సాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్మాణంలో ‘ఓ యువతా నీ గమ్యం ఎటు వైపు?’ అనే సందేశంతో రూపొందించిన ప్రచార వీడియోకు మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆవరణలో హీరో కృష్ణసాయి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. హీరో కృష్ణసాయి మాట్లాడుతూ.. “తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు, మా బాధ్యతగా డ్రగ్స్‌పై ఓ చైతన్యపూరిత గీతాన్ని రూపొందించాం. గవర్నర్లు, పోలీస్ విభాగంతో పాటు, సామాజిక మాధ్యమాల్లోనూ ప్రశంసలు వెల్లువెత్తాయి. ప్రతి సినిమాకి ముందు ‘స్మోకింగ్ డేంజర్’ అని హెచ్చరికలు చేసే మెసేజ్ వలన యువతలో అవగాహన కలిగడంతో సిగరెట్, తంబాకు, గుట్కా వినియోగం బాగా తగ్గిపోయింది, సినిమా మాధ్యమం వల్ల ప్రజలు ప్రభావితం అవుతారు. అందుకే ఇప్పుడు డ్రగ్స్‌పై అవగాహన పెంచేందుకు మేం రూపొందించిన పాటను ‘డేంజర్’ అనే సినిమాలోనిది. ఈ సినిమా యువతను మార్పు దిశగా నడిపిస్తుందని నమ్మకం ఉంది,” అని అన్నారు. ఇలాంటి సామాజిక స్పృహ కలిగిన చిత్రాలు, ఉద్యమాలు ముందుకు వెళ్లాలంటే మీడియా మద్దతు కీలకం, అందుకు ప్రతి ఒక్కరి సహకారం కావాలి,” అంటూ మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు హీరో కృష్ణసాయి.



**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**